


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 322, పేజీలు : 12 వెల : 6.50


**ఢిల్లీలో రూ. 1500 కోట్ల డ్రగ్స్ స్వాధీనం** 2లో

**రాష్ట్రంలో రూ. 15,592 కోట్ల రహదారి ప్రాజెక్టులు**

# అందరిదీ చదువు



బుధవారం యడ్లపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న సీఎం జగన్


## పెత్తందారులకే విద్య అనే పరిస్థితి ఇక లేదు..

### 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన ముఖ్యమంత్రి

### రూ. 686 కోట్ల విలువైన ట్యాబ్‌ల పంపిణి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** పెత్తందారులకే ఉన్నత విద్య అనే దుర్మార్గపు పరిస్థితులు ఇక తలెత్తకూడదని సిఎంవైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.చదువు పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి అన్నారు.చదువుకుంటే పేద విద్యార్దులు పరిపూర్ణ జ్ఞానవంతులవుతారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా విద్యా,సృజనాత్మక రంగాల్లో చోటు చేసుకునే పరిస్దితుల అనుగుణంగా మన విద్యార్దుల తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు.అయితే విపక్షాలు పేద విద్యార్దులు నిపుణత పరంగా ఎదగకుండా అడ్డుకుంటా రన్నారు. మన ప్రభుత్వం పేద విద్యార్దులకు ఇంగ్లీషు మీడియంతో విద్యను అందిస్తోందన్నారు.నూతన విద్యావిధానం పేద విద్యార్దులకు మంచి భవిష్యత్తును ఇవ్వడానికి సహకరిస్తోందన్నారు. యడ్లపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు సిఎం జగన్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామన్నారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలన్నారు. పేద విద్యార్దులకు ఆంగ్ల విద్య, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి ≫10

మళ్లీ కరోనా
# ముప్పు!



## భారత్‌లో పెరుగుతున్న ఉపవేరియంట్లు

### గుజరాత్‌లో రెండు, ఒడిశాలో 1 బిఎఫ్7 వేరియంట్లు గర్తింపు

### రాహుల్ జోడో యాత్ర నిలిపివేయాలని ఆరోగ్య శాఖ నోటీసు

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** చైనా, అమెరికా, బ్రెజిల్, జపాన్ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు భారత్‌ను కూడా కలవరపెడుతున్నాయి. నాలుగు దేశాలేకాకుండా ప్రపంచంలోని ఇతర అగ్రరాజ్యాల్లో కేసులు పెరుగుదల ఉధృతంగా ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. దీనికితోడు కరోనాలోని ఒమిక్రాన్ వేరియంట్‌లో బిఎఫ్7 ఉప వేరియంట్‌ను కూడా గుర్తించారు. ఇవన్నీ చైనాలో పెరుగుతున్న కేసుల వల్లనే వస్తున్నట్లుకూడా కేంద్ర ఆరోగ్యశాఖ గుర్తించింది. గుజరాత్‌లో రెండు కేసులను గుర్తించారు. ఇద్దరురోగులకు బిఎఫ్7, బిఎఫ్.12 ఉపవేరియంట్లు వచ్చినట్లు గత అక్టోబరు, నవంబరు జన్యువిశ్లేష ణల్లో తేలింది. వారిని పూర్తిగా హోంక్వారంటైన్‌లో ఉంచి చికిత్సలుచేసారు. వారంతా పూర్తిగా కోలుకున్నారు. మొట్టమొదటికేసు గత జులైలోనే వెలుగులోకి వచ్చింది. అన్ని రాష్ట్రాలు కూడా సేకరించిన నమూనాలను ఇన్సాకాగ్ జన్యువిశ్లేషణలకు పంపించాలని ఆదేశించింది. కేంద్ర ఆరోగ్యశాఖ వివిధ కొవిడ్ ఉపవేరియంట్లపై అధ్యయనంచేసేందుకు ఈ జన్యువిశ్లేషణ కీలకమని వెల్లడించింది.

రెండుకేసులు గుజరాత్‌లో గుర్తిస్తే మరో రెండు కేసులు ఒడిశాలో బయటపడినట్లు కేంద్రం వెల్లడించింది. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, యూరోపియన్ దేశాలు బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, డెన్మార్క్ వంటి దేశాల్లోకూడా వీటిని గుర్తించినట్లు వెల్లడి అయింది. చైనాలో కేసులు ఆకస్మికంగా ≫2

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి

## మృత్యువుతో పోరాడి మృతి



### జనవరిలో పెళ్లి.. ఇంతలోనే విషాదం

### పెళ్లి పత్రికలు పంచుతుండగా గుండెపోటు

### అతడి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు

### నేడు పారుమంచాలలో అంత్యక్రియలు

**తిరుమల, డిసెంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** మరోనెలరోజుల్లో పెళ్ళిపీటలెక్కాల్సిన యువకుడు ఏవి చంద్రమౌళిరెడ్డి(28) అనే శివ తీవ్ర గుండెపోటుకు గురై మూడురోజులు అత్యంత విషమ పరిస్థితుల్లో మృత్యువుతోపోరాడి చివరకు బుధవారం ఉదయంతుదిశ్వాస విడిచాడు. గత మూడు రోజులుగా చెన్నై కావేరి ఆస్పత్రిలో అత్యవసర విభాగంలో వైద్యనిపుణులు అతనిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించి, మెరుగైన వైద్యచికిత్సలందించినా, ఎక్మో వైద్యచికిత్సచేసినా ఫలితం లేకపో యింది. అత్యంత నిపుణులైన వైద్యులు అన్ని రకాల వైద్యచికిత్సలు చేసినా బుధవారం ఉదయం తుదిశ్వాస విడవటంతో ధర్మారెడ్డి కుటుంబం తల్లడిల్లిపోయింది.

గత మూడురోజులుగా కుమారుడి పరిస్థితిపై తీవ్ర మనోవేదనతో బాధపడుతూ మంచినీళ్లు తీసుకోలేని ఆ కుటుంబంలో చివరకుకన్నీళ్లే మిగిలాయి. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డికి చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో 2023 జనవరి 26నతిరుమలలో వివాహంజరగాల్సి ఉంది. అయితే ఈ ఏర్పాట్లలో ఉండగానే గత ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుకు గురైన విషయం విదితమే. టిటిడి ఉద్యోగులు, ≫2

### జనవరి 26 నుంచి

## ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఏడాది జనవరి 26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేదం అమలు చేస్తామని కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ సమీర్‌శర్మ స్పష్టం చసారు.ప్లేక్సీల విషయంలో కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించే ఈ నిషేదం అమలులో ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అవగాహనకోసంబ్యానర్లు ప్రింటింగ్, తయారీ దారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.తాము నిర్వహించ వర్క్‌షాపులో అభ్యంతరాలను ప్లేక్సీదారులు నివృత్తి చేసుకోవచ్చునన్నారు.ఎట్టి పరిస్దితుల్లో ప్లేక్సీదారులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నయ మార్గం చూపిస్తామన్నారు. ప్రభుత్వం కేంద్ర నిబంధనలను అనుసరిస్తున్నామని చెబుతున్నా, అందుకు భిన్నంగా వ్యహరిస్తోందని ప్లేక్సీ తయారీలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో సిఎం జగన్ జోక్యం చేసుకోవాలన్నారు. నూతన విధానం తమ జీవితాలపైన పిడులాంటిదని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

### రుషికొండ తవ్వకాలపై

## కమిటీ వేస్తాం

### ప్రకటించిన హైకోర్టు



**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై జరుగుతున్న పనులను పరిశీలించేందుకు తామే ఒక కమిటీని నియమిస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.అనుమతికి మించి తవ్వకాలను రుషికొండలో జరుపుతున్నారంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణబాబు, జనసేన కార్పోరేటర్ మర్తి యాదవ్‌లు దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది.కమిటీపై ఉన్న అభ్యంతరాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని పిటిషనర్లను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు,నిర్మాణ భవనాలపై ఫీల్డ్ లెవల్‌లో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంప పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేసారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలానియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది. తాజాగా కమిటీ సభ్యుల నియామకాన్ని సమర్థిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. దీనిపై అసహనం వ్యక్తం చేసిన ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. రుషికొండ తవ్వకాలపై కమిటీని నియమిస్తున్నట్లు తెలిపింది.



### ఎముకలు
## కొరికేస్తున్న చలి

### మన్యంలో మరింత పడిపోయిన ఉష్ణోగ్రత

**పాడేరు, డిసెంబరు 21,ప్రభాతవార్త :** అల్లూరి మన్యంలో గత వారంరోజులుగా ఉష్ణోగ్రత తగ్గుతూ చలితీవ్రగా ఎక్కువయింది. దీంతో మన్య ప్రజలు చలికి తట్టుకోలేకపోతున్నారు. గత వారం రోజులుగా ప్రతీ రోజూ మధ్యాహ్నం నుంచే చలి గాలులు వీయడంతో ప్రజలు చలికి ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనచోదకుల చేతులు చలి తీవ్రతకు తిమ్మెర్లు ఎక్కుతున్నాయి. మన్యంలో ఉష్టోగ్రత పడిపోతూ చలి తీవ్రంగా ఉండటంతో ప్రతీ ఒక్కరూ స్వెట్టర్లు, మంకీ టోపీలు, జర్కినీలు, గ్లౌజ్‌లు, శాలువాలు కప్పుకుంటూ చలికి దొరక్కుండా జాగ్ర ≫2





SHOWROOM: ANDHRA PRADESH: VIJAYAWADA: RENAULT Vijayawada Mob: +91 8860638606.



బుధవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన గుజరాత్ కొత్త సిఎం భూపేంద్ర పటేల్

# ఎముకలు కొరికేస్తున్న చలి

≫ తలు పాటిస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న ఏజెన్సీలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అరకులోయ, తాజంగి, కొత్తపల్లి జలపాతం ఇతర పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలి తీవ్రతగా ఉన్నా చలికి ఎంజాయ్ చేస్తున్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రంగా వృద్ధి చెందుతున్న వంజంగి హిల్స్ అందాలను తిలకించడానికి వేలాదిగా పర్యాటకులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా తెలంగాణా రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు బారులు తీరుతున్నారు. ప్రతీరోజు రాత్రి వంజంగి హిల్స్ పర్యాటకులు వెళ్లి వేకువజామున కొండల మధ్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యుని అందాలను తిలకించడానికి వస్తున్నారు. దీంతో వంజంగి పర్యాటక కేంద్రం పర్యాటకులతో కిక్కిరిసిపోతా ఉంది. ఏజెన్సీలో గత కొన్ని రోజులుగా ఎముకలు కొరికే చలితో ఇక్కడ జీవిస్తున్న ప్రజలు మాత్రం ఇళ్లల్లోనుంచి బయటకు రావడానికి ఇంట్లో ఉంటూ లేదా చలికి తట్టుకోవడానికి ఇంట్లో బొగ్గులు పొయ్యినో లేదా హీటర్‌తో వినియోగిస్తూ చలికి ఉపశమనం పొందుతున్నారు. చలికాలం కావడంతో మంచు కురుస్తుండటంతో రోడ్లు క్లియరెన్స్ లేక వాహనచోదకులు ఎల్లోలైట్స్ వినియోగిస్తూ వాహనాలను అప్రమత్తంగా నడుపుతున్నారు. ఉదయం 9 గంటల వరకూ మంచు కురుస్తునే ఉండటంతో వాహనాలన్నీ ఎల్లోలైట్లు వేసుకుంటూ వాహనాలను నడుపుతున్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉష్ణోగ్రత పడిపోవడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉంది.

# బైజూస్ ట్యాబ్‌లతో ప్రజాధనం వృధా

## మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి

**కడప వైద్య విభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఇతర రాష్ట్రాలు వ్యతిరేకించిన బై జూస్ సంస్థతో ట్యాబ్‌ల ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వం రూ.1400 కోట్లు వృథా చేస్తోందని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రెస్‌క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రిలా మంచి పరిపాలన చేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటానని తనకు జగన్‌చెప్పాడన్నారు. ఉద్యోగస్థులకు జీతాలు, పింఛన్లు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇంత అవినీతి పరుడుగా జగన్‌మారతాడని తాను అనుకోలేదన్నారు. పవన్ కల్యాణ్ నిజాయితీపరుడైనా పరిపాలన అవగాహ లేదన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల్లో చంద్రబాబు సీఎం అయితే రాష్ట్రాన్ని బాగుచేసే అవకాశం ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తాను వైఎస్సార్సీలో ఉన్నాననేది నా మీద నాకే అనుమానమేస్తోందన్నారు. ఇప్పుడున్న ఆర్థిక ఇబ్బందుల్లో 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు అవసరమా అని ప్రశ్నించారు. నాణ్యమైన విద్య అందించే ఉపాధ్యాయులు ఉన్నప్పుడు బై జ్యూస్ పాఠాలు చెప్పాల్సిన ఒప్పందం ఒక మోసం తప్పు చేసిన వాడు తప్పించుకోలేడన్నారు. పార్టీకి తన అవసరం ఉందన్న వారు నన్ను పార్టీలోకి ఆహ్వానిస్తారని ఆయన అన్నారు.

# టిడిపికి మళ్లీ పూర్వ వైభవం

## ఆంధ్రకంటే తెలంగాణలోనే అభిమానం అధికం

## ఐటి నిర్మాణానికి పునాదులు టిడిపి హయాంలోనే

## ఖమ్మం బహిరంగ సభలో చంద్రబాబు

**ప్రభాతవార్త, ఖమ్మం:** రాజకీయంగా అధికారం కన్నా ప్రజాభిమానమే ముఖ్యమని తెలంగాణ ప్రజల అభిమానాన్ని చూరగొనడం తనకు ఆనందంగా ఉందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఆంధ్రాలో కన్నా మిన్నగా ఖమ్మంలో ప్రజలు నీరాజనాలు పలకడాన్ని తానెన్నడూ మర్చిపోలేనని తెలిపారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో బుధవారం జరిగిన తెలుగుదేశం పార్టీ శంఖారావం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏ కార్యకర్త అధైర్య పడాల్సిన అవసరం లేదని అటు ఆంధ్రాలో ఇటు తెలంగాణలోనూ తెలుగుదేశం పార్టీ ఒక బలమైన శక్తిగా అవతరించబోతుందని కార్యకర్తలకు ధైర్యాన్ని నూరిపోశారు. రాబోయే 40 ఏళ్లకు సరిపడా నాలెడ్జిని నేటి యువతకు అందిస్తున్నామని, ఇదే స్ఫూర్తి విజన్ 2020లో ఐటీ నిర్మాణానికి పునాదులు వేసిన ఘనత టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. తెలంగాణలో ఎస్ఆర్ఎస్పి, దేవాదుల, నాగార్జునసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు వేసింది తెలుగుదేశమే నన్నారు. భద్రాచలం కరకట్ట నిర్మాణానికి ఆనాడు 50 కోట్లను కేటాయించడం వల్ల గోదావరి వరదలకు భద్రాచలం నేడు సురక్షితంగా ఉందని ఆయన గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, సూర్యాపేట హైవే నిర్మాణాలు, సైబరాబాద్, హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వంటివి నా హయాంలోనే పూర్తి చేశానని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని యువతకు ఏం కావాలో వాటిని ఆచరణలో చేసి చూపించానని, అయితే ఐటీ రంగాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బిల్‌గేట్స్ వంటి వారిని కూడా మెప్పించి విప్లవాత్మకమైన టెక్నాలజీని ప్రవేశపెట్టానని అన్నారు. బిల్‌గేట్స్ కనీసం నాకు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదని, మంచి పార్టీకి అపాయింట్మెంట్ తనను తానుగా అడిగినా కనీసం ఆ పార్టీకి కూడా వెళ్లలేదని, టెలి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు పది నిమిషాల గడువు కావాలని ఆనాడు బిల్‌గేట్స్‌తో అడిగితే దానికి అంగీకరించి తనతో సంభాషించి బిల్‌గేట్స్ చేత శభాష్ అనిపించుకున్నానని పేర్కొన్నారు. కానీ కొందరు నాకంటే వయసులో చిన్నవారు ముఖ్య మంత్రి అయ్యారని, నేను ముఖ్యమంత్రి అయ్యాక పుట్టినవారు నేడు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారని వారికి కనీసం ఐటీ రంగంపై అవగాహన లేదని పరోక్షంగా సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ లేదని అవహేళన చేస్తున్నారని అటువంటి వారికి ఖమ్మం బహిరంగ సభతో వారికి సమాధానం దొరుకుతుందని అన్నారు ఖమ్మంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకపోయినా పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తల బలం చూసి ఎప్పటికైనా పార్టీ నుంచి వెళ్లిపోయిన వారు తిరిగిరావాలని, టిడిపిని బలోపేతం చేయటంలో ముందు ఉండాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్న గర్వంగా ఉండాలని టిడిపిఆశిస్తుందని, వెనుక బడిన బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలని ఆనాడు నందమూరి తారక రామారావు కోరారని, అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నామని అన్నారు. శక్తివంతమైన యువత భారతదేశంలో ఎక్కువగా ఉందని, సంపద సృష్టించడంలో వారు కీలకపాత్ర పోషిస్తారని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసి రెండు తెలుగు రాష్ట్రాలను ఒకటి రెండు స్థానాల్లో నిలబెట్టేందుకు నావంతు ప్రయత్నాలు చేస్తున్నానని వివరించారు. సెల్‌ఫోన్ వాడకం ఎక్కువగా చేసేందుకు ఆనాడు నా హయంలోనే జరిగిందని, దానిని ఎవరు మర్చిపోవద్దని, భార్యను విడిచి భర్త, భర్తను విడిచి భార్య ఉంటుందేమో గాని, వారు ఇద్దరు మాత్రం సెల్‌ఫోన్ వదలడం లేదని అన్నారు.

టెలీ కమ్యూనికేషన్ వ్యవస్థను పట్టిష్టం చేయటంలో ఆనాడు విజన్2020లో భాగంగా ముందుచూపుగా అభివృద్ధికి బాటలు వేశానని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి కార్యర్తలు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరంలేదని, ఎమ్మెల్యేలు లేకపోయిన, ఎంపీలు లేకపోయినా మిమ్మల్ని నాయకులుగా తయారు చేస్తానని అందుకు మీరు సిద్ధమా అని కార్యకర్తల్లో జోష్ నింపారు. తెలంగాణ ప్రభుత్వం పైనా, అటు మోడీ, ఇటు జగన్‌మోహన్ రెడ్డిపైన ఎటువంటి వంటి విమర్శలు చేయకుండానే చందద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో సభ్యులు రాయల చంద్రశేఖర్‌రెడ్డి, ఖమ్మం పార్లమెంటరీ నియోజవకర్గ అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, టీడీపీ నేతలు ప్రసన్న, భూపాల్‌రెడ్డి, వాసిరెడ్డి రామనాథం తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో శంఖారావాన్ని పూరించిన చంద్రబాబు

# 'భట్రాజు పొగడ్తలు' పదబంధాన్ని నిషేధించిన ప్రభుత్వం

**విజయవాడ, డిసెంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది, ఒక సామాజిక వర్గాన్ని అవమాన పరిచే విధంగా తరచుగా తెలుగువారు మాటల్లో వ్యంగొక్తిగా వినియోగించే "భట్రాజు పొగడ్తలు" పదబందాన్ని ఏపీ ప్రభుత్వం నిషేదించింది. ఈ పదాన్ని వినియోగించడం కచ్చితంగా చట్ట ఉల్లంఘనగా స్పష్టం చేసింది. సుదీర్ఘకాలం నుంచి బిసి సామాజిక వర్గాలకు చెందిన వర్గం ఈ పదబంధ వినియోగాన్ని నిషేదించాలని కోరుతుంది. సీఎం జగన్‌కు సైతం ఈ వర్గీయులు స్వయంగా ఈ అంశంపై విజ్ఞప్తిని చేసారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో ఈ పదబంధాన్ని కొనసాగించడం అవమానకరంశంగా వారు సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.

ఈ నేపథ్యంలో చలనచిత్రాలు, టీవీ సీరియళ్లు, రాజకీయనేతల సభలు, ఇతర సమావేశాల్లో 'భట్రాజు పొగడ్తలు' పదబంధాన్ని వినియోగించ కూడదని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని తక్షణం అమలు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి పేరిట ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేదిత పదాన్ని వినియోగిస్తే కచ్చితంగా చర్యలుంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

## వారం - వర్జ్యం

**22-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
చతుర్దశి సా.06-08; జ్యేష్ఠ తె.04-13
వర్జ్యం ఉ.10-43 ల 12-14
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ప్రయాణ సూచన. వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**మిథునం:** సామాన్యంగా ఉంటుంది. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. కళాకారులకు సన్మాన యోగం.

**సింహం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి వస్తుంది.

**తుల:** ఆరోగ్యం కుదుట పడుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** పెట్టుబడులు లభిస్తాయి. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి.

**ధనుస్సు:** వృధా ఖర్చులుంటాయి. శత్రువులు మిత్రులవుతారు. కళాకారులకు ప్రోత్సాహం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**కుంభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. చిరు వ్యాపారులకు పోటీ.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

| SINGAM KUIL RED WEDNESDAY DrawDate on:21/12/22 | | ROSA DEER PEARL WEDNESDAY DrawDate on:21/12/22 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:166 | DAY - KUIL SERIES Dr No:166 | DAY - ROSA SERIES Dr No:166 | DAY - DEER SERIES Dr No:166 |
| 1st Prize Rs.100000/- 485793 | 1st Prize Rs.100000/- 157268 | 1st Prize Rs.100000/- 325537 | 1st Prize Rs.100000/- 858692 |
| 2nd Prize Rs.7000/- 95273 | 2nd Prize Rs.7000/- 94704 | 2nd Prize Rs.7000/- 77772 | 2nd Prize Rs.7000/- 53262 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11616 11738 22141 35680 47313 | 00930 03562 28335 39854 60505 | 01631 06727 13521 21523 45191 | 06432 11233 32039 32098 39500 |
| 68444 75839 84253 91014 99651 | 62408 79689 80663 84540 87814 | 52057 52812 69463 85764 95345 | 42738 56023 80844 91393 99176 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0403 2080 2684 4017 4257 4715 5350 | 1987 2193 3020 3972 4826 7033 7874 | 1263 2517 3007 3473 3506 3710 3751 | 0294 2410 4191 4432 5393 5772 6837 |
| 7281 8191 9550 | 8418 8705 9970 | 6765 9198 9241 | 6961 8832 9826 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0323 1226 2115 2288 2720 4554 5401 | 0408 1577 1867 2032 2047 4047 4568 | 0023 0634 2200 3135 5447 6684 7577 | 0031 0255 0533 1070 1343 4833 5987 |
| 6515 6757 9698 | 6733 6749 9997 | 7623 8411 9984 | 8506 9547 9922 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 0681 2422 3761 5804 7021 8863 | 0100 1301 2933 4721 6959 7903 9503 | 0081 1174 2538 4528 5807 7605 9022 | 0046 1853 3534 4616 6497 8032 9331 |
| 0199 0712 2451 4492 5813 7235 8870 | 0103 1327 3016 4746 7054 7973 9505 | 0143 1224 2604 4531 6232 7666 9089 | 0185 1876 3770 4640 6638 8052 9348 |
| 0224 1170 2536 4662 5834 7256 8904 | 0123 1552 3240 4969 7145 8226 9519 | 0149 1229 2731 4567 6276 7811 9174 | 0372 1913 3774 4697 6668 8056 9526 |
| 0233 1237 2556 4712 5924 7282 8908 | 0183 1689 3378 5063 7231 8469 9531 | 0190 1421 3001 4580 6457 7824 9288 | 0415 2210 3798 4800 6876 8099 9535 |
| 0421 1368 2706 4737 5960 7638 8936 | 0216 1745 3506 5232 7240 8589 9772 | 0203 1715 3029 4719 6681 7989 9300 | 0534 2219 3806 5058 6891 8130 9608 |
| 0450 1417 2934 5002 6037 7875 9256 | 0228 1874 3722 5313 7357 8606 9777 | 0315 1771 3041 4759 6810 8096 9430 | 0655 2310 3853 5127 6892 8131 9728 |
| 0452 1605 2935 5009 6038 7888 9281 | 0245 2003 3849 5925 7398 8647 9785 | 0450 1783 3191 4772 6900 8240 9431 | 0779 2373 3876 5363 6900 8299 9794 |
| 0470 1670 2973 5158 6056 8026 9467 | 0556 2078 3956 6089 7638 8723 9818 | 0514 1943 3329 4888 7001 8475 9492 | 1067 2687 3923 5580 7068 8308 9866 |
| 0475 1701 2975 5475 6149 8051 9610 | 0716 2181 4072 6174 7658 8772 9878 | 0592 1994 3360 5002 7094 8579 9622 | 1085 2760 3940 5764 7267 8453 9901 |
| 0518 1706 3005 5515 6433 8102 9832 | 0824 2238 4195 6216 7664 8881 9980 | 0660 2019 3758 5128 7214 8587 9970 | 1093 2778 4099 5779 7393 8681 9921 |
| 0576 1931 3153 5612 6458 8267 | 0849 2423 4214 6470 7685 8915 | 0764 2082 3793 5396 7221 8603 | 1414 2858 4197 5919 7479 8697 |
| 0594 1959 3296 5614 6507 8324 | 0871 2667 4345 6627 7752 9031 | 0834 2105 3922 5472 7259 8737 | 1415 2918 4199 6220 7588 8751 |
| 0623 2118 3486 5631 6634 8446 | 1103 2835 4437 6765 7757 9179 | 0916 2301 4115 5569 7334 8745 | 1510 3003 4218 6272 7621 8920 |
| 0634 2146 3516 5690 6661 8506 | 1278 2854 4587 6836 7799 9285 | 0937 2397 4123 5621 7481 8814 | 1576 3140 4315 6392 7800 9262 |
| 0675 2304 3561 5711 6713 8509 | 1292 2932 4687 6887 7831 9295 | 0961 2401 4184 5745 7589 8854 | 1591 3247 4531 6478 7817 9315 |

| THANGAM VAIRAM FORTUNE WEDNESDAY DrawDate on:21/12/22 | | NALLANERAM MANI FORTUNE WEDNESDAY DrawDate on:21/12/22 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:166 | DAY - VAIRAM SERIES Dr No:25 | DAY - NALLANERAM SERIES Dr No:166 | DAY - MANI SERIES Dr No:25 |
| 1st Prize Rs.100000/- 478635 | 1st Prize Rs.50000/- 572489 | 1st Prize Rs.50000/- 176540 | 1st Prize Rs.50000/- 457841 |
| 2nd Prize Rs.7000/- 16048 | 2nd Prize Rs.7000/- 66219 | 2nd Prize Rs.7000/- 89989 | 2nd Prize Rs.7000/- 31199 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 42558 54017 56821 62347 67870 | 02858 04714 29327 30918 31396 | 19098 21611 27854 33272 38114 | 09437 12193 13298 23058 72528 |
| 74782 81838 83377 84342 99888 | 47183 73359 74876 98226 98402 | 51074 51183 60987 81329 85658 | 74443 81800 81834 92411 94008 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0723 1264 2082 3854 4106 4276 5824 | 0234 1526 1725 2007 2226 5419 5648 | 1135 1672 1738 2242 2400 2723 4139 | 0293 0649 2987 3110 5054 5188 5380 |
| 5862 6017 9940 | 5770 7565 8341 | 5747 7530 7964 | 8417 9196 9367 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0214 0673 0919 1554 3289 4398 6903 | 0464 1366 3237 3880 4326 6799 6867 | 1509 3046 3702 3794 5019 5562 5583 | 2612 3758 3977 4477 4529 5484 6273 |
| 7663 9373 9579 | 7270 8980 9486 | 6855 6927 8602 | 7043 8534 8562 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0181 1704 2756 3901 5728 6904 8955 | 0040 1002 2320 3850 5400 7675 9297 | 0086 1545 2836 4878 6243 7762 8947 | 0026 2065 3499 4980 6498 8424 9586 |
| 0182 1745 2925 4163 5742 6921 9285 | 0194 1144 2402 4142 5530 7732 9302 | 0375 1586 3223 5048 6346 7801 9015 | 0083 2068 3568 5038 6522 8620 9611 |
| 0411 1761 2988 4232 5835 7233 9291 | 0233 1145 2606 4204 5667 7865 9358 | 0421 1587 3362 5066 6513 7833 9256 | 0314 2302 3615 5088 6580 8643 9642 |
| 0450 1783 3053 4343 5865 7465 9378 | 0311 1251 2702 4297 5808 8044 9449 | 0442 1682 3390 5149 6548 7997 9384 | 0355 2307 3632 5098 6772 8679 9683 |
| 0453 1802 3084 4943 5927 7611 9458 | 0313 1261 2714 4523 6053 8147 9503 | 0512 2052 3525 5417 6686 8158 9531 | 0421 2345 3673 5119 6801 8691 9725 |
| 0505 2004 3102 4960 6088 8031 9520 | 0342 1315 2799 4656 6127 8152 9624 | 0682 2076 3569 5440 6717 8179 9532 | 0557 2385 3726 5408 6810 8697 9791 |
| 0568 2145 3116 5217 6190 8060 9541 | 0382 1565 2832 4658 6514 8204 9700 | 0703 2130 3586 5830 6897 8302 9682 | 0576 2401 3835 5428 6904 8806 9921 |
| 0684 2263 3121 5219 6279 8180 9709 | 0424 1636 2839 4703 6624 8350 9730 | 0737 2160 3719 5888 6941 8316 9779 | 0806 2482 4050 5517 7011 8825 9948 |
| 0793 2282 3214 5328 6419 8324 9772 | 0448 1739 3010 4811 6827 8570 9745 | 1001 2413 3721 5897 7048 8415 9806 | 0829 2633 4319 5670 7051 8826 9965 |
| 0800 2295 3333 5446 6644 8519 9948 | 0462 1856 3049 4833 6933 8648 9847 | 1230 2441 3930 5929 7384 8498 9992 | 1081 2693 4360 5852 7092 8932 9999 |
| 1106 2342 3448 5512 6655 8616 | 0539 1857 3302 4937 7087 8894 | 1232 2480 3988 6077 7428 8553 | 1143 2786 4396 5871 7967 8977 |
| 1112 2362 3511 5589 6677 8759 | 0581 1928 3534 4997 7099 9164 | 1299 2599 4079 6091 7547 8705 | 1257 3178 4437 6123 8050 9135 |
| 1350 2373 3560 5625 6681 8808 | 0661 1945 3699 5183 7327 9202 | 1330 2707 4259 6137 7714 8815 | 1856 3184 4817 6184 8240 9187 |
| 1489 2546 3808 5668 6708 8934 | 0776 1981 3752 5201 7548 9220 | 1376 2727 4454 6188 7729 8831 | 1885 3388 4886 6264 8249 9211 |
| 1655 2660 3871 5710 6814 8954 | 0940 2318 3754 5382 7631 9241 | 1469 2829 4797 6207 7745 8877 | 1904 3475 4973 6396 8378 9344 |

| KUMARAN VISHNU STAR WEDNESDAY DrawDate on:21/12/22 | | SWARNALAXMI LION EMERALD WEDNESDAY DrawDate on:21/12/22 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:166 | DAY - VISHNU SERIES Dr No:166 | SWARNALAXMI SERIES Dr No:166 | DAY - LION SERIES Dr No:25 |
| 1st Prize Rs.50000/- 738929 | 1st Prize Rs.50000/- 637238 | 1st Prize Rs.50000/- 386325 | 1st Prize Rs.50000/- 574909 |
| 2nd Prize Rs.7000/- 26406 | 2nd Prize Rs.7000/- 47329 | 2nd Prize Rs.7000/- 97935 | 2nd Prize Rs.7000/- 63785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12070 31363 46094 46405 53281 | 27307 30053 42745 44127 52600 | 18240 18718 29100 31231 31716 | 17783 28328 28918 39523 41591 |
| 57189 89636 90468 95279 96306 | 70497 73718 80930 85583 99764 | 42206 53448 64330 75543 86621 | 52884 63504 74236 85531 96327 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0922 1858 2951 3197 4534 4650 5098 | 0555 2524 4264 4879 5107 6309 6354 | 0047 0262 1965 2440 3107 5613 5990 | 0716 1339 1977 2443 3476 5065 5123 |
| 5303 6656 8326 | 8085 8412 9158 | 7492 7927 9655 | 7797 9018 9511 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0986 1431 3364 4007 4076 4160 5479 | 2121 4094 4227 5302 5309 5963 7019 | 0009 0044 1096 2500 6106 6356 6536 | 1125 1655 1915 3388 3706 4400 4757 |
| 6917 7700 7701 | 7377 8718 9960 | 8521 8613 9137 | 5295 6787 8998 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1936 3231 4420 5546 7765 9256 | 0048 1072 3078 4707 6455 7919 8907 | 0344 1338 3317 4396 6187 8289 9093 | 0070 1599 2917 4453 6554 8173 9148 |
| 0122 1945 3247 4447 5920 7981 9310 | 0145 1077 3079 4714 6477 8070 9034 | 0360 1720 3478 4398 6213 8339 9124 | 0096 1630 2918 4475 6686 8267 9190 |
| 0143 1953 3268 4518 6172 8059 9327 | 0208 1203 3090 4759 6636 8157 9333 | 0384 2026 3511 4433 6249 8340 9128 | 0135 1662 2986 4511 6757 8295 9490 |
| 0184 2053 3309 4543 6248 8085 9475 | 0228 1506 3452 4958 6687 8167 9460 | 0427 2083 3541 4819 6444 8373 9378 | 0136 1869 3020 4893 6849 8394 9492 |
| 0259 2124 3553 4612 6778 8276 9544 | 0249 1654 3489 5041 6898 8269 9546 | 0456 2160 3587 5035 6475 8380 9543 | 0156 2060 3043 5308 7045 8419 9656 |
| 0367 2188 3557 4703 6872 8290 9545 | 0316 1778 3578 5059 6933 8308 9583 | 0476 2535 3640 5095 6488 8572 9747 | 0163 2095 3095 5367 7165 8528 9737 |
| 0433 2326 3637 4908 7097 8396 9606 | 0321 1859 3598 5448 7103 8321 9585 | 0614 2540 3688 5252 6689 8757 9748 | 0316 2275 3216 5547 7275 8533 9741 |
| 0894 2367 3640 5112 7201 8413 9654 | 0393 1913 3622 5631 7240 8339 9857 | 0686 2543 3729 5261 6710 8775 9780 | 0482 2425 3526 5584 7401 8572 9883 |
| 0901 2455 3754 5123 7389 8504 9742 | 0422 2000 4041 5677 7268 8346 9867 | 0782 2588 3861 5283 6821 8781 9865 | 0544 2518 3682 5603 7455 8624 9905 |
| 0995 2536 3785 5136 7404 8575 9788 | 0460 2008 4074 5901 7435 8439 9895 | 0821 2769 3893 5522 7124 8785 9910 | 0670 2547 4067 5686 7513 8769 9919 |
| 1064 2627 3831 5262 7411 8912 | 0537 2046 4413 5917 7626 8462 | 0832 2874 4117 5605 7343 8880 | 0912 2674 4069 5823 7756 8887 |
| 1139 2877 3877 5452 7474 8950 | 0602 2293 4485 5980 7684 8548 | 0960 2995 4131 5792 7630 8910 | 0942 2706 4169 5918 7802 8991 |
| 1269 3011 3948 5473 7561 9009 | 0720 2313 4493 6349 7692 8584 | 0969 3124 4179 5811 7676 8973 | 1005 2760 4386 5968 7832 9001 |
| 1357 3137 4074 5478 7682 9024 | 0725 2427 4568 6373 7837 8750 | 0970 3198 4246 5836 7801 9017 | 1179 2791 4434 5981 8017 9002 |
| 1865 3187 4144 5507 7750 9051 | 0997 3006 4624 6448 7859 8772 | 1101 3289 4262 6090 8196 9047 | 1206 2878 4451 6369 8080 9147 |

# కరోనా ముప్పు!

≫ పెరగడంతో ఇతర దేశాల్లోకూడా వైరస్ వ్యాప్తిపెరిగింది. కొరియా, బ్రెజిల్, అమెరికాల్లో కూడా భారీగాపెరుగుతున్నట్లు గుర్తించిన దేశాలు జన్యువిశ్లేషణలకు ఆదేశించారు. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ అధ్యక్షతన ఉన్నతస్థాయి కొవిడ్ సమీఫ జరిగింది. సమీక్షలో నీతిఆయోగ్ సభ్యుడుడా.పాల్, ఐసిఎంఆర్ చీఫ్, ఇన్సాకాగ్ ఛైర్మన్, ఇతర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొడిన్ వైరస్ పూర్తిగా అంతరించిందని భావించవద్దని రాష్ట్రాల్లో మాస్కులు, శానిటైజర్లు వినియోగంపెంచాలని ఆదేశించారు. జనసమూహాలను అనుమతించవద్దని కోరారు. రాష్ట్రాలు అనుమానిత కేసుల నమూనాలనను జన్యువిశ్లేషణలకు ఇన్సాకాగ్‌కు పంపించాలని మంత్రి ఆదేశించారు. దేశం మొత్తంగా కేసులు పెరుగుతున్నాయని, నిరంతర నిఘా కొనసాగించాల్సిన అవసరం ఉందని, కొత్తకొత్త వేరియంట్లు వస్తున్న సందర్భంగా నిరంతర పర్యవేక్షణ తప్పదని నిపుణులు మంత్రికి సూచించారు. బిఎఫ్7 అనే ఉపవేరియంట్ ఒమిక్రాన్ వేరియంట్ బిఎ5లో ఉపవేరియంట్‌గా వస్తోంది. అయితే అత్యంతశక్తివంతమైన ఉపవేరియంట్ అని సత్వరమే వ్యాప్తి చెందుతుందన్నారు. మరోసారికొవిడ్‌సోకే ప్రమాదం కూడా ఉందని, డబుల్‌డోసులు, బూస్టర్‌డోసులు వేసుకున్నా మళ్లీ సంక్రమించే ప్రమాదం ఉందని కేంద్రంహెచ్చరించింది. ఆరోగ్యనిపుణులు డా.రాజీవ్ జయదేవన్ మాట్లాడుతూ ఒమిక్రాన్ దేశంలోప్రవేశించిన తర్వాత చిన్నచిన్న వేరియంట్లుకూడా సోకుతున్నాయి. బిఎ2, బిఎ5 వేరియంట్లు అన్నింటి కంటేశక్తివంతమైనవిగా గుర్తించారని, బిఎ5.1.7, బిఎఫ్7 వేరియంట్లు బిఎ5లో ఉపవేరియంట్లుగా వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఎయిర్‌పోర్టుల్లో స్క్రీనింగ్ పెంచాలని, దేశవ్యాప్తంగా కరోనా పరీక్షలు కూడాపెంచాలని కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ ఆదేశాలు జారీచేసారు. భారత్‌లో కొత్తగా 129 కొత్తకేసులు నమోదయ్యాయి. కొత్తగా క్రియాశీలకేసులు 3408గా ఉన్నాయి. దేశంమొత్తం మీద ఇప్పటివరకూ గడచిన 24 గంటల్లో కేవలం ఒక్కరు మాత్రమే చనిపోయినట్లు కేంద్రం ప్రకటించింది.

**రాహుల్ జోడోయాత్రకు కేంద్రం హెచ్చరిక**

దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో జనసమూహం అత్యధికంగా వస్తున్న రాహుల్ జోడోయాత్రను నిలిపివేయాలని లేదా వాయిదా వేసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ నోటీసులు జారీచేసింది. భారత్ జోడో యాత్రపరంగా రాహుల్‌కు ప్రజలనుంచి ఆదరణ కూడా పెరుగుతున్న మాటనిజమే. అయితే ఆరోగ్యభద్రత ప్రమాణాల దృష్ట్యా కేంద్ర మంత్రి సమీక్షలోకూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. వాయిదా వేసుకోవడమేమేలని పార్టీ కార్యాలయానికి నోటీసును పంపించడంతో కాంగ్రెస్‌నేతలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేసారు. ముందు దేశంలోని ఎయిర్‌పోర్టుల్లో నెలకొన్న పరిస్థితిని సమీక్షించాలని, అక్కడి రద్దీతోనే కేసులు ఎక్కువవుతున్నట్లు హితవుపలికారు. మూలహేతువయిన కేంద్రాలను వదిలేసి కావాలనే రాజకీయం చేస్తూ జోడోయాత్రపై వివక్ష చూపిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.

# ఢిల్లీలో రూ.1500 కోట్ల విలువైన డ్రగ్స్ ధ్వంసం

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఢిల్లీ నగర పోలీసులు సుమారు 1500 కోట్ల విలువైన 2300 కిలోల మత్తు ఉత్పత్తులను ధ్వంసంచేసారు. నార్కొటిక్స్ కంట్రోల్‌బ్యూరో, కోర్టు ఉత్తర్వులను అనుసరించి వీటిని ధ్వంసంచేసారు. దేశరాజధాని పరిసరాల్లో మాదకద్రవ్యాల అరాచకం ఇటీవలికాలంలోపెరిగిపోయింది. నషాముక్త్ భారత్ అభియాన్ కింద స్వాధీనంచేసున్న మత్తు పదార్థాలను కోర్టు ఉత్తర్వులతోనే కాల్చివేయాలని లేదా ధ్వంసంచేయాలనినిర్ణయించారు. పశ్చిమఢిల్లీసరిహద్దుల్లోనినీల్‌హోతిలో ఈ డ్రగ్స్ అన్నింటిని ధ్వంసంచేసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌సక్సేనా, పోలీస్ కమిషనర్ సంజయ్ ఆరోరా ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు నిర్దేశించిన విదానంలో ఈ డ్రగ్స్‌ను ధ్వంసంచేసినట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా డ్రగ్స్‌పై ఎలాంటి రాజీ ధోరణి లేదని, నిర్బంధంగా అణిచివేస్తామన్నారు.

# మృత్యువుతో పోరాడి మృతి


≫ అభిమానులు ఆతని ఆరోగ్యం కుదుటపడాలని పూజలు కూడా చేశారు. తమిళనాడు చెన్నైలోని స్థానిక టిటిడి ఆలయ సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కుమార్తెతో మూడునెలల క్రిందట వివాహ నిశ్చయమైన విషయం విదితమే. అయితే విధి వక్రించడంతో గుండెపోటు కారణంగా యువకుడు అందరినీ వదలివెళ్లడంతో టిటిడి వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. బుధవారం మధ్యాహ్నం కర్నూలు జిల్లా నందికొట్కూరు సమీపంలోని పారుమంచాల గ్రామానికి భౌతికకాయం తరలించారు. గురువారం అంత్యక్రియలు జరగనున్నాయి.

**చురుగ్గా ఉండే కుమారుడు కళ్లెదుటే...**

చిన్నప్పటి నుంచి చలాకీగా, చురుగ్గాఉండే పెళ్లీడుకువచ్చిన కుమారుడు పెళ్లిపత్రికలు పంచుతూ గత ఆదివారం తీవ్ర గుండెపోటుకు గురవడం, బుధవారం ఉదయం ప్రాణాలు కోల్పోవడం ఆ తల్లిదండ్రుల హృదయాలను కన్నీరు దహించివేస్తున్నాయి. చంద్రమౌళి ముంబైలో సివిల్స్‌కు సిద్దమవుతున్నాడు. బుధవారం ఉదయం భౌతిక కాయాన్ని కర్నూలు జిల్లా పారుమంచాలకు తరలించడంతో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధర్మారెడ్డి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని దేవుడిని ప్రార్థించారు. కుమారుడ్ని ఉన్నతస్థాయిలో చూడాలని కలలుగన్న ఆతల్లిదండ్రులకు చివరకు విషాదం మిగిలింది. చిన్న వయస్సులోనే గుండెపోటుతో మృతి చెందడంతో రెండు కుటుంబాలు జీర్ణించుకో లేని విషాదంలో మునిగిపోయాయి. టిటిడి అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కర్నూలుకు తరలి వెళ్లారు.

**సిఎం జగన్ సంతాపం:**

చిన్న వయస్సులోనే గుండెపోటుకు గురై ప్రాణాలువిడిచిన టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి రెడ్డి మృతితో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇఓ ధర్మారెడ్డి కుటుంబానికి దేవుడు మనోస్థైర్యాన్ని ఇవ్వాలని, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.91 కోట్లు
మరణాలు-66.76 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 129
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 6
మృతులు -0

# ఘనంగా సిఎం జగన్ 50వ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ, గవర్నర్ బిశ్వభూషణ్, చంద్రబాబు, చిరంజీవి, పవన్, మహేష్‌బాబు, నాగార్జున, విశాల్, పలువురు నేతలు



జన్మదినోత్సవం సందర్భంగా సిఎం జగన్‌ను అభినందించిన ఆయన కుటుంబసభ్యులు,పక్కన కేక్ కోస్తున్న సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 50వ జన్మదిన వేడుకలను వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల బుధవారం ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసారు. జన్మదిన కార్యక్రమం సందర్భంగా సిఎం జగన్‌కు ప్రధాని నరేంద్రమోడీ, గవర్నర్ బిశ్వభూషణ్, విపక్షనేత చంద్రబాబు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, సూపర్‌స్టార్ మహేష్, కింగ్ నాగార్జున, హీరో విశాల్, ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మీడియా సలహాదారు ఆలీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. సిఎం జగన్ జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు ఉన్నతాధికారులు, మంత్రులు వేడుకలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జోగి రమేష్, ఆర్‌కె రోజా,తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, సిఎం ఎగ్జిక్యూటివ్ ప్రధాన కార్యదర్శి సిఎస్ సమీర్‌శర్మ, ఎంపీలు వల్లభనేని, బాలశౌరి, ఎంఎల్ఎలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంఎల్ఎలు జోగిరమేష్,మల్లాది విష్ణువర్ధన్, మెరుగునాగార్జున, డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్ఎలు బొక్కా మాణిక్య వరప్రసాద్, మొండితోక అరుణ్‌కుమార్, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డిపద్మ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి,సీఎంవో అధికారులు సిఎం జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా తల్లి వైఎస్ విజయమ్మ ఆశీస్సులు అందించారు.ఆయన చిన్నాన్న వైవి సుబ్బారెడ్డి ఆయన సతీమణి సిఎం జగన్‌కు శుభాకాంక్షలు అందించారు.ఆయనకు భార్య భారతీరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడిపారు. పుట్టిన రోజు సందర్భంగా టిటిడి వేద పండితులు, అర్చకస్వాములు జగన్‌ను వేదాశీర్వచనం చేసారు..వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సిఎం జగన్ జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సిఎం జగన్ రాష్ట్ర ప్రజలకు దీమా ఉన్నారన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను రాష్ట్ర ప్రజలు పండుగగా జరుపుకుంటున్నారని తెలిపారు.గత ఏడాదిన్నకార కాలంలో ప్రజా సంక్షేమ కార్యక్రమా లకు రూ.60వేల కోట్లు నిధులు ప్రజల అకౌంట్‌కు చేరినట్లు తెలిపారు,ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు ఉండాలనే కలకు సిఎం జగన్ శ్రీకారం చూడుతు న్నట్లు తెలిపారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్(ఓటీఎస్) ద్వారా గృహరుణ లబ్దిదారులకు ఇంటిపై సొంత హక్కులతో పాటు రిజిస్ట్రేషన్ చేస్తున్నామన్నారు. కోవిడ్ నేపథ్యంలో రాష్ట్రంలో రక్తనిల్వలు తక్కు వగా ఉన్నాయన్నారు. జగన్ స్ఫూర్తితో యువకులు ఈ విషయాన్ని గమనించి రక్తదానం చేయడం సంతోషమన్నారు. రాష్ట్ర వ్యవసాయమిషన్ ఉపాధ్యక్షుడు ఎంవిఎస్ నాగిరెడ్డి కార్యాలయంలో సిఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అక్కడ ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నాగిరెడ్డి కేక్ కట్ చేయించారు. నందిగామలో ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన రావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.శిబిరంలో ఎంఎల్ఎ జగన్,ఎంఎల్సీ అరుణ్‌కుమార్ స్వయంగా రక్త దానం చేసారు. కడప,కర్నూలు,గుంటూరు,ఉమ్మడి గోదావరి జిల్లాలు,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో భారీ రక్తదాన శిభిరాలు జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగాను జగన్ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాలతో పాటుగా,ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ నిర్వహించారు. నందిగామలో ఎంఎల్ఎ మొండి తోక జగన్, ఆయన సోదరుడు ఎంఎల్సి అరుణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. ఎంఎల్సి తలశిల రఘురామ్,ఎంఎల్ఏ వసంత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో, విజయవాడ నగరంలో ఎంఎల్ఏలు మల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్.జగ్గయ్యపేటలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను,పెడనలో మంత్రి జోగి రమేష్,ఏలూరు జిల్లాలో మాజీ మంత్రి ఆళ్ళనాని, సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల శ్రీలక్షి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి. మంత్రి చెన్నబోయిన వేణుగోపాల్, ధర్మాన ప్రసాదరావు. విశ్వరూప్,కొట్టు సత్యనారాయణ తదితర మంత్రుల ఆధ్వర్యంలో ఆయా జిల్లాల్లో రక్తదాన శిబిరాలు జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మంత్రులు, ఎంఎల్ఎలు అన్నదాన శిబిరాలు నిర్వహించారు, సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని సీఎం జగన్‌ను స్వయంగా పుష్పగుచ్చాలను అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి రోజా సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆర్కె రోజా క్రీడా సాంస్కృతిక సంబరాలు నిర్వహించారు, వివిధ జిల్లాల నుంచి సిఎం జగన్ జన్మదినం సందర్భంగా 1.30లక్షల మంది వైకాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదానానికి సుముఖతను ఇచ్చారు.వారంతా రక్తదానానికి సంబంధించిన సైట్‌లో తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయిం చుకున్నారు.ఇది ప్రపంచ రికార్డని ప్రభుత్వ సలహాదారులు సజ్జల తెలిపారు.గతంలో దక్షిణాఫ్రికాలో 70 వేల మంది ఒక్కరోజు రక్తదానానికి ముందుకువస్తే ఎపి ఆ రికార్డును అధిగమించిందన్నారు. ఢిల్లీలో ఎపి భవన్‌లో వైఎస్సార్సీ ఎంపీలు సిఎం జగన్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల్లో అమెరికా, బ్రిటన్, మలేషియా.థాయ్‌ల్యాండ్,గల్ఫ్‌తదితర దేశాల్లోని జగన్ అభిమానులు ఆయన పుట్టిన రోజు వేడుకలను ఉత్సహంగా జరుపుకున్నారు.



సిఎం జగన్‌ను అభినందిస్తున్న మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నాని

# వడ్డీకాసులవాడి ఖజానాలో విదేశీ కరెన్సీ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు....కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఖజానాలో విదేశీ కరెన్సీ భారీగా చేరుతోంది. వడ్డీకాసులవాడుగా ఖ్యాతిచెందిన శ్రీనివాసుడిదర్శనం కోసం ప్రతిరోజూ లక్షమంది వరకు దేశవిదేశాల నుంచి భక్తులు తిరుమలకు వస్తున్నారు. తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకలను హుండీలో సమర్పించుకుంటారు. ఇలా సమర్పించిన వాటిలో విదేశీ కరెన్సీ కూడా భారీగా ఉంది. ఈ హుండీ ఆదాయాన్ని ఏరోజుకారోజు పరకామణికి తరలించి మరుసటి రోజు లెక్కిస్తారు. లెక్కించి నాణేలు, కరెన్సీనోట్లను ఒకవైపు, విదేశీ కరెన్సీ మరోవైపు నిల్వఉంచుతారు. చిల్లర నాణేలను నిల్వఉంచే గోదాముకు తరలిస్తారు. నోట్లను ప్రతిరోజూ బ్యాంకుల్లో జమచేస్తారు. ప్రతి ఏడాది టిటిడి వార్షిక బడ్జెట్ 3,200 కోట్ల రూపాయలు పైమాటే అయినా ఇందులో భక్తుల కానుకల రూపంలో హుండీ ద్వారానే సుమారు 1200 కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో విదేశీ కరెన్సీ కూడా ఉంది. దేశంలోనేగాక ప్రపంచంలోనే అత్యధిక సంపన్నవంతమైన దేవుడుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కీర్తింపబడుతున్నాడు. స్వామి వారి ఖజానాలో విదేశీ కరెన్సీ సుమారు15 దేశాలకు చెందినవిఉన్నట్లు టిటిడి సమాచారం. బ్రిటన్, యూరో, కువైట్, థాయిలాండ్, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఫిలిప్పిన్స్, శ్రీలంక, ఒమాన్, నేపాల్, దక్షిణ కొరియా, జపాన్, ఖతర్ వంటి దేశాల కరెన్సీ టిటిడి ఖజానాలో ఉంది. ప్రతినెల నెలా వెంకన్న హుండీ ఆదాయంకూడా సరాసరి 120కోట్ల రూపాయల వరకు చేకూరుతుంది. ఇందులో విదేశీ కరెన్సీ ఉంది. ఇప్పుడు హుండీ ఆదాయం భారీగా చేకూరుతుండటంతో విదేశీ భక్తులుకూడా మొక్కుబడుల్లో వారి దేశాలకుచెందిన కరెన్సీని ముడుపుల రూపంలో వెంకన్న హుండీకి సమర్పిస్తున్నారు.

# తాడేపల్లిగూడెం తవుడు ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

## ఒక వ్యక్తి గల్లంతు.. ఐదుగురికి తీవ్ర గాయాలు

**తాడేపల్లిగూడెం,డిసెంబరు21,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శివారు పెంటపాడు మండలం ప్రత్తిపాడు పరిధిలోని ఫుడ్స్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (ఎఫ్.ఎఫ్.ఎఫ్.) ఫ్యాక్టరీలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. వంట నూనెల తయారీకి ఉపయోగించే రసాయనంతో కూడిన ప్లాంట్‌లో ఈ ప్రమాదం జరిగింది. సాయంత్రం మూడుగంటల సమయంలో ఒక్కసారిగా ప్లాంట్‌లో భారీ పేలుడు సంభవించింది. అగ్నికీలలు ఎగసిపడ్డాయి. కర్మాగారంలో ఉత్పత్తి జరుగుతుండగా ప్రమాదం సంభవించడం, పేలుడుకు గురైన ప్లాంట్ రహదారిని ఆనుకుని ఉండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. పేలుడు సంభవించిన సమయంలో ఆరుగురు షిఫ్టు కార్మికులు, ముగ్గురు జనరల్ షిఫ్టు కార్మికులు కలిపి మొత్తం తొమ్మిది మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నట్లు చెబుతున్నారు. వీరిలో ముగ్గురు సురక్షితంగా బయటపడగా, ఐదుగురు గాయపడ్డారు. మరొకరి ఆచూకీ తెలియరావడం లేదు. గాయపడిన ఐదుగురిని చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రి తరలించారు.

పెంటపాడు మండలం అలంపురం గ్రామానికి చెందిన ప్రసాద్, తాడేపల్లిగూడెం పాతూరుకు చెందిన చరణ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రికి తరలించారు. తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన గుడిగంటల మల్లికార్జున్ అనే కార్మికుడి ఆచూకీ తెలియడంలేదు. ప్రమాద సమాచారం అందగానే తాడేపల్లిగూడెం



ఫ్యాక్టరీలో సంభవించిన అగ్ని ప్రమాదం

అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో వచ్చి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. జిల్లా ఎస్‌పి రవిప్రకాష్, భీమవరం ఆర్డీఓ దాసి రాజు లు ప్రమాద స్థలాన్ని సందర్శించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైఎస్సార్సీ యువనాయకుడు కొట్టు విశాల్‌లు ప్రమాద స్థలాన్ని సందర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లిగూడెంలో తవుడుఫ్యాక్టరీగా పిలువ బడే ఫుడ్స్ ఫ్యాట్స్ అండ్ ఫెర్టిలైజర్స్ (ట్రిపుల్ ఎఫ్) ఫ్యాక్టరీ అనేక దశాబ్దాలుగా ఇక్కడ నడుస్తోంది. తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. అయితే గతంలో ఎన్నడూ ఇంత భారీ ప్రమాదం సంభవించలేదని చెబుతున్నారు. ప్లాంట్‌లో సిలెం డర్ పేలడంతో మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు.



# చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

**మంగళగిరి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సాగుతుందని మాజీమంత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెండేయ పద్మశాలియ కళ్యాణమండపంలో సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన చేనేత కార్మికులకు మగ్గాలు మరియు మగ్గాల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు.మగ్గంలేని చేనేత కార్మికుడు ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేనేత కార్మికులను గుర్తించి వారికి మగ్గాలు అందించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 50ఏండ్లు పూర్తయిన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏడాది రూ.24వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.చేనేతను అభివృద్ధి పరచి వాటిని లాభాలబాట పట్టించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన ఎనిమిది క్లస్టర్లను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం,జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద 129 వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణాలు రూ.1.10కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు.మంగళగిరి పరిధిలోని 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ కల్గిన ఫ్రేమ్ లూమ్స్, డోబీస్, షటిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల్లో సొంత మగ్గం లేని వారు ఉండకూడదని ప్రభుత్వం మగ్గాలు, ఉపకరణాలను అందిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మంగళగిరి చేనేతకు రాష్ట్రంలోనే కాకుండా దేశం యావత్తు మంచి గుర్తింపు ఉందని తెలిపారు. సమావేశం అనంతరం 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ గల మగ్గాలు, ఉపకరణాలను కలెక్టర్,ఎమ్మెల్సీ అందజేశారు. అలాగే చేనేత పెన్షన్ పొందేందుకు అర్హత కలిగిన 15మందికి పెన్షన్ సర్టిఫికేట్లను అందచేశారు. సమావేశంలో జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ,మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,వీవర్స్ సెంటర్ సూపరింటెండెంట్ ఢిల్లీ బాబు,చేనేత కార్మికులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు

## పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



సుండిపెంట హెలిప్యాడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి, అధికారులు

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబరు 21,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఈ నెల 26 తేదిన భారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్మ నంద్యాల జిల్లా శ్రీశైలక్షేత్రంను సందర్శించనున్న నేపథ్యంలో బుధవారంనాడు నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామన్ ఐ.ఎ.ఎస్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఐ.పి.ఎస్.జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి సంయుక్తంగా క్షేత్రాస్థాయిలో పర్యటించారు.ముందుగా సుండిపెంట నందు గల హెలిప్యాడ్ గ్రౌండును, ప్రాజెక్టు ఆసుపత్రి,అటవిశాఖ బయోడైవర్సిటి ల్యాబ్‌ను సందర్శించారు.అక్కడి ఏర్పాట్లను అధికారులతో మాట్లాడి పనులను వేగవంత పరచాలని ఆదేశించారు.తదుపరి శ్రీశైలంకు చేరుకోని శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోని ఆలయంలోని ఏర్పాట్లపై శ్రీశైల దేవస్థానం ఈఓ ఎస్.లవన్నతో వివారాలు అడిగితెలుసుకున్నారు. తదుపరి నంది సర్కిల్‌లోని ఏపి టూరిజం ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాదం స్కీం క్రింద ఏర్పాటు చేయబడిన పనులను అక్కడ నుండి రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం చేయనున్న నేపథ్యంలో ప్రారంభ కార్యక్రమాలను ఏపిటూరిజంశాఖ అదికారులను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేసారు. అక్కడి నుండి శివాజి గోపురంకు చేరుకోని అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.అదే విధంగా దేవస్థానం వైద్యశాలకు చేరుకోని అక్కడి స్థితిగతులను,ఏర్పాట్లను అడిగితెలుసుకున్నారు. తదుపరి దేవస్థానం సిసి కంట్రోల్ రూం సమావేశ భవనం నందు జిల్లా అయాశాఖల అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నేపధ్యాంలోనే జిల్లా సర్వోన్నతాదికారి మనజీర్ జీలానీ సామన్ మాట్లడుతూ పోలీస్, రెవిన్యూ, ఆరోగ్యశాఖ, దేవస్థానం,విద్యుత్‌శాఖ, అగ్నిమాపకశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, ఏపి టూరిజం, తదితరశాఖలతో సమన్వయం చెసుకుంటూ ఏర్పాట్లను ఏప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.ఏర్పాట్లపై ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు. అయాశాఖల వారిగా అప్పగించిన పనులను వీలైనంత త్వరగా ముగించాలని చెప్పారు. విధుల పట్ల ఎక్కడ కూడా అలసత్వం చేయకుండా అందరు కలసికట్టుగా పనిచెసి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ పర్యటనను విజయవంతం చేయాలని అదికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఈఓ లవన్న, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,నంద్యాల జిల్లా ఆర్‌డిఓ,డిఆర్‌ఓ,ఆత్మకూరు డిఎస్పి శృతి,ఏపి టూరిజంశాఖ అదికారి ఈశ్వరయ్య, శ్రీశైలం మండల తహశీల్దార్ రాజేంద్రసింగ్,శ్రీశైలం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ దివాకర్‌రెడ్డి, జిల్లా యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సేవలో సత్యాత్మతీర్థస్వామి



**తిరుమల, డిసెంబరు 21 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉత్తరాధి మఠం మఠాధిపతి సత్యాత్మతీర్థ శ్రీపదాంగళవరు శిష్యులతో కలసి దర్శించుకున్నారు.

ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఓ ఎం. రమేష్ బాబు, అర్చకులు స్వాగతం పలికారు.

ఆలయంలో ధ్వజస్తంభం మొక్కిన స్వామి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీకాళహస్తిలో తాంత్రికుడు దారుణ హత్య



హత్యకు గురైన చంద్రాచ్చారి (ఫైల్)

**శ్రీకాళహస్తి,డిసెంబరు 21 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి సమీపంలోని శ్రీకాళహస్తి పిచ్చాటూరుమార్గంలోని ఉపాధ్యాయ నగర్‌లో తాంత్రిక పూజలు, వశీకరణ, సంతానానికి తాయత్తులు వేస్తూ జీవనం గడుపుతున్న చంద్రగిరి.చంద్రాచ్చారి (56)బుధవారం పట్టపగలే దారుణ హత్యకు గురయ్యాడు. సంఘటన జరిగిన వెంటనే పోలీసులు 100, అంబులెన్స్ 108కు ఫోన్ రావటంతో సంఘటనా స్థలానికి 2 టౌన్ పోలీసు స్టేషన్‌కు చెందిన సిఐ భాస్కర్ నాయక్ చేరుకొని డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు. డాగ్ స్క్వాడ్ గుర్తించిన మేరకు ఓ అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకున్నారు. విచారణ జరుపుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. బతుకు జీవనం కోసం చంద్రాచ్చారి ఓ వృత్తిని ఎంపిక చేసుకున్నారు. చంద్రాచ్చారికి భార్య నిర్మల(45), కుమార్తెలీలావతి, కుమారుడు రుద్రలు ఉన్నారు.భార్య నిర్మల కుమార్తె లీలావతి రాజీవ్ నగర్‌లో నివాసముంటున్నారు. రుద్ర కైలాసగిరిలో నివాసముంటున్నారు. అయితే బతుకు జీవనానికి చంద్రాచ్చారి ఉపాధ్యాయ నగర్‌లోని ఓ ప్లాట్‌లో రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని తాంత్రిక పూజలు జరిపే వారు.

**సంతానం కోసం నాయుడుపేట వాసులతో గొడవ:** తాంత్రిక పూజలు చేసే చంద్రాచ్చారి శ్రీకాళహస్తికి సమీపంలోని నాయుడుపేట పాపిరెడ్డి పల్లి గ్రామంలో నివాసముంటున్న వ్యక్తికి మూడేళ్ళ క్రితం సంతానం కల్గిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో మూడేళ్లుగా సంతానం కల్గలేదు. ఈ నేపథ్యంలో ఇద్దరుమధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం వారి నుంచి భారీ ఎత్తున సొమ్ములు తీసుకున్నట్లు సమాచారం. దాంతో పోలీసులు ఈ నేపథ్యంలో విచారణ జరుపుతున్నారు. అయితే ఇక్కడ మరో కథనం కూడా వినబడుతుంది. ప్రస్తుతం హత్యకు గురైన చంద్రాచ్చారి ఇక్కడ విచ్చల విడి ప్రభుత్వ భూముల వ్యాపారం సాగిస్తున్న విఆర్ఓకు బినామి అని రాజీవ్‌నగర్ పరిసరాల్లో ఏ ప్రభుత్వ భూమి అమ్మకాల లావాదేవిలు జరగాలన్నా చంద్రాచ్చారి మధ్యవర్తిగా వ్యవహారించే వారని కూడా తెలిసింది.

**డాగ్ స్క్వాడ్ రాక:** శ్రీకాళహస్తి ఉపాధ్యాయ నగర్‌లో జరిగిన తాంత్రికుని హత్యకు సంబంధించి సమాచారం అందిన వెంటనే టూటౌన్ సిఐ భాస్కర్ నాయక్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. డాగ్‌స్క్వాడ్‌ను రప్పించారు.పోలీసుల శునకం హత్యా సంఘటన స్థలం నుంచి శ్రీకాళహస్తి పిచ్చాటూరు మార్గంలోని ఓ ప్రైవేటు పాఠశాల వద్ద ఆగింది. అక్కడ ఓ గుర్తుతెలియని వ్యక్తి వద్ద ఆగింది. ఆతన్ని పోలీసులు అదుపు తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.ఈ సంఘటనకు సంబంధించి టూటౌన్ సిఐ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసామని,నిందితుల కోసం విచారణ జరుపుతున్నామని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

# ప్రజా సంక్షేమవారధి జగన్మోహన్ రెడ్డి

## ఎఎన్‌యు విసి ఆచార్య పట్టేటి రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి వారధిగా ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి నిలుస్తారని ఎఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. సామాజిక న్యాయం, సమ్మిళిత వృద్ధికి సరైన నిర్వచనంను జగన్ చూపారన్నారు. పాలనలో, సంక్షేమంలో, అభి వృద్ధిలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉన్నారన్నారు. బుధవారం సిఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వీసి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మార్క్స్, మహాత్మా జ్యోతి రావు పూలే, డా॥బి.ఆర్. అంబేద్కర్‌లు కలలుగన్న బడుగుల సంక్షేమం, ఇంగ్లీష్ విద్య, ప్రజాస్వా మ్యంలో సామాజిక న్యాయాలను జగన్మోహన్ రెడ్డి పాటిస్తున్నారని పోల్చారు. సమాజసంక్షేమం కోసం సామాజిక పరివర్తన దిశగా అడుగులు వేస్తున్న వారిలో జగన్ ముందువరుసలో ఉంటారన్నారు. పాలనలో ప్రత్యేక వ్యూహం ఆయన సొంతం అని గుర్తుచేశారు. రాష్ట్రం అభివృద్ధి కేవలం ఏ ఒక్క రంగానిదో, ఏ ఒక్క వర్గానిదో కాదని అన్ని రంగాలు, అన్ని వర్గాలు వృద్ధి సాధించిన ప్పుడే రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధ్య మని నమ్మి ఆదిశగా పాలనను అందిస్తున్నా రని కొని యాడారు. ముఖ్యంగా నిజమైన అభివృద్ధి విద్య ద్వారా సాధ్యమనినమ్మి ఆ బాటలో అనేక సంస్క రణలు తీసుకువచ్చారన్నారు. ఈక్రమంలో వచ్చిన ఒడిదుడుకులను అధిగమించిన జగన్ తన మార్కుపాలనను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి తదనుగుణంగా విద్యార్థులను గ్లోబల్ స్టూడెంట్స్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.ఎంతో ఉదాత్త హృదయంగల సిఎంగా జగన్ నిలుస్తున్నారని ఆయన సహకారంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీని అత్యున్నత విలువలు గల విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు నిరం తరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada-520002 (A.P.)
E PROCUREMENT TENDER NOTICE
TENDER CUM- REVERSE AUCTIONING OR REVERSE TENDERING
NIT No. 05/2022/ MAU61-USI0HB(OTH)/69/2022-HB Dt. 21.12.2022
Name of Work: "Providing Technical Services for the Interim Government Complex, AP Secretariat, Velagapudi for 24 Months - Tender- cum- Reverse Auctioning or Reverse Tendering."- ECV- Rs.1,07,13,740/-
The bid can be downloaded on AP e-procurement portal from 22.12.2022 to 05.01.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 05.01.2023 up to 15.00 Hrs, Technical bid opening 05.01.2023 @16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)
E PROCUREMENT TENDER NOTICE
NIT No. 13/MAU61-USI0TT(RCW)/7/2022-TT/ IFR2 20.12.2022
Name of Work : "Repairs to roads leading to Hon'ble High Court of A.P, from Yerrabalem in Amaravathi capital region Guntur District"- ECVRs.2,10,700/-
The bid can be downloaded on AP e-procurement portal from 23.12.2022 to 09.01.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid is 09.01.2023 up to 15.00 Hrs. Technical bid opening 09.01.2023@16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

వార్త

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

-విల్ రోగర్స్

# పెరుగుతున్న హింసాప్రవృత్తి!


చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులురావాలి. సభ్యతా సంస్కారం మరింత పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచి ఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.ప్రధానంగా మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలు, సభ్యసమాజం తల వంచుకునేలా చేస్తున్నాయి. పట్టపగలు కూడా హత్యలు చేయడానికి వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్‌లో ఒక కార్పొరేట్ ఆఫీసులో దూరిన దుండగులు ఒక యువకున్ని కత్తులతో దారుణంగా పొడిచిపారిపోయారు. రక్తపు మడుగులో ఉన్న ఆ యువకున్ని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. అలాగే ఆ మరుసటిరోజు వనస్థలీపురంలో ఏదో చిన్నకారణంగా ఒక వ్యక్తిని మాటు వేసి హత్యచేశారు. మొన్న మంచిర్యాలో వ్యక్తిగత కారణాలతో ఏకంగా ఆరుగురిని సజీవదహనం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపురం గ్రామపంచాయతీపరిధిలోని గుడిపల్లిలో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. మృతుల్లో నాలుగేళ్ల బాలిక, పదమూడు నెలల శిశువు కూడా ఉంది. గుర్తుపట్టలేని విధంగా మాంసం ముద్దలుగా మారిపోయారు. మంటలు తమను చుట్టుముట్టేలోపు ఇంట్లోని వారంతా బయటపడేందుకు సింహద్వారం వైపు పరుగులు తీసినా బయటి నుంచి తలుపులు బిగించి ఉండడంతో అగ్నికీలలో చిక్కుకుపోయారు. పోలీసులు ఈ దారుణానికి కారణమైన వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇదేకాదు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయి.ఏమిటిది? ఈ దారుణాలను నిరోధించలేమా? ఇవి నిరాటంకంగా జరగాల్సిందేనా? ఇంకెంతమంది బలికావాలి? తదితర ప్రశ్నలకు జవాబులేకుండా పోతుంది.మనుషుల ప్రాణాలకు విలువ లేకుండాపోతున్నది. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో ప్రవర్తిస్తూ గడ్డిపరకలను పొలం నుంచి పీకివేసినట్లుగా అత్యంత కిరాతకంగా మట్టుపెడుతున్నారు. చివరకు చిన్న చిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను,కాలుకుకాలు అనే ఆటవీకన్యాయాన్ని అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. ఈ నేరాలు పెరగడానికి కారణం, కారకులను అన్వేషిస్తే ముందుగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది అధికార యంత్రాంగాన్నే. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్న మాట కాదనలేని నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో అధికారయంత్రాంగం విఫలమవుతున్నది. ఈ మద్యం విషయంలో పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావించి, ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వమే తాగండి ప్రభుత్వ ఆదాయానికి తోడ్పడండన్నట్లుగా వ్యవహరిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో యువతిని కిడ్నాప్ చేసిన సంఘటనలో కూడా మద్యంమత్తు కీలకపాత్ర పోషించిందని పోలీసు వర్గాలు అంగీకరిస్తున్నాయి.దాదాపు ముప్పై, నలభైమంది యువకులను ఒకదగ్గర చేర్చి వారిని మద్యం మత్తులో ముంచి ఈ కిడ్నాప్‌కు ఉసిగొల్పినట్లు నిందితులు కూడా పోలీసు దర్యాప్తులో చెబుతున్నారు. ఇక ఆ విషయాలు అలా వదిలిపెడితే చట్టాల్లో ఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. తిరుగులేని సాక్ష్యాలు సేకరించి రుజువులతో న్యాయస్థానాల ముందు నేరస్తులను నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారు. ఫలితంగా అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ఇటీవల కొంతమేరకు ఈ శిక్షల శాతం పెరిగినా ప్రధాన కేసుల్లో సఫలం కాలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇందుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. విచారణలో జరుగుతున్న జాప్యం ఒక కారణంకాగా అవినీతి, ఆశ్రితపక్షపాతం వీటన్నింటిని మించి రాజకీయజోక్యం కూడా ఇంకోకారణంగా చెప్పొచ్చు. గతంలో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడలో జరిగిన ఆయేషా కేసునే తీసుకుందాం. హాస్టల్‌లోనే మానభంగం చేసి హత్యచేశారు. అప్పుడు అది పోలీసుశాఖకు సవాల్‌గా పరిణమించింది. దీంట్లో పెద్దల హస్తం ఉందని కూడా ఆరోపణలు వచ్చాయి.ఈ కేసులో నిందితుడైన వ్యక్తిని నిర్దోషిగా కోర్టు ప్రకటించింది. దీంట్లో అసలు దోషి ఎవరో ఇప్పటికీ వెలుగుచూడలేదంటే ఏమనుకోవాలి? మళ్లీ న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. కేంద్ర దర్యాప్తు సంస్థ పరిధిలోకి వెళ్లింది. ఇలా ఎందరో రక్తాన్ని పంచిపెంచిన బిడ్డలు అర్థరహిత ఉన్మాదానికి బలైతే ఆ తల్లుల గర్భశోకాన్ని తీర్చేదెవరు? ఏమిచ్చి తీర్చగలరు? ఇలా ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయో చెప్పలేం. పోలీసుల దృష్టికిరాని, వెలుగుచూడని కేసులు ఎన్నో ఉన్నాయి. ఇది ఆందోళనకరమైన పరిణామం. చిన్నచిన్న కారణాలతో హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా శాంతిభద్రతలు కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి.చట్టం నుంచి తప్పించుకోలేని ఏళ్లతరబడి జైళ్లల్లో మగ్గాలనే భయం ఉండాలి.ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. ఆర్థిక, రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాన్ని అయినా తప్పించుకోగలమనే నమ్మకం పెరిగిపోతున్నది. ఇది సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు.

మాట్లాడటం సగటు మనిషి పని అయితే, పరిశీలించడం మేధావి కార్యం.



బెంజమిన్ డిజ్రాయిల్

మనిషి ఘనత పడిపోకపోవడంలో గాక, పతనమైన ప్రతిసారి మరల లేవడంలో ఉన్నది.



ఆలివర్ గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## సమన్యాయం వర్తించాలి

**ఇటీవల** ఇప్పటంగ్రామ రైతులు న్యాయస్థానానికి తప్పు సమాచారం ఇచ్చిన అంశంలో వారికి భారీ జరిమానా విధించారు. ఇందులో తప్పు పట్టవలసింది లేదు. అయితే బాధ్యతగల అధికారులే న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇవ్వడం, న్యాయ స్థానం తీర్పులను అమలు చేయకపోవడం, మరల బాధితులే కోర్టును ఆశ్రయిస్తున్న కేసులు లెక్కకు మించి వస్తున్నాయి.అలాగే పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి తప్పుడు సెక్షన్లతో పదేపదే కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేయడం,అలాగే వేధింపులకు గురైన వారు న్యాయ స్థానాలను ఆశ్రయిస్తున్నారు.ఈ విధమైన తప్పుడు కేసులతో ఎంతో విలువైన కోర్టుల సమయం, ప్రజాధనంవృధా అవుతుంది. ఇలాంటి సందర్భాల్లోకూడా న్యాయస్థానం భారీజరిమానావిధించి చట్టం ముందుఅందరూ సమానమే అనేభావన కలిగించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగరపాలక సంస్థలు స్మశానాల్లో శవం దహనానికి మూడు నుండి ఐదు వేలదాకా పేద,గొప్ప అన్న బేధం లేకుండా అధికారికంగా వసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తంఅవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడంఆందోళనకరం. పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి. ప్రజల నుండి భారీగా వసూలు చేసే పన్నులను ఈ ఉచిత సేవలకు వినియోగించాల్సి ఉంది. అయితే కొవిడ్ ప్రాంతంలో కొన్ని స్థానిక సంస్థలు శవ దహన సంస్కారాలకు వెయ్యి నుండి పదిహేను వందల వరకు వసూలు చేయడం ప్రారంభించాయి.అదిక్రమక్రమంగా పెరిగిఇప్పుడు అయిదువేలకు చేరింది. అప్పుల ఊబి నుండి తప్పించుకోవడం కోసం ఇటువంటి అనైతిక విధానాలు అవలంబించడం శోచనీయం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మత్తులో యువత

గంజాయి మత్తు యువత జీవితాలను నాశనం చేస్తుంది. మొదటఫ్యాషన్‌గా ప్రారంభించి చివరికి బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం గంజాయి లభ్యత విపరీతంగా పెరిగింది. దీంతో గంజాయి తాగే యువత సమూహాలుగా ఏర్పడిసామాన్యులపైదాడులకుతెగబడుతున్నారు.గంజాయినిరోధక ప్రత్యేక పోలీసు ఫోర్స్‌ని ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపాలి.

-సాలీన రామారావు, శ్రీకాకుళంజిల్లా

## అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారుచెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు.వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేసేవారు గొప్పలుచెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బం గడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం, వారినుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమని తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## వారం వారం ఇసుకప్రకటనలెందుకు?

**అందుబాటులో** ఇసుక అంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనల ఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీవారిలా వారంవారం ఇసుక లభ్యతపైకోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులోఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపైనవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక,నాకేటి సిగ్గు చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

## తెలంగాణలో పరిశోధనలు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతిష్టాత్మకమైన వివిధ సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం. రాష్ట్రంలో ఉన్నవివిధ యూనివర్సిటీల నుండి పరిశోధనలు చేసిన పిహెచ్‌డి పట్టభద్రుల చేత క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలి. ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కలిగించాలి.పరిశోధకులకు గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఫెలోషిప్‌లను చాలా తగ్గించింది.కొన్నింటిని రద్దు చేసింది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలతో లాభమా! నష్టమా?

**దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.**

వెంకగారి భూమయ్య

కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉన్నప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఎన్నికలు కూడా వాయిదా వేసి జమిలి ఎన్నికలకు వెళ్లాల్సి ఉండేది. గుజరాత్‌లో విజయం సాధించిన తర్వాత పార్లమెంట్‌లో మళ్లీ జమిలి ఎన్నికల వైపు వెళ్లాలని అనుకోవడంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వచ్చే 2023 సంవత్సరంలో పది రాష్ట్రాల ఎన్నికలు ఉండగా ఆర్థిక భారం తగ్గుతుందని రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడం వెనుక ఓ రాజకీయ కుట్ర దాగి ఉందని అనుకోవచ్చా? కేంద్రంలో బిజెపి సారథ్యంలో అధికారంలో ఉండి ఎన్డీయే సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి జమిలి ఎన్నికల వైపు నడిపించే విధంగా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించేలా ప్రోత్సహించినట్టే కనిపిస్తుంది. ప్రతిపక్షం ఉన్న పార్టీలకు, ప్రాంతీయ, జాతీయ పార్టీలకు తీవ్ర నష్టం చేకూర్చే విధంగా ఈ జమిలి ఎన్నికలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి అంత ఆర్థిక భారమైనప్పుడు గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌తోపాటు ఆయా రాష్ట్రాల్లో ఉన్న ఉప ఎన్నికలను కూడా నిలిపివేస్తే ఆర్థికభారం తగ్గేదేమో మరి. 2023లో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, త్రిపుర మేఘాయల, నాగాలాండ్, మిజోరం, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. ఇలా పది రాష్ట్రాల ఎన్నికలను ముందు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలు అనడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అంటే పది రాష్ట్రాల ఎన్నికలను నిలిపివేస్తున్నారా? జమిలి ఎన్నిక అంటూనే రెండోసారి అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం కేంద్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే మరో కుట్ర కొనసాగిస్తుందని తేటతెల్లమైనట్లేనా? మరోవైపు దక్షిణాదిలో, మరో రాష్ట్రంలో అధికారం ఇచ్చినందుకే తెలంగాణలో అడుగుపెట్టాలని కాషాయ పార్టీ భావిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడీల పేరుతో ప్రతిపక్షాలను పీడిస్తూ, వేధిస్తూ ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలను కనుమరుగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందేమోనని ప్రతిపక్షాలకు అనుమానాలు వ్యక్తపరుస్తున్నాయి. 1968, 1969లో రాష్ట్ర ప్రభుత్వాలు గడువు కంటే ముందే ఎన్నికలకు వెళ్లాల్సిరావడం వల్ల జమిలి ఎన్నికలకు బ్రేక్ పడిందని



చెప్పడం, లా కమిషన్, న్యాయకమిషన్ కూడా తన 170వ నివేదికలో ఇదే విషయాన్ని పేర్కొందని కేంద్ర న్యాయమంత్రి కిరణ్ గుర్తు చేసిన విషయం తెలిసిందే. పాలనలో స్థిరత్వం కోసం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం ఇటు లా కమిషన్ పేర్కొనడం సూపర్. పరిపాలన కోసం చేసే ప్రయత్నం మంచిదే అయినప్పటికీ జమిలి ఎన్నికలు జరిగినప్పుడు సరైన మెజార్టీ వచ్చి రాకపోయినప్పటికీ మళ్లీ మధ్యంతర ఎన్నికలకు వెళ్లాల్సిందే కదా? లోక్‌సభ ఎన్నికలకు ఒకేసారి వెళ్లినప్పటికీ ఆయా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు జమిలి ఎన్నికలకు వెళ్లడం అసాధ్యమే. కొత్తగా జాతీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్న సమయంలో జమిలి ఎన్నికల పేరు ఎత్తడం ఆయా జాతీయ పార్టీలుగా ఎదుగుతున్న కొన్ని పార్టీల పరిస్థితి, ప్రాంతీయ పార్టీల పరిస్థితులు తలకిందులు అయిందని చెప్పుకోవచ్చు. అయితే ఈ జమిలి ఎన్నికల వల్ల నష్టపోయేది ప్రాంతీయ పార్టీలే అని ఖరాకండిగా చెప్పవచ్చు. రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత కాషాయ పార్టీ దూకుడు మీద ఉన్న కోణంలోనే జాతీయస్థాయిలో ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ జమిలి ఎన్నికలు పెట్టి మరోసారి ఆయా రాష్ట్రాలలో సత్తా చటాలని, కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలనే ఆలోచనతో మోడీ ప్రభుత్వం ఉందనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితుల్లో జాతీయ పార్టీలు, రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడాల్సిందే. మేధావులు రాజకీయ విశ్లేషకులు ఆలోచన ఎలా ఉందనేది చూస్తే 29 రాష్ట్రాల్లో జమిలి ఎన్నికలు జరిగితే హంగ్ ఏర్పడితే మళ్లీ ఎన్నికలు నిర్వహించరా? అని ప్రశ్నిస్తారేమో. దేశవ్యాప్తంగా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆర్థికభారం కంటే జమిలి ఎన్నికలకు ఉన్న ఇబ్బందులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. జమిలి ఎన్నికలతో వచ్చే కష్టాలను చూస్తే ఆర్థిక భారం అంతా ఇబ్బందేమీ కాదు అన్నది స్పష్టంగా కనిపిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు వాయిదా ప్రకారంగా నిర్వహిస్తున్న ఎన్నికల సంఘాలు ఒకేసారి దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించాలంటే దానికి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటుందో గుర్తుంచుకోవాల్సిందే. జమిలి ఎన్నికలతో పూర్తిగా తుడుచుకు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మరింత భంగపాటు తప్పదు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరోసారి జమిలి ఎన్నికలపై విశ్లేషణ చేసుకుంటే బాగుంటుందేమో అని పలువురు రాజకీయ మేధావులు, రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. జమిలి ఎన్నికలవైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? పది రాష్ట్రాల ఎన్నికలను 2023లో నిర్వహిస్తుందా అనేది వేచి చూడాల్సిందే. ●

# వామపక్షాలు విలీనమైతేనే భవిష్యత్తు

తిరుమలశెట్టి సాంబశివరావు

మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పిమ్మట నష్టాలొచ్చే ప్రభుత్వరంగ సంస్థలతో మొదలు పెట్టి ఇప్పుడు లాభాలార్జించే సంస్థలనూ, ప్రభుత్వ భూములు, గనుల వంటి ప్రకృతి సంపదని చౌకగా ఆశ్రిత పెట్టుబడిదార్లకి కట్టబెట్టుతున్నాయి. ఫలితంగా ఆర్థిక అక్రమలు, అసమానతలు తీవ్రంగా పెరిగి అక్రమ కుబేరులే గాక కుచేలుర సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు, జీవన వ్యయం పెరిగిపోతూ సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు. నేడు లాటిన్ అమెరికా దేశాల్లోనేగాక అభివృద్ధి చెందిన ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కూడా వామపక్షాలు బలపడుతుంటే అత్యధిక పేదల జనాభాగల మనదేశంలో పేదల కోసం పోరాడే ఆ పార్టీలు బలహీనపడడం విచిత్రం విచారకరం. అందుకు కారణాలు, పార్టీలో ఏర్పడిన చీలికలేగాక, దేశంలో పెరుగుతున్న విలాస సంస్కృతి. ఎన్నికలవేళ వామపక్షాలు వేర్వేరు పార్టీలతో పొత్తులు పెట్టుకొని కొద్దిస్థానాల్లో మాత్రమే విడివిడిగా పోటీచేస్తుంటే అధికారంలోకి వచ్చే పార్టీకాదని ప్రజలు పట్టించుకోవడం లేదు. ఆ పార్టీల అభిమానులు, అభ్యుదయవాదులెందరో ఇతర పార్టీలకి ఓట్లు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాజకీయపార్టీల్లో నేతల మధ్య ఎన్నో అభిప్రాయబేధాలు ఉంటాయి. వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటారు. అలానే అధికార కాంక్షలేని వామపక్ష నేతలు తక్షణమే బేషరతుగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ అనే స్వదేశీపేరుతో ఏకమైతే పార్టీ సంఖ్యాబలం, పోరాట బలం కూడా ఆ క్షణమే రెట్టింపు అవుతుంది. ఆ పిమ్మట అభిప్రాయ భేదాలను, విధానాలు, పార్టీ పదవుల వంటి సమస్యలను అంతర్గత చర్చలతో ఓటింగు లోను పరిష్కరించుకోవచ్చు. ఆ పిమ్మట క్రమంగా ఇతర పార్టీల్లోకి వెళ్లినవారు, తటస్థులు కూడా పార్టీలో చేరే అవకాశం




ఉంటుంది. వామపక్షాలు సంఘటితంగా ఉండే ఉద్యోగ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యతనిస్తాయి గాని బాధ్యతలు, సామాజిక న్యాయం గురించి కూడా ఆలోచించరనే అపవాదు ఉన్నది. కనుక మొదట పేదల, పేద నిరుద్యోగుల, రైతుల పక్షాన గట్టిగా పోరాడాలి. నేడు మన ప్రభుత్వాలు నిధుల కొరతపేరుతో పదవీ విరమణ వయస్సు పెంచుతూ అసంఘటిత రంగంలోని లక్షలాది మంది పేద యువత పొట్ట కొడుతున్నాయి. కనుక గతంలో వలె 58 సంవత్సరాల రిటైర్మెంట్ కోసం ఉద్యమిస్తే వారి బతుకులు బాగుపడతాయి. వారిది జీవన్మరణ సమస్య. పౌరులుగా వారికీ జీవించే హక్కు ఉంది. ఇక పాతిక ముప్పై ఏళ్లు ఉద్యోగం చేసి జీవితంలో స్థిరపడి రిటైర్మెంట్ కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులెందరో ఉన్నారు. కొద్దిమంది ఉద్యోగులెవరైనా ఆర్థిక ఇబ్బందులుండి పొడిగింపు కోరితే ప్రభుత్వం అంగీకరించవచ్చు. ఉభయ తారకమైన ఈ నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యమే. ఇక ఉమ్మడి పౌరస్మృతి, ట్రిపుల్ తలాక్ వంటి విషయాల్లో మహిళలకు సమన్యాయమని, హిజాబ్ విషయంలో దేశభక్తి నినాదంతో, పౌరులంతా ఒక్కటే అంటూ పరిశ్రమల్లో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరికీ ఒకే యూనిఫాం ఉన్న విధంగా విద్యాసంస్థల్లో కూడా ఉండాలని లౌక్యంగా బిజెపి అత్యధిక శాతం హిందువులను ఆకర్షిస్తుంటే ఆ విషయంలో బిజెపిని మైనార్టీలంతా గుడ్డిగా వ్యతిరేకించడం లేదని, గత ఎన్నికలు కూడా తెలుపుతున్నాయి. వామపక్షాలు లౌకికవాదమే కాదు లౌక్యంగా కూడా వ్యవహరించాలి. ఇక తమకి అధికారం ఇస్తే కేరళలో వలె విద్య, వైద్యం, చౌకగా అందించడం, మద్యపానం నిషేధిస్తామంటే మహిళలను బాగా ఆకట్టుకుంటుంది. చివరిగా మావోయిస్టులు కూడా పునరాలోచన చేయాలి. సాయుధ పోరాటాల్లో మరణించేది సమాజ శ్రేయస్సు కోరే విప్లవ కారులు, ప్రజల రక్షణ కోసం నియమితులైన సామాన్య పోలీసులేగాని అసాంఘిక శక్తులు కాదు. కనుక వారు కూడా జనస్రవంతిలోకి వచ్చి వామపక్షాలతో కలిస్తే, ప్రజలను చైతన్యపరుస్తూ వారి మద్దతుతో ప్రజాప్రతినిధులై పేద ప్రజలకు సేవచేసే అవకాశం కూడా పొందవచ్చు. ●

# సమాజాభివృద్ధికి గణితమూ సాధనమే



తండ సదానందం

సమాజంలో ఏ స్థాయికి చెందిన వ్యక్తికైనా, ఏ వృత్తికైనా, ఉద్యోగానికైనా, గణితజ్ఞానం అవసరం. ప్రతిరోజు పనికి వెళ్లే శ్రమజీవికి రావాల్సిన కూలీ లెక్కించడం నుండి, దేశ బడ్జెట్ తయారు చేసే ఆర్థిక మంత్రి వరకు గణిత ప్రయోజనం ఎంతో ఉంటుంది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతిక్షణం గణితాన్ని ఏదో ఒక సందర్భంలో ఉపయోగిస్తాం. గణితం మానవ జీవితంలో అవినాభావ సంబంధాన్ని కలిగి ఉంటుంది. మానవజాతి పుట్టినప్పటి నుండి మనిషి అభివృద్ధి చెందుతూ ఉంటే మానవ నాగరికత అభివృద్ధి జరుగుతుంది. తద్వారా గణితం కూడా అభివృద్ధిచెందుతూ ఉంది. గణితం మానవ నిర్మితం. అందుకే మానవ నాగరికతకు గణితం అద్దంలాంటింది అని అంటారు. గణితం ఆధునిక నాగరికతకు ప్రముఖ కేంద్రంగా మారి శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. శాస్త్రజ్ఞులు, ఇంజినీర్లు శాస్త్ర సాంకేతిక అంశాలను గణిత పునాదులపైనే నిర్మిస్తారు. అందుకే గణితం సకల శాస్త్రాలకు రాణీ, సేవకురాలుగా పిలుస్తారు. మానవజీవితానికి ఒక క్రమపద్ధతి అవసరం. అటువంటి లక్షణాన్ని గణిత అధ్యయనం ద్వారా పొందుతాం. ప్రతి వ్యక్తి తన ఆదాయ వ్యయాలను బేరీజు వేయడానికి, ప్రణాళిక తయారు చేసుకొని దాని ప్రకారం నడుచుకుంటేనే ఆ వ్యక్తి పురోగతిని అందుకునే అవకాశం ఉంటుంది. అలాగే దేశ అభివృద్ధికి ప్రణాళికలు అవసరం. ఆ ప్రణాళిక తయారు చేయాలంటే గణిత జ్ఞానం అవసరం. కనుక దేశాభివృద్ధి ప్రజల గణితజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుంది అనేది అక్షరసత్యం. అందుకే నెపోలియన్ 'దేశాభివృద్ధి సాధించగల గణితం మరువరానిది అన్నారు'. మనిషి శిశువుగా ఈ ప్రపంచంలో అడుగుపెట్టింది మొదలు చనిపోయే వరకు ప్రతిక్షణం, ప్రతి సంఘటనలో ఏదో ఒకవిధంగా గణితాన్ని వాడతారు. అందుకే ఒక దశలో గణితం లేని జీవితాన్ని ఊహించుకోలేం. అసలు గణితం లేకుండా ఒక్కక్షణంకూడా ముందుకు అడుగువేయలేమంటే అతిశయోక్తికాదు. గణితం అంతగా మానవ జీవితంలో పెనవేసుకుపోయింది. మనిషి నిద్ర లేచింది మొదలు రాత్రినిద్రపోయే వరకు ప్రతిసందర్భంలో గణితం ఉపయోగం ఉంటుంది. ఉదయం నిద్ర లేస్తూనే టైం ఎంతఅయిందని చూస్తాం.ఏరోజు ఏం పనిచేయాలి? ఏ పనికి ఎంత సమయం కేటాయించాలి? ఆరోజు సమయాన్ని ఏ అంశాలపై ఎలా కేటాయించాలో అనేది కాలమానంపై ఆధార పడి ఉంటుంది. గృహిణి వంట చేయడానికి ముందు ఏ వస్తువు ఎంత పరిమాణం ఉపయోగించాలనేది కుటుంబ సభ్యుల సంఖ్య కు అనుగుణంగా తయారు చేయడంలో గణిత జ్ఞానాన్ని ఉపయోగిస్తారు. వివిధ వృత్తులు నిర్వహించే వడ్రంగి, శిల్ప, కుమ్మరి, కమ్మరి, కంసాలి భవనాలు కట్టే మేస్త్రీ తాము చేసే పనులలో గణిత భావనలు ఉపయోగించడం జరుగుతుంది. వివిధ వ్యాపారాలు చేసే వారు ప్రతిరోజూ పెట్టుబడి, లాభాలను లెక్కించుకుంటారు. విద్యార్థులు వారు చదవడానికి కాలనిర్ణయ పట్టిక తయారు చేసుకోవడానికి వారు ఆడే ఆటలు అన్ని గణితపరమైన ప్రక్రియల పైనే ఆధారపడి ఉంటాయి. ఇలా నిత్యజీవితంలో వ్యక్తులందరూ సాధారణ కార్యకలాపాలలోనే కాకుండా వారి వారి వృత్తులలో కూడా గణితాన్ని ఉపయోగిస్తారు. గణిత శాస్త్ర అభివృద్ధిలో భార తీయ గణిత శాస్త్రవేత్తల కృషి అమోఘం. ప్రాచీన గణిత శాస్త్రజ్ఞులు అయిన ఆర్యభట్ట, భాస్కరాచార్య, బ్రహ్మగుప్త, వరాహమిహి రుడు




లాంటి వారు ఎన్నో కీలక భావనలను అభివృద్ధిపరిచారు. కొంతకాలం గణిత అభివృద్ధిలో చలనం లేకుండా స్తబ్దంగా ఉన్నది. 20వ శతాబ్దంలో భారతీయ గణిత పతాకాన్ని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్. మహా మేధావులు కూడా సాధించలేని సమస్యలను సులభంగా ఎలాంటి పుస్తకాల సాయం లేకుండా సాధించి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకున్న భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. ఈ అపార గణిత మేధావి పుట్టినరోజైన డిసెంబరు 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. రామానుజన్ 125వ జయంతి సందర్భంగా మద్రాస్ విశ్వవిద్యాలయం లో 26 ఫిబ్రవరి 2012న మాజీ ప్రధామంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రతియేటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవం నిర్వహించాలని ప్రకటించారు. అలాగే 2012నవ సంవత్సరాన్ని జాతీయ గణిత సంవత్సరంగా కూడా ప్రకటించారు. రామానుజన్ 1887 డిసెంబర్ 22న తమిళనాడులోని ఈరోడ్ అనే గ్రామంలో ఒక పెద్ద వైష్ణవ కుటుంబంలో శ్రీనివాస అయ్యంగార్, కోమల మ్మల్ దంపతులకు జన్మించారు. ఇతను బాల్యం నుండే గణితం అంటే అభిరుచిని కనబరుస్తూ తన ఉపాధ్యాయులను ఆశ్చర్యచకి తులను చేసేవారు. రామానుజన్ గణితం అంటేనే ఆసక్తి. మిగిలిన పాఠ్యవిషయాల పట్ల అశ్రద్ధ చేయడం వల్ల ఇంటర్మీడియేట్ పరీక్ష ఉత్తీర్ణుడు కాలేదు. కానీ గణితం పట్ల ఆయనకు గల పరిశోధన శక్తి అమోఘం. మద్రాస్ పోర్ట్‌ట్రస్ట్‌లో గుమాస్తాగా పనిచేశారు. అయినప్పటికీ గణితంలో అభిరుచి తగ్గలేదు. ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ పత్రిలో అనేకమైన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. వాటిలో బెర్నౌలీ సంఖ్య లక్షణాలు అనేవ్యాసం చాలా కొనియాడదగినది. అటు తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం తన గణిత పరిశోధనలకు అవకాశం ఇచ్చి నెలకు 75 రూపాయల ఉపకార వేతనం మంజూరు చేసింది. ఆయన కనుగొన్న 120 పరిశోధన ఫలితాలను 1913లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్డీకి పంపించగా ఆయన రామానుజన్‌ను ఇంగ్లాండ్‌కు ఆహ్వానించారు. అక్కడ గణిత పరిశోధనలు గావించి ప్రపంచ పత్రికలలో అతని వ్యాసాలు ప్రచురించబడి పిన్న వయసులోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించారు. ఇతని పరిశోధనలన్నీ సంఖ్య వాదానికి చెందినవి. పాఠశాల ప్రాయంలో ఒక ఉపాధ్యాయుడు ఏ సంఖ్య అయినా అదే సంఖ్యతో భాగిస్తే ఒకటి వస్తుందని సార్వత్రికరించగా రామానుజన్ లేచి ఆ ఉపాధ్యాయున్నీ సున్నాని సున్నాతో భాగిస్తే ఒకటి వస్తుందా అని ప్రశ్నించాడు. పన్నెండేళ్ల వయసుకే అసాధారణ బాలునిగా గుర్తింపు పొందిన రామానుజన్ ఆయిలర్ సూత్రాలు త్రికోణమితికి సంబంధించినవి స్వయంగా సాధించారు. మ్యాజిక్ స్క్వేర్స్ థియరీ ఆఫ్ నెంబర్స్, చివరి దశలోరాసిన మాక్-టీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధమైనవి. ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ, ఫెలో ఆఫ్ ది ట్రినిటీ కాలేజ్ గౌరవం పొందిన మొదటి భారతీయుడుగా రామానుజన్ చరిత్ర సాధించాడు. నిరంతర శ్రమ, సరిపడని శీతోష్ణస్థితి, ఆహారపు అలవాట్లు రామానుజన్ మేధస్సును చెదరగొట్టకపోయినా శరీరాన్ని క్షయవ్యాధికి గురి చేశాయి. ఇంగ్లాండులో ఉన్నంతకాలం క్షయ వ్యాధి తీవ్రం అయ్యే సరికి 1919మార్చిలో ఇండియా తిరిగివచ్చాడు. అభిమానుల ఎన్ని విధాలుగా వైద్యం వసతి కల్పించినచో ప్రయోజనం లేకపోయింది. అతను 1920 ఏప్రిల్ 26న మరణించారు. అతని జీవిత కాలం 32 సంవత్సరాల నాలుగు నెలల నాలుగు రోజులు మాత్రమే. రామానుజన్ జీవితం ఓ మహానది లాంటిది అంటారు. ఎలాగైతే నది ప్రవహించిన అంతమేర పరిసరాలన్నీ సస్యశ్యామలం ఎలా చేస్తుందో అలాగే రామానుజన్ వేసిన ప్రతి అడుగు గణితశాస్త్రాన్ని ప్రకాశవంతం చేసింది. ఇటువంటి మహనీయుని గురించి నిరంతరం స్మరించుకుని స్ఫూర్తిగా తీసుకొని గణిత అభివృద్ధికి కృషిచేయాల్సిన అవసరం ఉన్నది. ప్రభుత్వాలు గణిత అభివృద్ధికి పాటుపడాలి. ప్రాథమిక విద్యలో ప్రతి పాఠశాలకు ఒక గణిత ఉపాధ్యాయుడు అవసరం. విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు, టేబుల్స్ బాగా నేర్పించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాథమిక విద్య గణితంలో ఎక్కుగా సమస్య సాధన కాకుండా కథలు, సన్నివేశాలతో కూడినవిగా ఉండటం వల్ల కథలుగా గుర్తుపెట్టుకోవడం జరుగుతుందే తప్పగణిత అభివృద్ధికి అనుకూలంగా లేవు. గణిత పరిశోధనలకు పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు విద్యార్థుల లో ఆసక్తి పెంపొందించేందుకు అధిక నిధులు కేటాయించి ప్రోత్సహించాలి. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు గణిత క్లబ్బు ఏర్పాటు చేయాలి. అప్పుడే గణిత అభివృద్ధికి దోహదపడుతుంది. ●



విజయవాడ వార్త





రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ బడిలో, ఎయిడెడ్ స్కూల్స్‌లో చదువుకుంటూ. మామూలుగా పలకల మీద అక్షరాలు దిద్దిన నిరుపేదల కుటుంబాలకు చెందిన 8వ తరగతి విద్యార్థుల చేతుల్లో డిజిటల్ ట్యాబ్‌లు ఉంచబోతున్నాం.. పిల్లలందరూ ఆ ట్యాబ్‌లు క్లాస్‌రూమ్‌లో చూపిస్తున్నపుడు, పిల్లలకు జరుగుతున్న మంచి చూసినపుడు చాలా సంతోషం అన్పించింది.

4.6 లక్షల మంది 8వ తరగతి పిల్లలు, సుమారు మరో 60 వేల మంది టీచర్లకు కూడ ట్యాబ్‌లు ఇస్తున్నాం. వీటి ఖర్చు రూ.686 కోట్లు అయితే, ఇందులో ఓలడ్ చేస్తున్న కంటెంట్ ఖరుప్చ మరో రూ.778 కోట్లు అంతే.. రూ.1400 కోట్లు విలువచేసే ట్యాబ్‌లు బైజూస్ కంటెంట్ 8వ తరగతి పిల్లల చేతుల్లో పెడుతున్నాం.

# ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం

విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి: పెత్తందారులకే ఉన్నత విద్య అనే దురా ర్మగపు పరిస్థితులు ఇక తలెత్తకూడదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.చదువు పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి అన్నారు.చదువుకుంటే పేద విద్యార్థులు పరిపూర్ణ జ్ఞానవంతులవు తారన్నారు.ప్రపంచ వ్యాప్తంగా విద్యా,సృజనాత్మక రంగాల్లో చోటు చేసుకునే పరిస్థితుల అనుగుణంగా మన విద్యార్థుల తీర్చిదిద్దాలని భావిస్తున్నా

**కొందరు పెత్తందారులు తమ పిల్లల్ని ఇంగ్లీషు మీడియంలో చదివిస్తున్నారు**

సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలి

రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ

ట్యాబ్‌ల్లో బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేసి అందిస్తున్నాం

అన్ని జిల్లాల్లోని 9,703 పాఠశాలల్లో ట్యాబ్‌ల పంపిణీ

మన్నారు.అయితే విపక్షాలు పేద విద్యార్థులు నిపుణత పరంగా ఎదగకుండా అడ్డుకుంటారన్నారు.మన ప్రభుత్వం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంతో విద్యను అందిస్తోందన్నారు.నూతన విద్యావిధానం పేద విద్యార్థులకు మంచి




రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ బడిలో , ఎయిడెడ్ స్కూల్స్‌లో చదువుకుంటూ. మామూలుగా పలకలమీద అక్షరాలు దిద్దిన నిరుపేదల కుటుంబాలకు చెందిన 8వ తరగతి విద్యార్థుల చేతుల్లో డిజిటల్ ట్యాబ్‌లు ఉంచబోతున్నాం.. పిల్లలందరూ ఆ ట్యాబ్‌లు క్లాస్‌రూమ్‌లో చూపిస్తున్నపుడు, పిల్లలకు జరుగుతున్న మంచి చూసినపుడు చాలా సంతోషం అన్పించింది.

భవిష్యత్తును ఇవ్వడానికి సహకరిస్తోందన్నారు. యడ్లపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు సీఎం జగన్ ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టామన్నారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాల న్నారు.పేద విద్యార్థులకు ఆంగ్ల విద్య, డిజిటల్ విద్య అందకూడదనే పెత్తందారీ భావజాలం చూసి బాధవేస్తోందన్నారు. మనం పాఠ్య పుస్తకాలు ఇంగ్లీషులోనే ఇవ్వడం లేదు,ఇంగ్లీషు భాష అర్థం కావడానికి తెలుగు,ఇంగ్లీష్,హిందీతో పాటు దాదాపు 8 భాషల్లో పాఠ్యాంశాలు ఉంటాయన్నారు.రూ,686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు.నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యాంశాలు చూసే వెసులుబాటు కల్పించామని సిఎం వైఎస్ జగన్ ప్రకటించారు.

వివరాలు మెయిన్‌లో

ఇవాళ నా పుట్టినరోజు గురించి మాట్లాడటం లేదు. పుట్టిన బిడ్డ గురించి ఆలోచన చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విప్లవానికి శ్రీకారం చూట్టామని సిఎం తెలిపారు. సమాజంలో ఉన్న అంతరాలు తొలగాలని, పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం చదువులు చెప్పిస్తుంటే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పెత్తందారీ భావజాలం చూస్తుంటే బాధనిపిస్తోందన్నారు. బుధవారం బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి జడ్పీ హైస్కూలులో ఏర్పాటైన కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.













బాపట్ల హెలిపాడ్‌వద్ద సిఎం జగన్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు











సంబంధిత వార్తలు, ఫోటోలు క్లిక్‌చేయండి vaartha.com

## పండుగల ఆదర్శాలు,సిద్ధాంతాలను పాటించాలి : సిపి

విజయవాడ క్రైం,డిసెంబరు 21, ప్రభాతవార్త: పండుగల ఆదర్శాలు,సిద్ధాంతాలను అందరూ పాటించాలని,యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు అందరితో కలిసి పంచుకోవడం ఆనందదాయకమని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పరిపాలనా విభాగం వారు పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన తొలుత కేక్‌ను కట్ చేశారు. అనంతరం వారందరికి రాబోయే క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో డిసిపి విశాల్ గున్ని,రూరల్ డిసిపి డి.మేరీ ప్రశాంతి,అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు,ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసరావు,సిఎస్‌డబ్ల్యు డిసిపి ఏబి టిఎస్ ఉదయరాణి,ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ఏఆర్‌ఏడిసిపి కె.శ్రీనివాసరావు,అడిషనల్ ఎస్‌పి శశికాంత్,ఏఓ రంగారావు,ఏసిపిలు,పరిపాలనా విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సిఎం జగన్ రాష్ట్రాన్ని 30ఏళ్ళు పరిపాలించాలి



ఎ కొండూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త : ఎపి స్టేట్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామం కొత్తూరు సెంటర్‌లో వైసిపి శ్రేణుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిపారు. ఈ




సందర్భంగా గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు ఎంపిటిసి మెంబర్ కోలా నాగమణి, డాక్టర్ నరసింహారావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, పిఎసిఎస్ ఛైర్మన్ గుర్రాల వెంకటరావు, చీపు సత్యనారాయణ గ్రామ వైసిపి అధ్యక్షుడు బెజవాడ నాగకృష్ణ (బాబు) తదితరులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పరిపాలనలో 30ఏళ్లు కొనసాగాలని జగన్‌కు సేవ చేయడానికి భగవంతుడు ఆయురారోగ్యాలు, ఆత్మస్థైర్యం, మనోధైర్యం కల్పించి నిండు నూరేళ్లు ఆయుష్షు ప్రసాదించాలని వీరు దీవించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్, స్వీట్లు పంపిణీ చేశారు. వైసిపి కార్యకర్తలు, మహిలలు, యువత ముస్లీం మైనార్టీ నాయకులు ఎస్‌కె సోను, షాజు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



విజయవాడ డిసెంబర్ 21 ప్రభాత వార్త : బిసి యువజన సంఘం అధ్యక్షుడు పి.సాయికిరణ్ ఆధ్వర్యంలో బీసెంట్ రోడ్డులో ఘనంగా సిఎం జగన్ 50వ పుట్టినరోజు వేడుకలు నిర్వహిం చారు. బుధవారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు స్వర్ణకార సంఘం అధికార ప్రతినిధి సాయికిరణ్ బీసెంట్‌రోడ్డులో బంగారు షాపుల వద్ద కేక్ కటింగ్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 2024లో కూడా జగన్‌మోహన్ రెడ్డి సిఎం అవ్వాలని కోరుతూ జగన్ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లే బాధ్యతగా మా వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎన్.ప్రసాద్, టి.శంకర్, ఆర్.తాతాజి, సిహెచ్ శివ, ఆర్.రామకృష్ణ, జి.చందు, బి.ఈశ్వరరావు ప్రసాద్, బిసి నాయకులు, వైఎస్సార్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపి రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో.



విజయవాడ డిసెంబర్ 21 ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం సిఎం జగన్ 50వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపి రెవెన్యూ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ విఎస్ దివాకర్ మాట్లాడుతూ అన్ని తరగతుల ఉద్యోగులకు పదోన్నతి కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రిపై అభిమానంతో నిండు నూరేళ్లు ఆరోగ్యంతో జీవించాలని జగనన్నను సొంత అన్నగా భావించి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎపి రాష్ట్ర జెఎసి కో ఛైర్మన్ ఎస్.వెంకటరమణ, గీత ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ విఎస్ గీత తదితర వార్డు గ్రామ సచివాలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎల్‌టి విద్యుత్ తీగె పడి ఒకరు మృతి



ఎ కొండూరు, డిసెంబరు 21, ప్రభాత వార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు యాదవ బజార్‌కు చెందిన మర్రి సంగయ్య (67) అనే వృద్ధుడు స్థానిక గ్రామ పంచాయతీ ఆఫీసుకు ఎదురుగా ఉన్న సిసి రోడ్డు వైపు వస్తుండగా ఎల్‌టి లైన్ తీగలు గత ఎన్నో సంవత్సరాలుగా మార్చకుండా నాణ్యత లేనివైర్లు మార్చమని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై ఆర్ అంకారావు, కంభంపాడు విద్యుత్ శాఖ ఎఇ నాగరాజు, తిరువూరు డిఇఇ పోతురాజు సిబ్బంది పరిశీలించారు. ఈ విద్యుత్ వైర్లు తెగిపడి సంగయ్య మృతికి వైర్లు తెగిపడి సంగయ్య మృతికి విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరే కారణమని మృతుడి బంధువులు ఆరోపించారు. ఈ ప్రమాద స్థలాన్ని ఎ కొండూరు ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, సర్పంచ్ పుల్లమ్మ,వైసిపి నాయకులు చిమట రామకృష్ణ (రేజా) దాసరి సతీష్, గంధం విశ్వేశ్వరరావు తదితరులు మృతదేహాన్ని సందర్శించారు. శవాన్ని విఆర్వో సమక్షంలో శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కొరకు తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రాజులపాటి అంకారావు తెలిపారు.

# ఏరియా వైద్యశాల సమగ్ర అభివృద్ధికి కృషి

**- రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు**

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో 702 మంది రక్తదానం చేశారని, రక్తదానం ప్రశంసనీయమని వారి సేవలు అభినందనీయమని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాతలను ప్రశంసించారు.



రక్తదాతలకు, కార్యక్రమ నిర్వాహకులకు, వాలంటీర్లకు ధృవీకరణ పత్రాలు అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించేందుకు కృషి చేస్తున్నానన్నారు. రక్తదానం చాలా ముఖ్యమైందని ఎంతో మందికి ప్రాణదానం చేసే కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేశారని అభినందించారు. రక్తదానం యొక్క ఆవశ్యకత యువతకు తెలియజేసి రక్తదానం చేసేలాగా ప్రోత్సహించాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిన ఘనత సిఎం జగన్ దే

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**బెల్లంకొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెచ్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకల సందర్భంగా బెల్లంకొండ మండల పరిషత్ కార్యాలయంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు ఫ్రూట్స్, జ్యూస్ అందజేశారు. అనంతరం జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. సిఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. విద్యార్థులకు సులభమైన



విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు - నేడు పథకం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యా వ్యవస్థలో ఎన్నో మార్పులు తెచ్చారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ట్యాబ్స్ ద్వారా దేశంలోనే అత్యంత నాణ్యమైన విద్య అందించే బైజూస్ యాప్‌ను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి, నాడు - నేడు వంటి ఎన్నో పథకాల ద్వారా నియోజకవర్గంలో సుమారు రూ.260 కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రభుత్వ పాటశాలల్లో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలతో గత మూడేళ్ళలో డ్రాపౌట్స్ కూడా గణనీయంగా తగ్గాయన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందన్నారు. జనహృదయ నేతగా మార్చిన జగనన్న జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. సిఎం జగన్ అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థుల భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా సిఎం జగన్ చేస్తున్న మంచి కార్యక్రమాలను మంచి మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థుల సమక్షంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు

# ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**రాజుపాలెం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం ఎంపిడిఓ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాజేశ్వరి కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టి శుభాకాంక్షలను తెలియజేశారు. ఎంపిపి రాజేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన పనులను, కార్యక్రమాలను, మంత్రి అంబటి రాంబాబు నిర్వహిస్తున్న విధి విధానాలను



మండలంలోని గడపగడపకు కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్ళి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎంతో సంతోషాన్ని వివరిస్తూ ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన అందరికీ వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు మళ్ళీ జగనన్న ప్రభుత్వమే అధికారంలోకి రావాలని తెలియజేశారు. జగనన్న పుట్టినరోజును పురస్కరించుకొని జగనన్న అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, హరి సూరమ్మ నాగేశ్వరరావు, కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పులిబండ్ల అశోక్, పాలవాయి ఆదినారాయణ, అంచుల రామాంజనేయులు, వల్లాల నాగరాజు, బత్తుల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ ఆన్స్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**పెదకూరపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పెదకూరపాడు పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముగ్గురు రాజుల దేవాలయ విచారణ గురువు ఫాదర్ పుట్టి సుందరరాజు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు బోధించారు. అనంతరం క్రీస్తు జనన



గురించి విద్యార్థులు నాటిక ప్రదర్శన చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ అగతా ప్రధానోపాధ్యాయురాలు వెళాంగిణి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలు స్వాధీనం

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి - అచ్చంపేట రైల్వేట్రాక్ సమీపంలోని పత్తి పొలంలో అక్రమంగా గంజాయి సాగు చేశారు. విషయం తెలుసుకున్న సత్తెనపల్లి ఎక్సైజ్ సి.ఐ.శ్రీధర్‌బాబు బుధవారం తమ సిబ్బందితో దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసు నమోదు చేయడంతో పాటు ఏడు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# మానవాళికి క్రీస్తు బోధనలు అనుసరణీయం

**మాచర్ల, డిసెంబరు 21 ప్రభాతవార్త:** సర్వ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చక్రదర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన




ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మహేశ్వరరెడ్డి, పాస్టర్ మోహన్, వెంకటేష్, నవీన్‌రెడ్డి, ప్రసన్న, జ్యోతి, కొండలు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**బాపట్లరూరల్,డిసెంబరు21,ప్రభాతవార్త :** ఇచ్చినమాటకు కట్టుబడి ప్రతి సంక్షేమపథకాన్ని అమలుచేస్తున్న ప్రజాబాంధువు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి పట్టణ పార్టీ అద్యక్షులు నారాలశెట్టి ప్రకాషరావు అన్నారు. జగన్ పుట్టినరోజు సందర్భంగా స్ధానిక రథం బజార్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జగన్ జన్మదినోత్సవం సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా వైసిపి పట్టణ పార్టీ అద్యక్షులు నారాలశెట్టి ప్రకాషరావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని



నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. దిగజారుతున్న రాజకీయ వ్యవస్థలకు ప్రక్షాళన చేసిన నాయకుడు జగన్ అని అన్నారు. ఎస్టీ,ఎస్సీ,బీసీ, మైనార్టీల కోసం ప్రత్యేక కార్పోరేషన్‌లు ఏర్పాటుచేసి వారికి ఆసరాగా నిలిచారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు 4లక్షల వాలంటరీ ఉద్యోగాలు, లక్ష 30వేల సెక్రటేరియట్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అమ్మ ఒడి, వైఎస్ఆర్ అరోగ్యశ్రీ,మత్స్యకారభరోసా,జగనన్న దీవేన,ఉచిత ట్యాబ్‌ల పంపిణి, రైతు భరోసా, వైఎస్ఆర్ వాహనమిత్ర, వైఎస్ఆర్ గృహకల్ప వంటి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ప్రజా నాయకుడు జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుల చేజర్ల నారాయణరెడ్డి,సయ్యద్‌ఫీర్,గోగ్రుముచ్చు పుష్పరాజ్యం,బూర్లే అనీల్,అజ్బుల్,రంగారావు, లక్ష్మిరాఘవ, మణిభూషన్,అదిలక్ష్మి,దరియాబి,బ్రహ్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా నాయకుడు సిఎం వై.ఎస్.జగన్

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**క్రోసూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ప్రజలకు మంచి చేయాలని బలమైన దృక్పథం కలిగిన ప్రజా నాయకుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ జన్మదినోత్సవాన్ని క్రోసూరు నాలుగు రోడ్ల సెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టడంతో పాటు పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం నవరత్నాలను ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి ద్వారా వ్యవస్థలను సమూలంగా మార్చి అభివృద్ధి పథంలో



నడిపిస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు విద్య కోసం రూ.270 కోట్లు ఖర్చు చేశామన్నారు. జగనన్న పాలనపై ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని, ఈ ప్రతిపక్షాలే గతంలో పేదలకు రుణమాఫీ చేశాయా అని ప్రశ్నించారు. సచివాలయాల ద్వారా లక్షల మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత జగదేనన్నారు. అనంతరం క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే శంకరరావు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థులు అవగాహన పెంచుకొని నాణ్యమైన విద్యను పొందాలన్నారు. రేపటి తరాల విద్యార్థుల బాగు కోసం జగనన్న పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే శంకరరావు బహుమతులను అందజేశ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**క్రోసూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

కృష్ణసాయి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీడ్‌యాప్‌లో డిడియు-జికెవై ప్రాజెక్ట్‌ను ప్రారంభించినట్లు సెంటర్ ఇన్‌ఛార్జి కొల్ల సందీప్ తెలిపారు. శిక్షణా కార్యాలయాన్ని సత్తెనపల్లి పట్టణంలోని కొండారెడ్డి హాస్పటల్ ఎదురుగా గల స్టేట్‌బ్యాంక్ పై ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లోని నిరుద్యోగులు ఈ శిక్షణలో పాల్గొనాలని, శిక్షణా సమయం ఆరు నెలల పాటు ఉంటుందన్నారు. ఉచిత శిక్షణ, భోజన వసతి కల్పించబడుతుందన్నారు. శిక్షణ సందర్భంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, నెట్ వర్కింగ్, ఎల్ఈడి బల్బుల మరమ్మత్తులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు : 9100552875ను సంప్రదించాలన్నారు.

# వాడవాడలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మాచర్ల, డిసెంబరు 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి వాడవాడకు వెళ్లి పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని కేక్‌ను కట్ చేశారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం, నెహ్రూనగర్, ఇలా ప్రతి వార్డుకు వెళ్లి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ప్రభుత్వ వైద్యశాలలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తండ్రి వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగించేందుకు తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. నవరత్నాల పథకంతో పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. డ్వాక్రా రుణాలు అందించి అక్కా, చెల్లెమ్మల జీవితాల్లో వెలుగులు



నింపారన్నారు. అమ్మఒడి పథకం ద్వారా ప్రతి పేద విద్యార్థి చదువుకునేందుకు శ్రమిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించి మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, శ్రీనివాసశర్మ, షేక్ అబ్దుల్ జలీల్, వేముల కల్యాణి, బూదాల మరియమ్మ, గురుబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**గురజాల, డిసెంబరు 21 ప్రభాతవార్త:** పట్టణంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ పోలు వీరారెడ్డి ఆధ్వర్యాన భారీ కేక్‌ను కట్ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధరరెడ్డి మాట్లాడుతూ తండ్రి వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడుస్తూ తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో



కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మండల కన్వీనర్ గాంధీ ఆధ్వర్యాన వేడుకలు జరిపారు. ఎస్సీ కాలనీలో కర్రా కోటేశ్వరరావు ఆధ్వర్యాన 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేశారు. 50 మంది నిరుపేదలకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ అన్నారావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ బడేజాని, మన్నెం ప్రసాద్, ఎంపీపీ కొమ్మినేని నారయణమ్మ బుజ్జి, నాసర్‌సైదా తదితరులు పాల్గొన్నారు. అలాగే గురజాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను న్యాయవాదులు ఘనంగా జరిపారు.

# కురగల్లు శివాలయంలో ప్రత్యేక పూజలు

**తాడేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగర పరిధిలోని కురగల్లు గ్రామంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగన్మోహనరెడ్డి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ శివుని వేడుకొని వైసీపీ నాయకులు కట్టెపోగు ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు.ఈ పూజా కార్యక్రమంలో తాడిపోయిన సుబ్బారావు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త : మం**గళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి మంగళగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరై ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆరే 2 పాల్గొని ప్రసంగించారు.ఎమ్మెల్సీ



మురుగుడు మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళగిరి ప్రభుత్వ వైద్యశాలలో పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏరా ్వటు చేయడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో రక్తదాన శిబిరం కన్వీనర్ పారేపల్లి మహేష్,కోక్ కన్వీనర్ మున ్నంగి వివేకానంద రెడ్డి చైర్మన్ అనిల్ చక్రవర్తి,ప్రెసిడెంట్ రామ్‌ప్రసాద్ సభ్యులు కొలికిపూడి రూపస్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యం

**--ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు**

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** చేనేత కార్మికుల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలన సాగుతుందని మాజీమంత్రి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు పేర్కొన్నారు.పట్టణంలోని మార్కెండేయ పద్మశాలియ కళ్యాణమండపంలో సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన చేనేత కార్మికులకు మగ్గాలు మరియు మగ్గాల ఉపకరణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార ్యక్రమానికి ముఖ్యఅతిధిగా శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు పాల్గొని ప్రసంగించారు.మగ్గంలేని చేనేత కార్మికుడు ఉండకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగనో ్మహనరెడ్డి చేనేత



కార్మికులను గుర్తించి వారికి మగ్గాలు అందించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.50ఏండ్లు పూర్తయిన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏడాది రూ.24వేల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.చేనేతను అభివృద్ధి పరచి వాటిని లాభాల బాట పట్టించేందుకు జిల్లాలో ఏర్పాటుచేసిన ఎనిమిది క్లస ్టర్లను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం,జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం కింద 129 వ్యక్తిగత వర్క్ షెడ్ల నిర్మాణాలు రూ.1.10కోట్లతో పనులు జరుగుతున్నట్లు తెలిపారు.మంగళగిరి పరిధిలోని 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ కలి ్గన ఫ్రేమ్ లూమ్స్,డోబీస్,షటిల్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ చేనేత కార్మికుల్లో సొంత మగ్గం లేని వారు ఉండకూడదని ప్రభుత్వం మగ్గాలు,ఉపకరణాలను అందిస్తున్నారని తెలిపారు.జిల్లాలో మంగళగిరి చేనేతకు రాష్ట్రంలోనే కాకుండా దేశం యావత్తు మంచి గుర్తింపు ఉందని తెలిపారు.సమావేశం అనంతరం 55మంది చేనేత కార్మికులకు రూ.10.15లక్షల విలువ గల మగ్గాలు,ఉపకరణాలను కలెక్టర్,ఎమె ్మల్సీ అందజేశారు.అలాగే చేనేత పెన్షన్ పొందేందుకు అర్హత కలిగిన 15మందికి పెన్షన్ సర్టిఫికేట్లను అందచేశారు.సమావేశంలో జిల్లా చేనేత,జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ,మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,వీవర్స్ సెంటర్ సూపరింటెండెంట్ ఢిల్లీ బాబు,చేనేత కార్మికులు,లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త : మం**గళగిరి తెలుగు మహిళా ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెనో ్న జరుపుకోవాలని



మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నామన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీ దేవి,కేసంనేని శ్రీఅనిత,వింజమూరి ఆశాబాల,మంచికలపూడి వైష్ణవి,ఊట్ల దుర్గా మల్లేశ్వరీ,అన్నెం కుసుమ,ఎలమంచిలి పద్మజ,దివ్వెల కనకదుర్గ,లలిత ప్రత్యూష,కాటూరి పావని,పట్టణ తెలుగుమహిళా ప్రధాన కార్యదర్శి వాసా పద్మ,అప్పలశాంతి, గుంటుపల్లి లక్ష్మీ,దాశెట్టి అరుణ,కోటేశ్వరమ్మ,తులసీ,మేరుగ మేరీ,మంగమ్మ,వెలిగోటి అన్నపూర్ణ,గడ్డిపాటి తులసీ,కోటేశ్వరీ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

**దుర్గి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం దుర్గిలో ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఏచూరి సునీతాశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా జన్మదిన కేక్‌ను కట్ చేసి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకముందు గ్రామ సర్పంచ్ చాట్ల శాంత రమేష్, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సచివాలయం వద్ద జరిగిన కార ్యక్రమంలో కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆత్మకూరు కాశీనాయన వృద్ధాశ్రమం వద్ద వైయస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి స్థానిక నాయకులతో కలసి




వృద్దులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లోని సచివాలయ వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెలిదండి గోపాల్, వైసిపి నాయకులు కటకం చిన్నవెంకటయ ్య, ఎగటీల బుచ్చిబాబు, ఉన్నం వెంకటేశ్వర్లు, గుండాల వెంకట్రామయ్య, కొత్తా వెంకటేశ్వర్లు, గంగవరపు వెంకటరెడ్డి, రహ్మతుల్లా, దేశం శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, సుబ్రమణ ్యనాయక్, మండలపరిషత్ ఉపాధ్యక్షులు ఊరుబండి ఏగయ ్య, అడిగొప్పల చిన్నబ్బాయి, మస్తాన్‌వలి, రమేష్, కొండలు, జానకిరాము, ఎంపిడిఓ గుప్తా, ఎవో శివ ప్రసాద్, గ్రామ కార్యదర్శి వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్

**దుర్గి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

దుర్గి విద్యుత్ కార్యాలయంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆశాఖ ఎఈ రాంబాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ముందుగా క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఫాస్టర్లు క్రీస్తు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో డిఈఈ రామయ్య, బాబునాయక్, ఎఈలు కోటేశ్వరరావు, మస్తాన్‌వలి, భగవాన్‌నాయక్, ఫాస్టర్లు రంజిత్‌కుమార్, టైటాస్, ఆంతోనిబాల, చిన్నబాల, విద్యుత్ సిబ్బంది గోపాల్, బ్రహ్మాచారి, శ్రీనివాసాచారి, శివ, రాజు, ఆంతోనిరెడ్డి, బర్మానాయక్, వెంకయ్య, జాని తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వాగ్దేవి డిగ్రీ విద్యార్థిని ప్రతిభ

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల జూడో పోటీలలో వాగ్ధేవి డిగ్రీ విద్యార్థి సింహాద్రి మధుమతి మంచి ప్రతిభ చూపారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు రామకోటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ సైదారావు, ఆంజనేయులు మధుమతిని అభినందించారు. జూడో పోటీలలో – 57 కేటగిరిలో మధుమతి పాల్గొని బంగారు పతకం సాధించారు. జనవరి 5న పంజాబ్ రాష్ట్రంలోని జలందర్‌లో జరిగే దక్షిణ భారతదేశ అంతర్ విశ్వవిద్యాలయాల జూడో పోటీలలో మధుమతి పాల్గొంటారని ఈ సందర్భంగా డైరెక్టర్లు తెలియజేశారు.



## పల్నాడులో శాంతిభద్రతల క్షీణించాయి

**నకరికల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** పల్నాడు ప్రాంతంలో శాంతి భద్రతలు క్షీణించాయని మాజీ ఎంపిపి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ఇటీవల మాచర్లలో అధికారపార్టీ చేసిన దౌర్జన్యకాండను మరువక ముందే నరసరావుపేట నడిబొడ్డున ఇబ్రహీం అనే మైనార్టీ సోదరుని హత్య జరగడం దారుణమన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అధికారపార్టీకి పూర్తి తొత్తుగా మారిందన్నారు. పోలీసులు దాడులకు, హత్యలకు పాల్పడేవారిని వదిలిపెట్టి బాధితులపై కేసులు పెట్టడం, భయ పెట్టడం అత్యంత దారుణమన్నారు. పోలీస్ రక్షణ కల్పించాలని బాధితులు పలుమార్లు మొరపెట్టుకున్నా అధికార యంత్రాంగానికి పట్టడం లేదన్నారు. ప్రభుత్వం హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తుందన్నారు. గడిచిన మూడున్నర ఏళ్ళ కాలంలో తెలుగుదేశంపార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అసలు అమలవుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మైనార్టీలు, బిసిల పట్ల అధికారపార్టీ వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉందన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఇబ్రహీం హత్య జరగడం దారుణమన్నారు. శాంతిభద్రతల దుస్థితికి ఇది నిదర్శనమన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం వ్యవహరిస్తున్న తీరు పూర్తి ఆక్షేపనియమన్నారు. బాధితులకు అండగా నిలుస్తామని ఈ సందర్భంగా టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

# విద్యకు ప్రాధాన్యతనిస్తున్న వైకాపా

**పిడుగురాళ్ళ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్తానిక మన్నెం పుల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్దులకు రాష్ట్ర ప్రభుత్వం ట్యాబులు పంపిణీ కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా శాసనసభ్యులు కాసుమహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యర్దికి జాతీయ, అంతర్జాతీయ విద్యను అందించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఇంగ్లీషు విద్యాబోధనను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే 8వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్దికి స్కూల్, ఉపాధ్యాయులకు ట్యాబులను అందించి వారి విద్యను మెరుగుపరచాలని బృహత్తర కార్యాక్రమాన్ని చేపట్టారన్నారు. కేవలం స్దితిమంతులపిల్లలకే కాకుండా పేద విద్యార్దులు కూడా మంచి విద్యను అందించేలా ఉండాలని, వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేయాలని ఈ కార్యాక్రమాన్ని తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్దికి ట్యాబులు పంపిణీ కార్యాక్రమం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో పాఠశాల హెచ్‌యం ఎల్. ధనలక్ష్మి, విద్యాకమిటి ఛైర్మన్ షేక్ జరీనాబేగం, ఎంపిపి ముడేల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ వైస్ ఛైర్మన్‌లు కొమ్ముముక్కంటి, జియాలుద్దీన్, పట్టణ, మండల పార్టీ కన్వినర్లు, చింత వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్ మాదాల కిరణ్, వైసిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గోన్నారు.



8వ తరగతి విద్యార్దులకు ట్యాబులు అందజేస్తున్న కాసు మహేష్‌రెడ్డి

## విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు అందజేత


**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం సేవా కార్యక్రమాన్ని గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్‌కుమార్ సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతా కిరణ్‌కుమార్‌ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కొరకు ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన చింతా కిరణ్ భవిష్యత్తులోనూ సమాజానికి మేలైన కార్యక్రమాలు చేయాలని సూచించారు. చింతా కిరణ్ మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. మొత్తం ఆరు వేల మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే ప్యాడ్స్, పెన్నులను అందజేశామన్నారు. పాడ్స్‌పై ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటంతో పాటు వైకాపా ప్రభుత్వం ప్రభుత్వ విద్య కోసం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన కలెక్టర్ శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులకు చింతా కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.



## దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యేగోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను అందించారు. కార్యక్రమానికి దివ్యాంగుల సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి కృష్ణమూర్తి, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిల్స్‌ను అందించడం జరిగిందన్నారు. సిఎం పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ స్వచ్ఛంధ సేవా సంస్థలు, దాతలు అందించే సహకారాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా సిఎం పుట్టినరోజున జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి కలెక్టర్ ఎల్.శివశంకర్ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా డి.బుచ్చయ్య అనే లబ్దిదారునికి రూ.27 లక్షల 30 వేల ఖరీదు చేసే ఇన్నోవా కారును జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గోపిరెడ్డిలు అందించారు. అదే విధంగా పట్టణానికి చెందిన రాజేష్‌కు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణం ద్వారా వాహన కొనుగోలుకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయం కోఆర్డినేటర్ సంజీవరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

**పిడుగురాళ్ళ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్దానిక వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో సియం వైయస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సియం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్బంగా భారీ కేక్ కటింగ్ కార్యాక్రమాన్ని నిర్వహించి అనంతరం పార్టీ కార్యకర్తలు అభిమానులు 151 మంది రక్తదాన కార్యాక్రమంలో పాల్గోని రక్తాన్ని అందించారు. ఈ సందర్బంగా ఎమ్యెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని ప్రతి రాష్ట్రం ఆదర్శంగా తీసుకొంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్ది ఉన్నత విద్యను అభ్యసించేలా తీర్చిదిద్దుతున్నారని ఆయన అన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలను ఎంతో సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. రక్తదాన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు కొమ్ము ముక్కంటి, జియోలుద్దీన్, పట్టణ మండల పార్టీ కన్వినర్లు చింత వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, ఎంపిపి మూడేళ్ళ వెంకటేశ్వరరెడ్డి, కౌన్సిలర్లు కొక్కెర శ్రీనివాసరావు, ఎం. ఆంజనేయులు, పోలు శ్రీనివాస్‌రెడ్డి, నాగమణి, శారదాబాయి, అప్పిరెడి, మాదాల కిరణ్, షేక్ అబ్దుల్లా, సుందర్‌రావు, కొత్త తులసి సౌజన్య, కె. శ్రీనివాసరావు, ఎస్‌కే సమీరా, పులి వెంకటబాలకృష్ణ, కత్తెరపు వాసుదేవరెడ్డి, పి. ఆనంద్‌బాబు, సూరి జూలకంటి శ్రీరంగరజనీ శ్రీనివాసరావు, బంగారు రెడ్డి, గర్రె నాగేశ్వరరావు, ఉన్న ఆంజనేయులు, ఎస్‌కే సైదావలి, ఎస్‌కే జానీ, వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ నెంబర్లు శెట్టిపలి పూర్ణచంద్రరావు, సయ్యద్ జబీరుల్లా, ప్రేమానందం, వైపిపి నాయకులు గొట్టిముక్కల పవన్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



## మాచర్ల మాజీ ఎమ్మెల్యే దుర్గాంబను కలిసిన సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మాచర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జూలకంటి దుర్గాంబను సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు బుధవారం కలిశారు. గుంటూరులోని జూలకంటి బ్రహ్మారెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే దుర్గాంబని, మాచర్ల తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమనిని కలిసి తమ సంఘీభావాన్ని తెలియ జేశారు. ఇటీవల మాచర్ల నియోజకవర్గంలో వైకాపా అల్లరిమూకల దాడిలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలపై దాడి, బ్రహ్మారెడ్డికి చెందిన పార్టీ కార్యాలయాన్ని, ఆయన ఇంటిని తగలపెట్టడం, పార్టీ నాయకుల గృహాల్లో విధ్వంసం, లూటీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బ్రహ్మారెడ్డి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి ధైర్యం చెప్పారు. సంఘీభావం తెలిపిన వారిలో సంగం డైరీ మాజీ ఛైర్మన్ కిలారి రాజన్‌బాబు తదితరులు ఉన్నారు.



## తెదేపా ఆధ్వర్యంలో ఆందోళన

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నాయకత్వంలో బుధవారం స్థానిక అంబేద్కర్ బొమ్మ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఇబ్రహీంను అన్యాయంగా హత్య చేశారని తెలిపారు. అదే విధంగా గాయపడిన రహమత్ ఆలీ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్సపొందుతున్నారని తెలియజేశారు. వైకాపా పార్టీకి చెందినవారే ఈ హత్య చేశారని ఆరోపించారు. పోలీస్ యంత్రాంగం మొద్దునిద్ర పోవడం వలనే హత్యారాజకీయాలు పెరిగిపోయాయన్నారు. మాచర్లలో ఇటీవల జరిగిన దౌర్జన్య సంఘటన మరువకముందే నరసరావుపేటలో దారుణహత్య జరిగిందన్నారు. దీంతో బాధిత కుటుంబసభ్యులు పెద్ద దిక్కును కోల్పోయారని తెలిపారు. ఈ హత్యకు పూర్తి బాధ్యత అధికారపార్టీ నాయకులదేనన్నారు. రాష్ట్రంలో మైనార్టీ వర్గాల వారికి రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఈ దాడిలో చనిపోయిన ఇబ్రహీంను పథకం ప్రకారం హత్యగావించారని తెలిపారు. గాయపడిన రహమత్‌ఆలీ హత్యకు పాల్పడిన వారి పేర్లను చెప్పారన్నారు. నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ముస్లిం సోదరులు తగిన బుద్ధిచెప్తారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నసీర్ అహ్మద్, నల్లపాటి రాము, కుమ్మెత కోటిరెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు న్యాయం చేయాలి : ఏఐవైఎఫ్

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :**

నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునేవారిని ఆదుకోవాలన్నారు. బుధవారం సంఘం నాయకులు హర్ష, నాగరాజు, సురేష్ తదితరులు మాట్లాడారు. పోలీస్‌శాఖలో పోస్టుల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో సహా ఏపి ప్రభుత్వం వయో పరిమితిని పెంచాలన్నారు. వయో పరిమితిని పెంచడం ద్వారా కేంద్రానికి, రాష్ట్రానికి ఎటువంటి నష్టం లేదన్నారు. అయితే నిరుద్యోగంతో బాధ పడుతున్న ఎంతో మందికి ఈ నిర్ణయం వలన న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## అన్నప్రసాద వితరణకు విరాళం

**నరసరావుపేట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి అన్నదాన ప్రసాద వితరణకు రూ.50,116లను నుదురు పాడు గ్రామ వాస్తవ్యులు బుధవారం అందజేశారు. గ్రామానికి చెందిన దొడ్డా దామోదర్‌రెడ్డి, మానస, శ్రీవైష్ణవి కుమార్తె అమృతారెడ్డి పుట్టినరోజు సందర్భంగా విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ నాగిరెడ్డి, అధికారులు కోటేశ్వరరావు, సీతాఅన్నపూర్ణలకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందించిన భక్తులకు ఆలయ అధికారులు స్వామివారి శేషవస్త్రాన్ని, చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు.



## ఘనంగా ఆతుకూరి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, పల్నాడు జిల్లా బులియన్ మర్చంట్ అధ్యక్షుడు ఆతుకూరి నాగేశ్వరరావు జన్మదినోత్సవం వారి స్వగృహంలో తెలుగుదేశంపార్టీ నాయకుల సమక్షంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ముందుగా పూలమాలలు వేసి దుశ్శాలువాతో సత్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం వారి కుటుంబసభ్యులు పేదలకు అన్నదానం చేశారు. ఆతుకూరి నాగేశ్వరరావును సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నలబోతు పాపారావు, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కరిముల్లా సైదా, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు చిన్నబోయిన వెంకట రాఘవ, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, హాస్పటల్ కమిటీ మాజీ డైరెక్టర్ రాంబో బుడే, పల్నాడు జిల్లా తెలుగుయువత కార్యదర్శి షేక్.మాదల ఖాశిం, షేక్.నాగులు, షేక్.షరీఫ్, యం.వెంకటేష్, కాకుమాను సైదయ్య, బండారు నాగరాజు, షేక్.మౌలాలి, బ్రహ్మం, ఆతుకూరి మిత్ర బృందం పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.



## పేదలకు భోజన ప్యాకెట్లు పంపిణీ

**సత్తెనపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా బుధవారం భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో భాగంగా 40 మంది నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు భోజన ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. నాగేశ్వరరావు పేదలకు భోజన ప్యాకెట్లను అందించారు. బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆతుకూరి నాగేశ్వరరావు తనయుడు ఆతుకూరి మౌర్య ఆర్థిక సహాయంతో పేదలకు భోజన ప్యాకెట్లను నాగేశ్వరరావు అందించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, బిజెపి నాయకులు కట్టా శంకరరావు, చందోలు వెంకట మల్లికార్జునరావు, మురారిశెట్టి కోటేశ్వరరావు, ఎద్దులదొడ్డి రమేష్, కుంచనపల్లి శ్రీనివాసరావు, విశ్వనాధుని శ్రీనివాసరావు, బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ముప్పాపురం గ్రామాల్లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**పెదకూరపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తలపెట్టిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం పెదకూరపాడు మండలంలోని ముస్సాపురం, పెదకూరపాడు గ్రామాల్లో నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జిలు వడ్లమూడి అప్పారావు, అజుముల్లాల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెదకూరపాడులోని కచేరి సెంటర్‌లో నారా బ్రహ్మణి పుట్టిన రోజు వేడుకలు మండల తెదేపా అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో వెండి పతకం సాధించిన జై భారత్ స్కూల్ విద్యార్థి జోసెఫ్

**క్రోసూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన క్రోసూరు జై భారత్ విద్యా సంస్థలకు చెందిన 8వ తరగతి విద్యార్థి ఎస్.జోసెఫ్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు ఎంపికై వెండి పతకం సాధించినట్లు జై భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ టి.జైనేంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ఈ నెల 18,19,20 తేదీలలో తిరుపతి జిల్లా రేణిగుంటలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్–14 విభాగంలో 75 కేజీల కేటగిరి పోటీలలో పాల్గొని, అద్భుతమైన ప్రతిభ చూపించి వెండి పతకం సాధించినట్లు తెలిపారు. జై భారత్ స్కూల్ విద్యార్థి ఎస్.జోసెఫ్ వెండి పతకం సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. చదువులోనే కాకుండా వివిధ రంగాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా రెజ్లింగ్ పోటీలో వెండి పతకం సాధించిన ఎస్.జోసెఫ్‌ను జై భారత్ స్కూల్ డైరెక్టర్ టి.జైనేంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖదీర్‌బాబు, పిఈటి కె.స్వాతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.



## వృద్ధులకు, వితంతువులకు రగ్గులు, చీరలు పంపిణీ

**పెదకూరపాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** సెమీ క్రిస్మస్‌ను పురస్కరించుకొని మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు కన్నెగండ్ల గ్రామంలో రగ్గులు, చీరలను బుధవారం పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మాగులూరి హరిబాబు, కృష్ణారావు, మోదుగుల చంద్రశేఖర్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం వై.ఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**వినుకొండ, డిసెంబర్21, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని వైకాపా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వినుకొండ, నూజెండ్ల, బొల్లాపల్లి, శావల్యాపురం, ఈపూరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమంతోపాటు పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించారు. అభిమానుల జయజయధ్వానాల నడుమ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పేదల పెన్నిది, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని బర్త్‌డే శుభాకాంక్షలు తెలిపారు. వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్న జననేత జగనన్న ప్రజల ఆశీస్సులతో రాబోయే 25ఏళ్ళు పాటు రాష్ట్రానికి సీఎంగా ఉండాలని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాల అమలుతో ఏపీ దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన వాగ్ధాలన్నీంటిని నెరవేర్చిన సీఎంగా జగన్ ప్రజల నీరాజనం అందుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, పట్టణ, మండల పార్టీ కన్వీనర్లు, ముఖ్య నేతలు, వార్డుకౌన్సిలర్లు పాల్గొన్నారు.



**న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో......** న్యాయవాదుల సంఘం నూతన కార్యాలయంలో జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేస్తం పథకం ద్వారా యువ న్యాయవాదులకు సీఎం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని కొనియాడారు. న్యాయవాదులు ఎం.ఎన్ ప్రసాద్, చాగంటి వీరాంజనేయచౌదరి, ఎం. ఎలీషా, గంధం హరిప్రసాద్, జూనియర్ న్యాయవాదులు వై. చిరంజీవి, నాగరాజు, డి. విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**మార్కెట్‌యార్డు నందు ......** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలు సాధ్నిక ఏనుగుపాలెం రోడ్డులోని వ్యవసాయమార్కెట్‌యార్డు నందు ఘనంగా నిర్వహించారు. యార్డు ఛైర్మన్ బత్తుల చిన్నబ్బాయి (వెంకటేశ్వర్లు) యాదవ్, వైస్ ఛైర్మన్ కొమ్మిరిశెట్టి రామారావు, డైరెకర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చిన్నబ్బాయి కేక్ కంటింగ్ చేసి పంపిణీ చేశారు. సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటున్న జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవింద్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



**వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఎ2 పిక్చర్స్ , సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మీడియాతో మాట్లాడారు.ఆమె మాటల్లోనే..**



## నేను చేసిన లవ్‌స్టోరీస్‌లో ఇది నా ఫేవరేట్ మూవీ..

2020 లాక్‌డౌన్ టైంలో డైరెక్టర్ సూర్య ప్రతాప్‌గారు ఈ స్టోరీ చెప్పారు. ఈ కథ విన్నపుడే కూడ ఎగ్జయిటింగ్ అన్పించింది. వెంటనే సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. 18పేజెస్ సినిమాకు కార్తికేయ సినిమా చేయకముందే సైన్ చేశాను.. నిఖిల్‌తో ఈ రెండు సినిమాలతో జర్నీచాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాతోపాటు కార్తికేయ సినిమా కూడ ప్యార్లల్‌గా చేశాం.. అది అడ్వెంచర్ మూవీ అయితే. ఈ మూవీ క్రేజీ లవ్‌స్టోరీ.. కార్తికేయ బిగ్ హిట్ అవ్వటంతో మా పెయిర్‌కు జనాల్లో మంచి పేరొచ్చింది. ఈ చిత్రం కూడ కార్తికేయ సినిమా లాగే అందరికీ నచ్చుతుందని అనుకుంటు న్నాను. నేను ఇప్పటి వరకు చేసిన లవ్‌స్టోరీస్ లో ఇది మా ఫేవరేట్ మూవీ.. ఈచిత్రంలో నందిని క్యారెక్టర్ చాలా టిపికల్‌గా ఉంటుంది.. ప్రస్తుతం అందరూ ఈ క్యారెక్టర్ మీద ఇంట్రెస్ట్‌చూపిస్తున్నారు. ఈ క్యారెక్టర్ మోస్ట్ ఫేవరేట్ క్యారెక్టర్. దీని గురించి ఎక్కువ చెప్పలేను.. అది సినిమా చూస్తే మీకు తెలుస్తుంది.. ప్రేమ లేకుండా ప్రపంచమే లేదు. అలాగే ఎమోషన్స్ లేకుండా లైఫ్ ఉండదు.. కాబట్టి ప్రేమ కథలు కచ్చితంగా ఉండాలి.. ఉంటాయి.. ఈ సినిమా కూడ ప్యూర్లీ 100శాతం లవ్ స్టోరీ కాబట్టి అందరికీ కచ్చితంగా నచ్చుతుంది అనుకుంటు న్నాను. ప్రస్తుతం ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ట్రెండ్ నడుస్తున్న ఇలాంటి టైంలో మొబైల్ లేకుండా చాలా మంది ఉండలేరు. అయితే సోషల్‌మీడియాలో లేకుండా అసలు మొబైల్ లేకుండా ఉండే ఒక ఇన్నోసెంట్ గర్ల్ క్యారెక్టర్‌లో నటించాను. ఈ క్యారెక్టర్ నా మనసుకు చాలా దగ్గర నిపించింది. ఇలాంటి క్యారెక్టర్‌ను డిజైన్ చేసిన ప్రతాప్‌గారికి నిజంగా హ్యాట్సాఫ్ చెప్పాలి. సుకుమార్‌గారి రంగస్థలం సినిమాలో క్యారెక్టర్ మిస్ అయినపుడు చాలా బాధపడ్డాను. మళ్లీ ఇపుడు సుకుమార్ రైటింగ్స్‌లో నా క్యారెక్టర్‌ను డిజైన్ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఆయన రైటింగ్స్‌లో ఇది నాకు సిగ్నేచర్ క్యారెక్టర్ అవుతుంది.. ఇప్పటి వరకు విడుదలైన సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది. ఈసినిమా రిలీజ్ అయిన తర్వాత ఇంకా చాలా మందికి ఈ పాటలు రీచ్ అవుతాయి. అలాగే ఆ పాటలలోనే కథ ఉంది. అందరూ నన్ను డైరెక్షన్ గురించి అడుగుతున్నారు. ఈసినిమాల కమిట్‌మెంట్స్ అయిపోవాలి.. ఆ తర్వాత ఇంకా చాలా మంది దర్శకుల దగ్గర నేను టెక్నికల్‌గా ట్రైన్ అయిన తర్వాత కచ్చితంగా డైరెక్షన్ చేస్తాను. అందులోమాత్రం యాక్ట్ చేయను.

## 'రాజయోగం' ట్రైలర్ ఆకట్టుకుంటుంది: మారుతి



సాయి రోనక్, అంకిత సాహా, బిస్కి నాస్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజ యోగం.. ఈచిత్రాన్ని శ్రీ నవబాలా క్రియేషన్స్ , వైష్ణవి నటరాజన ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్ రావు నిర్మిస్తున్నారు.. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తున్నారు.. ఈసినిమా ఈ ఈనెల 30 విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు. ట్రైలర్ చాలా బాగుం దన్నారు. రాజయోగంలో రొమాన్స్, యాక్షన్ కామెడీ వంటి అన్ని కమర్షియల్ అంశాలున్నాయని అన్నారు. నిర్మాత మణిలక్ష్మణ్‌గారికి కంగ్రాట్స్ అని తెలిపారు. ఈసినిమా యూనిట్ అందరికీ రాజయోగం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈచిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన టీజరన, లిరికల్ సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ట్రైలర్‌కు కూడ అన్ని కమర్షియల్ హంగులతో ఆకట్టుకుని సినిమాపై అంచనాలు పెంచేసింది.




## సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్

గాడ్ ఆఫ్ మాసస్ 'నటసింహ' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వీరసింహారెడ్డి'.. గతంలో ఎన్నడూ చూడని మాస్, యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆయన కన్పించనున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలోని ఫస్ట్‌సింగిల్ జై బాలయ్య , సెకండ్ సింగిల్ సుగుణ సుందరి.. స్మాషింగ్ హిట్స్‌గా నిలిచాయి.. ముఖ్యంగా సుగుణ సుందరి పాట బాలకృష్ణ డాన్స్‌లతో అంచనాలను మరోస్థాయికి తీసుకెళ్లింది.. ఇపుడు, ఆల్బమ్‌లోని ప్రత్యేక పాట కోసం సమయం వచ్చింది.. మేకర్స్ ఇప్పటికే దీన్ని ది సెన్సేషనల్ స్పెషల్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ అని పిలవటం ద్వారా థమన్ మన కోసం ఎలాంటి పాటని లోడ్ చేశాడనే క్యూరియాసిటీ పెంచేసింది.. ఈ పాటను డిసెంబర్ 24న విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో బాలకృష్ణ బ్లాక్ బ్లేడజర్, కూల్ సన్ గ్లాసెస్‌లో అద్భుతంగా కన్పిస్తున్నారు. ఈపాటకు మా బావ మనోభవాలు. అనే క్యాచీ పేరు పెట్టారు. బాలయ్య రాకింగ్ చేయటం ఖాయంగా కన్పిస్తోంది. పోస్టర్ అంచనాలను మరో



స్థాయికి పెంచింది.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. దునియా విజయ్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతికి ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.

## బెదురులంక 2012

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా బెదురులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడు.. ఇందులో కార్తికేయ సరసన నేహాశెట్టి



హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం చిత్రీకరణ పూర్తయింది.. ఈసందర్భంగా ది వరల్డ్ ఆఫ్ బెదురులంక అనే ఓ వీడియోను విడుదల చేశారు. ఓ పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో బెదురులంక 2012 చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో ఆ ఊరిని, అందులో మనుషులను పరిచయం చేశారు.. అంతేకాదు ఈ వీడియోలో కార్తికేయ, నేహాశెట్టి మధ్య ప్రేమ తో పాటు అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ బసిరెడ్డి, గోపరాజు రమణ క్యారెక్టర్లను కూడ పరిచయం చేశారు.. యగాంతం వస్తుందని ఊరిలో ప్రజలు అందరూ ఎంజాయ్ చేసే విధానం నవ్వులు పూయించేలా ఉంది. నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, చిత్రీకరణ పూర్తయింది, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. సినిమా బాగా వస్తోందన్నారు. ప్రేక్షకులను అందరినీ నవ్వించే కొత్త తరహా చిత్రంగా ఉంటుందన్నారు. జనవరి తొలివారంలో టీజర్‌ను విడుదల చేయాలనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.

## ఆనంద్ దేవరకొండ 'బేబీ' సాంగ్



హీరో ఆనంద్ దేవరకొండ , నిరాజ్ అశ్విన్ , వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం బేబీ... ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్ , దర్శకు డు మారుతి సంయుక్తంగా నిర్మిస్తు న్నారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషనల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరిచిత్రం కావటం సిని మాకు ప్లస్... రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. బ్యూటిఫుల్‌సాంగ్‌గా ఆకట్టుకుంటోంది.. ఈసినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ



అడివి శేష్ హీరోగా హిట్ 2 ఇటీవల థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబట్టుకుంది.. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌లో మీనాక్షిచౌదరి హీరోయిన్‌గా నటించింది. ఇప్ప టికే ఈసినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈచిత్రం జనవరి మొదటి వారంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అధికారికంగా త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటించ నున్నారు. వాల్ పోస్టర్ పతాకంపై ఈచిత్రాన్ని రూపొందింది.. ఈచిత్రానికి ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించారు. రావు రమేష్, కోమలి ప్రసాద్, ఆదర్శ్ బాలకృష్ణ, సుహాస్ తదితరులు నటించారు.

## దేవుడికి డైలీ థాంక్స్ చెప్పుకుంటా

**మాస్ మహారాజా రవితేజ, త్రినాధరావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా... ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిసోతనంది.. టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతోది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానున్న సందర్భంగా హీరోయిన్ శ్రీలీల మీడియాతో మాట్లాడారు.**

**ధమాకా ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు త్రినాధరావుగారు తన గత చ్ర్తిరం హలో గురు ప్రేమకోసమే .. చిత్రంలో ఓ పాత్ర కోసం నన్ను సంప్రదించారు. అపుడే రచయిత ప్రసన్నకూడ పరిచయం అయ్యారు. కానీ కొన్ని కారణాల వల్ల అది కుదరలేదు.. పెళ్లి సందడి విడుదల కాకముందే ధమాకా కథ చెప్పారు.. కథ చెప్పిన పది నిముషాలకే ప్రాజెక్టుచేస్తానని చెప్పాను.



**తక్కువ టైంలోనే రవితేజ సరసన నటించే అవకాశం అందుకున్నారు కదా. ఎలా ఫీలవుతున్నారు?**

గ్రేట్ ఫీలింగ్.. రాఘవేంద్ర రావు గారి సినిమాతో లాంచ్ కావటం తర్వాత రవితేజగారితో ధమాకా లాంటి బ్యూటిఫుల్ ప్రాజెక్టు చేయటం చాలా లక్కీగా ఉంది.. రోజూ దేవుడికి థాంక్స్ చెప్పుకుం టాను.. మొదటి సినిమా అంతా కొత్తవారితో జరిగి పోయింది.. రెండో సినిమా రవితేజగారు లాంటి స్టార్ హీరో కావటంతో మొదట చాలా టెన్షన్ పడ్డా.. మొదట్లో మాట్లాడటానికి కూడ ఇబ్బంది పడేదాన్ని. అయితే ఆయనతో పనిచేస్తుంటే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఆయన చాలా మోటివేట్ చేస్తారు. ఆయనతో పనిచేయటం ఒక కంఫర్ట్ ఉంటుంది. సెట్‌లో చాలా సపోర్ట్‌చేస్తారు. ఆయనకు నేను పెద్ద ఫ్యాన్‌ను.. విక్రమార్కుడు డ్యూయల్ రోల్ ఎంత అవుట్ స్టాండింగ్‌గా చేశారో. ధమాకాలోఅంతే అద్భుతంగా చేశారు.

**దర్శకుడు త్రినాధరావు గత చిత్రాలు చూశారా?**

చూశా.. నేను లోకల్, పాటలు బెంగళూరులో ఉన్నపుడు తెగ వినేదాన్ని. అందులో కీర్తిసురేష్ గారి పాత్ర నాకు చాలా ఇష్టం.. ఇపుడు ఆయనతో వర్క్‌చేయటం చాలా ఆనందంగా ఉంది.. ఆయన చాలా పాజిటివ్ పర్సన్.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో ప్రణవి అనే పాత్రలో కన్పిస్తా.. డబుల్ రోల్‌తో ట్రావెల్ అయినపుడు ఒక కన్ప్యూజన్ ఉంటుంది.. ఇద్దరూ ఇష్టం అంటే. ముగింపు ఎలా ఉంటుందనేది ఇందులో ట్విస్ట్ ఫ్యాక్టర్..

**ఈచిత్రం షూటింగ్‌లో మీ స్వీట్ మెమోరీస్ గురించి?**

స్పెయిన్‌లో జింతాక్ పాట షూట్ చేసినపుడు రేపుషూటింగ్ అనగా నా కాస్ట్యూమ్స్ బ్యాగ్ పోయింది.. చాలా టెన్షన్ పడ్డాను. అయితే మేం ఉండే లొకేషన్ నుంచి మూడు గంటలు ప్రయాణించి మా డిఓపి , డైరెక్టర్ వేర్వేరు ప్రదేశాలకు వెళ్లి అక్కడ నా కోసం షాపింగ్ చేసి అక్కడ నుంచి ఫొటో పెట్టి ఓకే చేశారు. మా ఫ్యామిలీ మెంబర్స్ నా కోసం షాపింగ్ చేస్తున్నట్టు అన్పించింది.. అదొక మంచి క్యూట్ మూమెంట్.

**ధమాకా నిర్మాతల గురించి?**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. కొన్ని సందర్భాల్లో మోరల్ సపోర్ట్ ఇచ్చారు.. మన అమ్మాయి అనే వైబ్ ఇచ్చారు. వారి నిర్మాణంలో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉంది.. ధమాకాకోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురుచూస్తున్నాఉ. అదే సమయం లో లోపల చిన్న నెర్వస్ నెస్ కూడ ఉంది. (నవ్వుతూ).

**కొత్త సినిమాలు?**

బాలకృష్ణగారు, అనిల్ రావిపూడి సినిమా ఇటీవలే షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే బోయపాటి , రామ్‌గారి సినిమా కూడ చేస్తున్నాను.. వైష్ణవ్‌తేజ్‌గారితో చేస్తున్న సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అలాగే వారాహి ప్రొడక్షన్‌లో ఒక సినిమా చేస్తున్నాను. నితిన్‌గారితో ఒక సినిమా చేస్తున్నాను. ఇంకొన్ని సినిమాలు ఉన్నాయి.. నిర్మాణ సంస్థలు ప్రకటిస్తాయి.

## మూవీ ఎండింగ్ అలా గుర్తుండిపోతుంది:

**జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ జోడీగా నటిస్తున్నారు. బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 23న విడుదల కానుంది.ఈ సందర్భంగా ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలు..**

**కుమారి 21 బ్లాక్ బస్టర్ తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?**

తొలి చిత్రం 'కరెంట్' అయ్యాక సుకుమారి గారి టీంలో రైటింగ్‌లో జాయిన్ అయ్యాను. ఈ ప్రాసెస్‌లో కుమారి 21 ఎఫ్ థాట్ వచ్చింది.. సుకుమార్ గారికి, నేను ఆ సినిమా చేసేసి బ్లాక్ బస్టర్ అయ్యాక 'రంగస్థలం' సినిమాచేస్తే నాకు ప్లస్ అవుతుందని రంగస్థలం, పుష్పసినిమాలు చేశాను. సుకుమార్‌గారితో ట్రావెల్ నేనుచాలా విషయాలు నేర్చుకోవటానికి ఉపయోగపడింది.

**కుమార్ 21 ఎఫ్ తర్వాత ఈ కథను ఎంచుకోవటానికి కారణం ఏంటి?**

ఈ కథ కేరెక్టర్స్ , జర్నీ అండి.. వాళ్ల ప్రపంచంలోకి వెళ్తాము.. అన్ని రకాల ఎమోషన్స్ దీనిలో కలిసి ఉంటాయి. అందుకు నేనను ఈ కథను ఎంచుకున్నాను.

**ఇది ఎలాంటి లవ్‌స్టోరీ?**

ఇది ఫీల్ గుడ్ లవ్ స్టోరీ. ఒకటే కాదండి... దీనిలో బోలెడన్ని ఎమోషన్స్ ఉన్నాయి. సినిమా చూస్తున్న రెండు గంటలు మాత్రం ఆడియెన్స్ వాళ్లని వాళ్లే క్వశ్చన్ చేసుకుంటారు. ఈసినిమాలో ఫీలింగ్ ఉంటుంది కనెక్టివిటీ ఉంటుంది.. ఫన్ ఉంటుంది. ఏమి జరుగుతుందా అన చిన్న థ్రిల్లింగ్ ఉంటుంది.. సినిమా ఎండింగ్ మాత్రం అలా గుర్తుండిపోతూ బయటకు వస్తారు.

**కార్తికేయ2 తర్వాత నిఖిల్ ఫేమ్ మారిపోయింది.. సో ఈ కథలో ఎలాంటి మార్పులు చేశారు.?**

కథని కథలానే ట్రీట్ చేస్తాం అండి.. మేం స్ట్రాంగ్ నమ్మేది కథను మాత్రమే.. నా గురువు సుకుమార్ అన్నయ్య నేర్పించింది ఏంటి అంటే ఇక్కడ కథే గొప్పది. నిఖిలన



ఇపుడు పాన్‌ఇండియా స్టార్ అయ్యాడు కాబట్టి నేను ఖచ్చితంగా కొన్ని మార్పులు చెయ్యాలి కానీ అవి కథా పరంగా చేయలేదు.. అలాగే నిఖిల్ కూడ నేను పాన్ ఇండియా స్టార్ అయినా కానీ, నాకు ఏ కథ చెప్పారో ఆ కథే తియ్యాలి ప్రతాప్.. అనేవాడు..

**మైత్రీ మూవీలో ప్రాజెక్టు అనౌన్స్ చేశారు కదా.. అది చెప్పండి?**

మైత్రీలో ఎప్పటి నుంచో సినిమా చేయాల్సి ఉంది.. నెక్ట్స్ మైత్రీలో ఉండొచ్చు. అలానే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో కూడ ఒక సినిమా చేయాల్సి ఉంది. సుకుమార్‌గారు దగ్గర 5 కథలు తీసుకున్న వాటిలో రెండు అయ్యాయి. మిగతా మూడు కథలు ఇంకా చెయ్యాలి... అలానే నేను రాసిన ఒక కథ కూడ ఓకే అయ్యింది.

**ట్రైలర్‌లో కొంచెం కథ చెప్పేశారు. అలా ఊహించిన వాళ్లకు కూడ ఈసినిమా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుందా?**

మనం ఒక జిలేబీ తింటున్నపుడు అది మనకు తెలుసు.. జిలేబి తియ్యగుంటుందన కూడ తెలుసు.కానీ జిలేబి తిన్న తర్వాత దాన్ని ఆస్వాదిస్తాం.. స్వీట్‌నెస్ ఉంటుంది.. చూశావా అంటే .. సినిమా కథ వాళ్లు అనుకున్నది ఉండొచ్చు.. కానీ ఆ జర్నీ ఇంపార్టెంట్ .అదే నేను సినిమా ట్రైలర్‌లో చూపించాను.. క్లియర్‌గా

**గీతా ఆర్ట్స్ సంస్థ గురించి?**

గీతా ఆర్ట్స్‌లో చేయటం నిజంగా ఒక హానర్.మీరు ఎక్కడ చేస్తున్నారు. అని బయట అడిగినపుడు గీతా ఆర్ట్స్‌లో చేస్తున్నాం. అంటే మనకు ఒక గౌరవం వస్తుంది.. అలాగే గీతా ఆర్ట్స్‌కు ఒక కథ తీసుకొచ్చినపుడు కథకు సంబంధించి మీరు కాంప్రమైజ్ అయినా, వాళ్లు అవ్వనివ్వరు.. అరవింద్ గారు , వాసుగారు ప్రొడక్షన్ చాలా బాగా ప్లాన్ చేసు కుంటారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**



స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్,డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్,ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్తేరు సునీల మాట్లాడుతూ ప్రేమ,క్షమ,దయాగుణాలకు చిహ్నం క్రిస్మస్ అని అన్నారు.సమస్త మానవాళికి మంచిని పెంచుతూ,క్షమార్హ హృదయాలను కలిగివుంటూ,సాటి మనుషుల పట్ల ప్రేమ,కలిగి ఉండటమే నిజమైన క్రిస్మస్ అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సుగుణాలను కలిగిఉండి సమాజ శ్రేయస్సుకు పాటుపడాల్సిందిగా కోరారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన మాట కోసం మడమ తిప్పని యోధుడు సీఎం జగన్

**తుళ్లూరు, డిసెంబర్21, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చిన నైతిక విలువలకు కట్టుబడి మడమ తప్పని యోధుడిగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నేతల మధ్య కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరంగా నిలిచిపోయిన దివంగత వైఎస్సార్ ఆశయాలను కొనసాగించాలనే దృఢ సంకల్పంతో ముందడుగు వేసిన



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి వైఎస్సార్ సీపీని తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దారన్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో 50 శాతానికి పైగా ఓట్లతో గెలిచి.. అప్పటి నుంచి మూడున్నరేళ్లుగా సుపరిపాలనతో ప్రజాభిమానాన్ని చూరగొన్నారన్నారు. వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలను మారుస్తుందని.. విద్య, వైద్యం ఇలా అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. బుధవారం సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రజలు సహకారంతో లక్షా 30 వేల పైచిలుకు రక్తదాన రిజిస్ట్రేషన్లతో ప్రపంచ రికార్డు సృష్టించామన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించామని.. అందుకే రాష్ట్రమంతటా పండుగలా సీఎం జగన్ పుట్టినరోజును జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ ఇన్‌చార్జి తుమ్మూరు రమణారెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ నేతలు శృంగారపాటి సందీప్, పాలపర్తి రామారావు, బీసీ నేత పసుపులేటి వెంకట్రావు, ఆరేపల్లి జోజి తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి దశావతార మహోత్సవాలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

గోరంట్ల అన్నపూర్ణానగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థాన సొసైటీ ఆలయంలో ఈనెల 22నుంచి 31వ తేది వరకు శ్రీవేంకటేశ్వర దశావతార కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు గజవెల్లి వెంకట అప్పారావు తెలిపారు.శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో బుధవారం కళ్యాణ మహోత్సవాల కరపత్రాలను ఆయన విడుదల చేశారు.అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన గోశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గజవెల్లి వెంకట అప్పారావు మాట్లాడుతూ మహోత్సవంలో భాగంగా 22వ తేదిన మత్స్యఅవతారం,23న కూర్మావతారం,,24న వరాహ అవతారం,25న నరసింహావతారం,26న వామన అవతారం,27న పరశురామ్ అవతారం,28న రామావతారం,29న బలరామ అవతారం,30న కృష్ణావతారాల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.మహోత్సవంలో చివరిరోజు 31న సుదర్శన హోమం,పూర్ణాహుతి,శ్రీనివాస కళ్యాణం స్వామివారికి నిర్వహిస్తామని తెలిపారు.ఆగమ శాస్త్రం ప్రకారం విష్ణువైఖానస,ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించే కళ్యాణ మహోత్సవాల్లో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.పది రోజులపాటు నిర్వహించే స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనదలచిన దంపతులు తమ పేర్లను కమిటి వారిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.సమావేశంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థాన సొసైటీ పాలకవర్గ సభ్యులు మేడా సాంబశివరావు,ఆతుకూరి ఆంజనేయులు,దేవరశెట్టి రామ్మోహనరావు,దేవరశెట్టి చిన్ని,సూర్యప్రకాశరావు,దేవరశెట్టి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# జననేత జగనన్న జన్మదిన వేడుకలు

**పెదనందిపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** స్థానిక సాంఘీక సంక్షేమ వసతి ప్రాంగణలంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతిఒక్కర్ని అభినందించారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పెత్తందార్లు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఇంగ్లీష్ మీడియం చదువులను ప్రతి పేద విద్యార్థికి అందించడమే తమ ముందున్న ప్రధమ కర్తవ్యమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన విద్యార్థులకు ఉచిత ట్యాబ్ పంపిణీ కార్యక్రమాన్ని పెదనందిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జ్యోతిని వెలిగించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సుచరిత చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.సీఎం పుట్టినరోజున భావితరాలకు సారథులైన విద్యార్థులకు ఉపయోగపడే మంచి కార్యక్రమం చేస్తున్నందుకు ప్రతిపక్ష వాళ్ళు ఓర్చుకోలేక పోతున్నారు.ఆర్థిక సోమతతో పిల్లలను చదివించుకోలేని తల్లిదండ్రుల బాధలను చూశారు ఆ కుటుంబాల తలరాతలు మార్చాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించి మనబడి నాడు నేడు పథకాల్లో విద్యారంగంలో వినూత్న సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీఠం వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాడు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎస్.కె.ఖాశింపీరా ,ఏబి పాలెం సొసైటీ ప్రెసిడెంట్ కూరేటి భూషయ్య,సర్పంచ్ పద్మారావు,తహసీల్దార్ మాబుసుభాని,ఇన్‌చార్జి ఎంపిడివో సాయిలీల,ఏవో సుధారాణి,స్కూల్ హెచ్‌ఎం లక్ష్మీదుర్గ,డిఈఓ పి.శైలజ,డిపి టిడి ఈవో సుధాకర్‌రెడ్డి,మండల ప్రత్యేకాధికారి మనోరంజని,ఎంఈఓ బాలసుబ్రహ్మణ్యం,జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రెసిడెంట్ షేక్ జిలాని,జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు చెరుకూరి సాంబశివరావు,కొప్పర్రు గ్రామ సర్పంచ్ సాతులూరి సురేష్,మండల పరిధిలోని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ అధికారుల తీరుపై యూనియన్ నాయకుడు నిరసన

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ కమీషనర్ అధికార పూర్వకంగా క్రైస్తవ సోదరి సోదరుల పండుగ నిమిత్తం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించాలని గత 15రోజుల నుండి వినతిపత్రాలు అందజేసినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోలేదని అసలు సెమీ క్రిస్మస్ చేస్తారా లేదా అనేది అధికారులు తేల్చకుండా నాన్చుడు దోరణి అవలంబిస్తున్నారని ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు విమర్శించారు.బుధవారం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో మధుబాబు మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ నిర్వహణ పట్ల అధికారులు ఒకరిపై



మరొకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని మరో మూడు రోజుల్లో క్రిస్మస్ పండుగ రానున్న నేపథ్యంలో త్వరితగతిన నిర్ణయం తీసుకోకుండా క్రైస్తవ ఉద్యోగుల కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నతాధికారులు వ్యవహరించడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నట్లు మధుబాబు పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు సత్వరం నిర్ణయం తీసుకొని సెమీ క్రిస్మస్ పండుగ నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు.నగరపాలక సంస్థ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటిబాబు,కోశాధికారి నాగిపోగు సుమన్,జయపాల్,యూనియన్ సభ్యులైన స్ట్రీట్ లైటింగ్ విభాగం,ఉద్యానవన విభాగం కార్మికులు పాల్గొన్నారు.

# దేశాన్ని కుదిపేసిన బిల్కిస్‌బానో కేసులో సుప్రీం తీర్పు సరికాదు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గుజరాత్ మతఘర్షణల్లో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో కేసు దేశాన్ని కుదిపేసిందని ఆమెకు సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఎదురుచూసిన మహిళా సంఘాలకు, అభ్యుదయ వాదులకు నిరాశే మిగిలిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.తనపై దారుణానికి పాల్పడిన దోషులను గుజరాత్ ప్రభుత్వం ముందస్తుగా విడుదల చేయడంపై ఆమె సర్వోన్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించి ఎదురు దెబ్బతినటాన్ని మహిళా లోకం జీర్ణించుకోలేక పోతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.దోషులకు రెమిషన్ పాలసీని వర్తింప చేసే విషయంలో గతంలో ఇచ్చిన అనుకూల తీర్పును పునఃసమీక్షించాలన్న ఆమె అభ్యర్థనను కూడా సుప్రీంకోర్టు తిరస్కరించడాన్ని అవగాహన సంస్థ ఖండిస్తుంది.సరిగ్గా గుజరాత్ ఎన్నికలకు ముందు నిందితులు విడుదల కావడమే కాక వారికి హారతులు,వీరతిలకాలు,ఘనస్వాగతాలతో అధికార పక్షం ఒకబలమైన రాజకీయ సందేశాన్ని కూడా ఇవ్వగలిగిందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే బ్యాంక్ లక్ష్యం

**పెదనందిపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలందించేందుకు బుధవారం పెదనందిపాడు శాఖను కాకుమాను రోడ్డు ఆర్యవైశ్య కళ్యాణ మండపం సమీపంలో విశాలమైన నూతన భవనానికి మార్చడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్యాంక్ చైర్మన్ టి.కామేశ్వరరావు ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.16600 కోట్లకు అధిగమించినందుకు మరియు ఈ ఆర్థిక సంవత్సరం రెండవ




త్రైమాసానికి రూ.116కోట్లు నికర లాభం సాధించినందుకు ఖాతాదారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అంతేకాకుండా మార్కెట్ పరిస్థితులకు అతీతంగా సమాజంలో అన్ని వర్గాల ఖాతాదారులకు ఆర్థికప్రయోజనం చేకూర్చేందుకు బ్యాంక ఉజ్వల టెర్మ్ డిపాజిట్ స్కీన్‌లో కనీసం రూ.15.10లక్షల డిపాజిట్ పై అత్యధికంగా 7.75శాతం వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు.

# కాలపరిమితి దాటిన పాత వాహనాలకు ఈ వేలం

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో కాలపరిమితి దాటిన పాతవాహనాలను ఈ వేలం ద్వారా అమ్మేందుకు చర్యలు చేపట్టినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ శోభారాణి పేర్కొన్నారు.బుధవారం డిఎం హెచ్ఓ కార్యాలయంలో ఆర్టీఓ అధికారులతో కలసి కండమ్డ్ కమిటీ సమావేశంల జరిగింది.ఈ సమావేశంలో కాలపరిమితి



దాటిన 43పాత వాహనాలకు ఈ వేలం పాట నిర్వహించేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా విధివిధానాలు రూపొందించినట్లు డిఎం హెచ్ఓ తెలిపారు.వచ్చే ఏడాది జనవరి 11,12తేదీల్లో ఈవేలం పాట నిర్వహిస్తామని ఆమె తెలిపారు.అందుకు గుర్తింపు పొందిన పాటదారులు కనీస రుసుము జమచేసి ఈ వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.ఈ పాటకు సంబంధించిన పూర్తి నిర్ణాయాధికారం డిఎం హెచ్ఓ పరిధిలో ఉంటుందని చెప్పారు.ఈ సమావేశంలో ఏఓ రాజేంద్రప్రసాద్,ఆర్టీఓ అధికారులు జె.అనిల్‌కుమార్,ఏటిఓ రామ్‌నారాయణ,ఆర్టీసీ డిప్యూటీ మెకానికల్ ఇంజనీర్ శ్రీనివాసరావు,సర్వీస్ ఇంజనీర్ వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

# యువనేతకు జన్మదిన వేడుకలు

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ప్రజలు,ప్రజా ప్రతినిధులు జరుపుకున్నార.వట్టిచెరుకూరు మండల పరిధి లేమల్లెపాడు గ్రామ ఎస్సీకాలనీకి చెందిన వైసీపీ నేత సిద్దెల రవి ఆధ్వర్యంలో ప్రజల మధ్య కేక్ కట్‌చేశారు.కార్యక్రమానికి హాజరైన గ్రామస్థులకు కేక్,స్వీట్స్ పంచారు.రాష్ట్ర ప్రజలకు నవరత్నాలు పథకాల అమలుపై చెప్పినట్లే చేస్తున్న ప్రియతమ ముఖ్యమంత్రికి జయహో జగన్ అంటూ నినాదాలు చేసి తమ అభిమానం చాటుకున్నారు.కారుమూరి చిన్నా,ఆరుమళ్ళ బుచ్చియ్య,సొపాటి ప్రభుదాసు,కాకుమాను విజయరాజు,ఎడ్లూరి మరియదాసు ఆశావహులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌ను కలసిన బిషప్ కౌన్సిల్ చైర్మన్ ప్రవీణ్

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తున్న సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తున్నారని ఏపి బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై.ప్రవీణ్ పేర్కొన్నారు.బుధవారం బాపట్ల జిల్లా చుందూరు పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌ను హెలిప్యాడ్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ మర్యాదపూర్వంగా కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాస్టర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గురించి డాక్టర్ ప్రవీణ్ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సాంఘీక శాఖమంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున,ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ అధ్యక్షులు దిశ బాలరాజు,ప్రధాన కార్యదర్శి వానలో డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుప్పావై ప్రవచనాలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**



స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో డిసెంబర్ 16 నుంచి జనవరి 14వరకు టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు వారి సౌజన్యంతో ధనర్మాసం సందర్భంగా తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి వేంకట శ్రీ రంగనాయకి చే తిరుప్పావై సేవా కార్యక్రమాలు,తిరుప్పావై ప్రవచనాలు జరుగుతున్న క్రమంలో బుధవారం సాయంత్రం పాశురంలో గోపికలను నిదురలేపడం,ఆచార సాంప్రదాయాల గురించి, శ్రీకృష్ణ పరమాత్మ గురించి తదితర విషయాల గురించి వివరించారు.తొలుత డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి ఆలయ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య ఆలయ కమిటీ జాయింట్ సెక్రటరీ ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రకాశనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**--మాస శివరాత్రి సందర్భంగా విశేష హోమాలు**

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ధార్మిక ప్రాంగణంలోని యాగశాలలో భారతి ధార్మిక విజ్ఞాన్ పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ,లలితాంబ దంపతుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం లోకకల్యాణార్థం శ్రీ లక్ష్మీగణపతి,చండి,రుద్ర హోమాలు రుత్విక్కుల వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.తొలుత ప్రాంగణంలోని వినాయకుడికి ప్రత్యేక పూజలు,శివలింగానికి నవగ్రహాలకు అభిషేక పూజలు నిర్వహించారు.

# ఏసుక్రీస్తు జీవితం అనుసరణీయం

**గుంటూరు విద్య, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** ప్రభువైన ఏసుక్రీస్తు జీవితం అనుసరణీయమని,ప్రతి ఒక్కరూ ఆయన బోధనలు ఆచరించాలని ఆంధ్రక్రైస్తవ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య అన్నారు.బుధవారం స్థానిక ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రాంగణంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నకుమార్,గుంటూరు జిల్లా బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడు వి.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.ముందుగా క్రిస్మస్ కేక్‌ను కత్తిరించి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య



మాట్లాడుతూ సర్వమానవాళి పాపాలను తుడిచి వేసేందుకు ప్రభువైన ఏసుక్రీస్తు మానవరూపంలో జన్మించారని తెలిపారు.ప్రపంచమంతా ఏసుక్రీస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు.రెవ.ఆదాం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కార్యక్రమంలో న్యాయకళాశాల పిజీ కోర్సుల డీన్ జాన్‌వెస్లీ,సీనియర్ న్యాయవాదులు రవీంద్రబాబు,డానియేల్,ఫిజియోథెరఫీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ క్రా హానోక్ బెంజిమన్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల చేరవేతలో సచివాలయ వ్యవస్థ పటిష్టం

**గుంటూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందిస్తున్న సచివాలయాలు సృష్టించిన సీఎం జగన్మోహనరెడ్డికి సచివాలయ ఉద్యోగులు రుణపడి ఉంటారని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పేర్కొన్నారు.సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదినోత్సవానిన పురస్కరించుకొని



సచివాలయ ఉద్యోగులు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను ప్రారంభించడమే కాకుండా,అందులో పనిచేసే ఉద్యోగుల కోసం ప్రత్యేకశాఖను ఏర్పాటుచేసి,వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పించారన్నారు.వ్యవస్థ విధి విధానాల కొరకు గ్రామ వార్డు సచివాలయాల శాఖకు ప్రత్యేక చట్టం రూపొందించెందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి మరులేనిదని కొనియాడారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పార్వ మధు,గుంటూరు జిల్లా కో-ఆర్డినేటర్ టాటా వెంకట సాయి మణికంఠ మాట్లాడుతూ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నాటి నుంచి వ్యవస్థలో పనిచేస్తున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు బదిలీలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సమస్యను ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో పరిగణనలోనికి తీసుకొని పుట్టినరోజు కానుకగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,సందీప్,మహేష్,రూపేష్,కోటి,జాన్సన్,రమేష్,సుధాకర్,శివ,సునీత,జ్యోతి,సౌజన్య,శాంతి,సుధారాణి,వసీమ,షేహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేర్ హెల్త్‌లో మరింత ముందడుగు

**గుంటూరు విద్య, డిసెంబర్ 21, ప్రభాతవార్త :**

ఆర్థిక సేవల కంపెనీల్లో ఒకటైన సుందరం సంస్థ,దేశంలో సుప్రసిద్ద స్పెషలైజ్డ్ ఆరోగ్య భీమా సంస్థల్లో ఒకటైన కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ ఏజెన్సీ ఒప్పందం చేసుకున్నాయి.ఈ కార్యక్రమంలో సుందరం ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ లోచన్,కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్,సీఈఓ అనుజ్ గులాటి పాల్గొన్నారు.ఈ భాగస్వామ్యంతో సుందరం ఫైనాన్స్ ఇప్పుడు కేర్ హెల్త్ యొక్క స్పెషలైజ్డ్,వినూత్నమైన శ్రేణి ఆరోగ్య బీమా పరిష్కారాలను తమ వినియోగదారులకు అందించనుంది.

# జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రటరీగా షేక్ సుభాని

**గుంటూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు జాయింట్ సెక్రటరీగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు షేక్ సుభాని నియమితులయ్యారు.ఏపి స్టేట్ వక్ఫ్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్ అబ్దుల్ ఖాదర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.వీరి పదవీకాలం రెండో సంవత్సరం పాటు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు,జిల్లా వక్ఫ్‌బోర్డు జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని మాట్లాడుతూ తన నియామకానికి సహకరించి ఆశీస్సులు అందించిన వైసీపీ సీనియర్ నేత ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి,గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం ముస్లీం సోదరుల కోసం అమలుచేస్తునన



సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజల వద్దకు తీసుకెళ్ళి ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకం అందించేలా కృషిచేస్తానని పేర్కొన్నారు.రానున్న 2024అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ని రెండోసారి సీఎం ని చేసేందుకు నా వంతు కృషిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కార్యవర్గంలోని అందర్ని కలుపుకుపోతూ సంయుక్త సహకారంతో వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షిస్తానని,అదేవిధంగా భవిష్యత్తులో వక్ఫ్‌బోర్డు ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడతానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని కేటాయించిన వైసీపీ పెద్దలకు,సహకరించిన వైసీపీ జిల్లా నాయకులకు,ప్రజాప్రతినిధులకు,పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భారత్‌కు 30 ఎంక్యూ9 యుఎస్ రీపర్‌డ్రోన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** ఆల్‌ఖైదా చీఫ్‌గా పనిచేసిన అయ్‌మన్ అల్‌జవహరిని మట్టుబెట్టేందుకు వినియోగించిన మానవరహిత వైమానిక వాహికలను (యుఎవి)లను రక్షణరంగం కొనుగోలుచేసేందుకు నిర్ణయించింది. అమెరికాలో అత్యంత ప్రమాదకర వెంటాడి వేటాడే ఈ మానవరహిత వాహనాలను మిలిటరీకి చేర్చేందుకు రక్షణ మంత్రిత్వశాఖ నిర్ణయించింది. వీటిని ఎంక్యూ9 రీపర్‌డ్రోన్స్‌అని పిలుస్తారు. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన డ్రోన్లుగా వీటిని పరిగణిస్తున్నారు. ఆకస్మిక దాడులుచేయడంలో వీటికవే సాటిగా పనిచేస్తున్నాయి. ఈ డ్రోన్‌సాయంతోనే ఆల్‌ఖైదాచీఫ్ అయ్‌మన్ ఆల్‌జవహరిని అమెరికా మట్టుబెట్టిందని ప్రకటించింది. గురువారం జరిగే రక్షణరంగ కొనుగోళ్ల మండలి సమావేశం అజెండాలో వీటి కొనుగోలుప్రస్తావనను కూడా చేర్చారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. ఆయన సహాయ మంత్రులు,త్రివిధ దళాధిపతులు రక్షణశాఖ కార్యదర్శి ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో ఉంటారు. మానవరహిత డ్రోన్‌ను నిఘా, గస్తీ, ఆగంతకులను గుర్తించడం, వెంటాడి వేటాడే పనులకు వినియోగిస్తున్నారు. భూమినుంచి లేదా ఒక నౌకపైనుంచి కూడా ఈ డ్రోన్‌ను పర్యవేక్షించే సౌకర్యం ఉంది. ప్రభుత్వం తొలివిడతగా మొత్తం 30 ఎంక్యూ9 డ్రోన్‌లను కొనుగోలుచేసి త్రివిధ దళాలకు పది డ్రోన్లచొప్పున అందచేసేందుకు నిర్ణయించింది. విదేశీ మిలిటరీ సేల్స్ మార్గంలో అమెరికా ప్రభుత్వం విదేశీ ప్రభుత్వం డీల్స్‌కింద భారత్‌కు వీటిని అందచేస్తుంది. జనరల్ ఆటమిక్స్ కంపెనీ వీటిని తయారుచేస్తోంది. భారత్‌లోని త్రివిధ దళాలకు ఇలాంటి డ్రోన్లు అవసరమని కూడా ఇప్పటికే నివేదిక ఇచ్చారు. మేకిన్‌ఇండియా కిందకు తీసుకురావడానికి అమెరికా కంపెనీ నిరాకరించింది. దీనితో నేరుగా అమెరికానుంచే కొనుగోలుచేయాల్సివస్తోంది. అంతేకాకుండా ఈడ్రోన్లు అత్యంత వ్యయంతోకూడుకున్నవి. 2017లోనే భారత నౌకాదళం రెండు ఎంక్యూలను కొనుగోలుచేసింది. హిందూ మహాసముద్రంలో గస్తీకోసం వీటిని వినియోగిస్తున్నారు. వీటి పనితీరు అద్భుతంగా ఉండటంతో భారత నౌకాదళం వీటిని పెద్ద సంఖ్యలో కొనుగోలుకు ప్రతిపాదించింది.

# చైనా శ్మశానాల్లో శవాల గుట్టలు

## మరణాలు లెక్కించే నిబంధనలు మార్చిన చైనా

**చైనా, డిసెంబరు 21:** చైనాలో కరోనా వైరస్ మళ్లీ పంజా విసురుతోంది. జీరో కొవిడ్ నిబంధన ఎత్తివేశాక వేల సంఖ్యలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులన్నీ రోగులతో నిండిపోయాయి. వచ్చే మూడు నెలల్లో చైనాలో 60శాతం మందికిపైగా కరోనా బారిన పడతారని అమెరికా అంటు వ్యాధుల నిపుణుడు ఎరిక్ ఫిగెల్ అంచనా వేశారు. అదే సమయంలో కరోనా వల్ల చైనాలో పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయని వార్తలు వస్తున్నాయి. ప్రధాన నగరాల్లోని శ్మశానవాటికలకు రోజుకు వందలాది మృతదేహాలు వస్తున్నాయని పలు వార్తా సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే చైనా దేశం మాత్రం మరణాలను దాచే ప్రయత్నం చేస్తోంది. వైరస్ కారణంగా మరణాలను నమోదు చేయడానికి ఉపయోగించే ప్రమాణాలను మార్చిన తర్వాత ఈ నెల 20న కరోనా వల్ల ఒక్క వ్యక్తి కూడా మరణించలేదని చైనా బుధవారం వెల్లడించింది. చైనా ప్రభుత్వం ప్రకారం వైరస్ వల్ల కలిగే శ్వాసకోశ వైఫల్యంతో నేరుగా



మరణించే వారిని మాత్రమే కరోనా మరణ గణాంకాల కింద లెక్కిస్తారు. అంటే వైరస్ ఇతర ప్రభావాల కారణంగా సంభవించే చాలా మరణాలు ఇకపై కరోనా లెక్కల్లోకి రాబోవు. ప్రస్తుతం అనేక దేశాల్లో వైరస్ ఒక కారకంగా లేదా సహకారిగా ఉన్న ఏదైనా మరణాన్ని కొవిడ్ మరణంగా పరిగణించాలని మార్గదర్శకాలు ఉన్నాయి. ఆకీన చైనా మాత్రం మార్గదర్శకాలు మార్చి కరోనా మరణాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. కరోనా వల్ల బీజింగ్‌లో సోమవారం ఐదుగురు చనిపోయినట్లు వెల్లడించగా, మార్గనిర్దేశకాలు మార్చిన తర్వాత మంగళవారం ఒక్కరు కూడా మరణించలేదని తెలిపింది. అయితే ఓవరాల్‌గా వైరస్ వల్ల ఇప్పటి వరకు 5,241 మరణాలు సంభవించినట్లు ఆ దేశ జాతీయ ఆరోగ్య కమిషన్ ప్రకటించింది. మరోవైపు దేశంలో తాజాగా 3,101 కొత్త కేసులు నమోదయ్యాయి. దాంతో ప్రస్తుతం కేసుల సంఖ్య 3,86,276కి చేరుకుంది.

# ఎట్టకేలకు కురబలకోట రైల్వే టిఎస్‌ఎస్‌కు విద్యుత్ సరఫరా ప్రారంభం



132 కెవి విద్యుత్ చార్జ్ చేయబడిన కురుబలకోట రైల్వే టిఎస్ఎస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 21 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో నత్తనడకన సాగుతున్న రైల్వే ట్రాక్షన్ సబ్ స్టేషన్ (టిఎస్ఎస్) నిర్మాణం పనులకు గ్రహంపీడటంతో పనుల వేగం పుంజుకుంది. సీమ విద్యుత్ రైలు మార్గాల ప్రజాక్టులకు గ్రహణం.. శీర్షికన రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖలో తీరును ఎండగడుతూ వార్త దినపత్రిక ఈ ఏడాది ఆగస్టు 23న వార్తాంశాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఇందుకు స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే విద్యుత్ ప్రాజెక్టుఉల, వాటినిర్మాణం స్థితిగతులపై సమీక్షించి, రైల్వే విద్యుత్ ప్రాజెక్టు పనులను సత్వరం పూర్తి చేయాలని ఈమేరకు ఆయన ఆదేశించారు. దీంతో రాష్ట్ర ఎపి ట్రాన్స్‌కో, ఆర్‌పి గోయెంక, కెఇసి గ్రూప్ సంస్థలు పూర్తి స్థాయి నిబంధనలు మేరకు, మదనపల్లె గ్రిడ్ సబ్ స్టేషన్ నుంచి 6 కిలోమీటర్ల పొడవుగల రైల్వేట్రాక్షన్ విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ఈ నెల 12, 13 తేదీల్లో పూర్తి చేశారు. విద్యుదీకరణ పనులు పూర్తై వారం రోజులైనా రైల్వే శాఖ విద్యుత్ సరఫరా కల్పించకపోవడంతో ఈ మార్గంలో తిరిగే
అనేక రైళ్లు ఇంజన్లతోనే నడుస్తున్న విషయాన్ని రైల్వే బోర్డు చైర్మన్ వికె.త్రిపాఠి, ట్రాక్షన్, రోలింగ్ స్టాక్ సభ్యుడు సుదన్శు శర్మలు తీవ్రంగా పరిగణించి, పనులు పూర్తైన విద్యుదీకరణ ప్రారంభించక పోవడంతో చివాట్లు పెట్టినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. దీంతో బుధవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో కురబలకోట ట్రాక్షన్ సబ్ స్టేషన్‌కు 132 కెవి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు.

# విశ్వమానవాళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తు - గవర్నర్ బిశ్వభూషణ్



**విజయవాడ.డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:**విశ్వమానవళి శాంతి,సమాధానంతో ఉండాలని ఆశించిన అత్యున్నత మహానుభావుడు ఏసు క్రీస్తని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.బుధవారం జాతీయ క్రైస్తవ మండలి.మేథావుల పోరం,సామాజిక కార్యకర్తలు ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను,సనవాధర్మాన్ని పెంచడానికి క్రీస్తు శ్రమించారని, తన ప్రాణాలను బలిపెట్టారన్నారు. ఎన్‌సీసీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపింది.అందరికి హరిచందన్ క్రిస్మస్ మంచి చేయాలని ఆకాంక్షించారు.ఎన్‌సిసి నాయకులు డాక్టర్ జార్జిముల్లర్,ఇవాంజలిస్టు ఆళ్ళగడ్డ ప్రభాకర్, జాన్‌పాల్, జాషువా డానియల్, రెవెన్యూ సాల్మన్‌రాజు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నారు.అనంతరం రాజ్‌భవన్ వెలుపల వారు విలేకరులతో మాట్లాడుతూ క్రీస్‌మస్ సందర్భంగా ప్రార్దన చేసేందుకు గవర్నర్‌ను కలుసుకున్నామన్నారు.గవర్నర్ అత్యంత లౌకికవాదన్నారు.మానవతా విలువలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారన్నారు.ఆయన చూపిన ఆదరణ మరువలేనిదన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

# సిఎం జగన్ పుట్టినరోజు సంబరాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బుధవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినాన్ని శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి సంబరాలుగా, పండగగా జరిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిరుపేదలకు సహాయక కార్యక్రమాలు చేపట్టారు.వారం రోజుల పాటు వారోత్సవాలను నిర్వహించిన శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి బుధవారం జన్మదిన సంబరాలను పండగ వాతావరణంలో నిర్వహించారు.వాడ వాడల్లో జనం భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి పట్టణంలోని వాడ వాడల్లో ముఖ్యమంత్రి జగనన్న ఫోటోలు రెప రెప లాడాయి. విద్యార్థులు వివిధ సంఘాలు పార్టీ అధినేతలు పాల్గొన్నారు.వైయస్ఆర్ విగ్రహం వద్ద రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేసారు. ఆయనతోపాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇక్కడ ముందుగా కేక్ కట్ చేసి పేదలకు అందించారు.ఇక్కడ వేలాది మంది పాల్గొన్నారు. అలాగే నిరుపేదలకు తోపుడు బండ్లు, పర్యావరణ పరిరక్షణకు చెట్టు నాటే సామాజిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. అలాగే పాఠశాల విద్యార్థులకు అవసర వస్తువుల్ని అందించారు. శ్రీకాళహస్తీశ్వరుని, కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పాటు ప్రజల అండ ఉందన్నారు.ప్రజల అండదదదండలతో జగనన్న ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని రాబోవు ఎన్నికల్లో ప్రజల సహాకారంతో విజయోత్సహం జరుపుకుంటారని వివరించారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు ప్రతిపక్షాలు ఏమి చేయలేవన్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ప్రజల ఖాతాలు సరాసరి సొమ్ములు వేసిన సందర్భాల్లేదని వివరించారు. అలాంటి మహోన్నత వ్యక్తి సుభిక్షంగా ఉండాలని జనం ఆశీర్వదిస్తున్నారని వివరించారు.

గృహ ప్రవేశాలు: జగనన్న జన్మదిన సంబరాల సందర్భంగా తొట్టంబేడు మండలంలోని బీడి కాలనీలో కొత్తగా నిర్మించిన ఇళ్ళలో 'గృహప్రవేశాలను' నిర్వహించారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సేవకు నిదర్శనం నేడు పేదల ఇళ్ళలో గృహ ప్రవేశాలన్నారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ చరిత్రలో లేని విధంగా 25వేల ఇళ్ళను జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు అందించారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి వివరించారు.ప్రజలు ఆశీస్సులందించాలని కోరారు.

పార్టీలో చేరిక:శ్రీకాళహస్తిలో వైకాపా పార్టీ రోజు రోజుకు బలం పెంచుకుంటుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.పట్టణంలోని ఆటో డ్రైవర్స్ యూనియన్‌కు చెందిన 300మంది పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కాగా 1998 డియస్‌సి విద్యార్థులు జగన ఫోటోకు పాలాభిషేకం జరిపారు. కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు జరిపారు. ఇదే ముఖ్యమంత్రి తీరుకు నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తీశ్వరాయల ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉన్నం వాసుదేవనాయుడు, మండలాధ్యక్షురాలు నిర్మలమ్మ, వక్స్ బోర్డు చైర్మెన్ షేక్‌సిరాజ్‌బాషా, మాజీ మండలాధ్యక్షుడు కోవి.చంద్రయ్యనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు జడ్‌పిటిసి అర్చనాదేవి, మండల ఉపాధ్యక్షురాలు మల్లికమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న బాటలో జగనన్న అడుగులు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

## ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో విశేష సేవా కార్యక్రమాలు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి బాటలో నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అడుగులువేస్తూ అత్యద్భుతంగా దేశం గర్వించే రీతిలో సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎఎస్ఆర్‌సిపి యువనేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉదయభాను-విమలాభాను దంపతులు పలు సేవా కార ్యక్రమాలను ప్రారంభించి కార్యకర్తలను, ప్రజలను అలరించారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, పఠాన్ హాఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, పట్టణ వైసిపి అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, పలువురు వైసిపి నాయకులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. పట్టణంలోని ఉక్కు కళావేదికలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఉదయభాను దంపతులు ప్రారంభించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం కరోనా కష్టకాలంలో సైతం సంక్షేమ పథకాలు ఎక్కడా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించటం జరిగిందన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూలులో ప్రభుత్వం విద్యార్థులకు ఏర్పాటుచేసిన రూ.15 వేల విలువైన ట్యాబ్‌లను పంపిణీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్స్‌ను విద్యార్థులకు అందజేయటం చారిత్రాత్మక విషయమని కొనియాడారు. అలాగే సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. తదనంతరం ఆర్టీసి బస్‌స్టేషన్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన సై ్మల్ హాస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఉదయభాను ఆధునిక సౌకర్యాలతో కూడిన మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రిని ఏర్పాటుచేయటం హర్షనీయమని నిర్వాహకులను అభినందించారు. తర్వాత సిఎం జన్మదిన వేడుకల్లో భాగంగా 500ల మంది మాలధారులైన అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం (సద్ది) పంపిణీచేశారు. కార్యక్రమాల్లో నాయకులు,
మున్సిపల్ కౌన్సిలర్లు, శ్రీకాంత్, లాహోరి బద్దునాయక్, వేల్పుల రవికుమార్, వేల్పుల పద్మకుమారి, భూక్యా రాజా, కాటేపల్లి రవి, డి రామకృష్ణ, విజయ్, గుత్తా శంకరరావు, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, విమల దంపతులు, కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనేత-కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్

# మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లర్లు,అరాచకాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు



గవర్నర్‌కు వినతి పత్రం అందజేస్తున్న టిడిపి నేతలు

**విజయవాడ,డిసెంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్లల్లో చోటు చేసుకున్న అల్లరులు,అరాచకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు పిర్యాదు చేసారు.విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలుసుకున్న టీడీపీ నేతలు మాచర్ల ఘటనకు సంబంధించి ఫోటోలు,వీడియోలు గవర్నర్ హరిచందన్‌కు నాయకులు అందజేసారు.దీనిపై అధికారుల ద్వారా విచారణ జరిపిస్తామని తెలిపారు.టీడీపీ నేతలు వర్ల రామయ్య,నక్కా ఆనందబాబుతో పాటు ఆలపాటి రాజా,కొల్లు రవీంద్ర, బొండా ఉమామహేశ్వరరావు తదితరులు గవర్నర్‌ను కలుసుకున్నవారిలో ఉన్నారు.అనంతరం వారంతా రాజ్‌భవన్ వెలుపల విలేఖకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా మారారన్నారు.వారి సహకారంతో మాచర్లలో దారుణాలు జరిగాయన్నారు.అధికార పార్టీ అరాచకాలను ఆధారాలతో గవర్నర్‌కు చూసించారన్నారు.
తాము వాస్తవాలను ఆధారంతో చూపడంతో గవర్నర్ జరుగుతున్న దుర్మార్గం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసారన్నారు.ఈ ఘటనపై ఆయన సానుకూల రీతిలో స్పందించారన్నారు.ఈ ఘటనలకు బాధ్యులపై చర్యలు ఆదేశాలు చేస్తామని చెప్పారన్నారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో సెమీ క్రిస మ్రస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్లు ఇన్నయ్య, చిన్నయ్య, శౌరిరాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం పా స్టర్లతో కలసి టిడిపి నేతలు కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఫాదర్ ఇన్నయ్య మాట్లాడతూ ప్రేమ,శాంతి,కరుణ,యేసుక్రీస్తు సందేశం,క్రైస్తవ్యం అనేది మతం కాదు జీవన విధానం నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటలు పాటిస్తే సమాజంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావుండదని ,ప్రపంచమంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. టిడిపి నేతలు మాట్లాడుతూ క్రైస్తవ ఓట్లతో అధికారంలోనికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక క్రైస్తవ సంక్షేమానికి పాటుపడకపోగా క్రైస్తవ సంస్థల ఆస్తులు దోపిడి చేస్తున్నారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా నాలుగేళ్ళలో నలుగురు క్రిస్టియన్లకు కూడా ఒక్క లోన్ ఇవ్వని జగన్‌రెడ్డి క్రిస్టియన్ ఉద్ధారకుడా? లోటు బడ్జెట్‌లో సైతం క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కోసం నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3450కోట్లు ఖర్చు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,నక్కా ఆనంద్‌బాబు,ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు,మాజీమంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్,రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు,క్రిస్టియన్ సెల్ కో-ఆర్డినేటర్ స్వామిదాస్,మాజీ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ మద్దిరాల ఇమ్మానియేల్,ఫాదర్ ఇన్నయ్య,ఫాదర్ చిన్నయ్య,ఫాదర్ శౌరిరాజు,పాస్టర్లు కృపానందం తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

# అంబటిని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలి

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ కు ఫిర్యాదు - పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి నేతల ఆందోళన - టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్ర

**మంగళగిరి, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** చనిపోయినవారికి భరోసా ఇవ్వాల్సింది పోయి,మృతుడికి వచ్చే పరిహారంలో వాటా డిమాండ్ చేయడం సిగ్గుచేటని టిడిపి బిసి సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆందోళన వ్యక్తంచేశారు.బాధితుడికి ప్రభుత్వం నుండి అందిన పరిహారం సొమ్ములో సగం ఇవ్వకుంటే ప్రభుత్వ పథకాలు ఆపేస్తామని దాడి చేస్తామని మంత్రి అంబటి రాంబాబు బెదిరించడం మానవ హక్కుల్ని హరించడమే అన్నారు.పరిహారం డబ్బులో వాటా ఇవ్వాలంటూ బిసి వర్గానికి చెందిన (వడ్డెర) మహిళలను వేదించిన అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమీషనర్‌కు టిడిపి నేతల పిర్యాదు చేశారు.ఫిర్యాదు చేసేందుకు వెళ్ళిన నేతలను పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకు దిగారు.ఆగస్టు 20న అనిల్ అనే యువకుడు సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేస్తూ చనిపోతే..ప్రభుత్వం నుండి వచ్చిన రూ.5లక్షల పరిహారంలో రూ.2.50లక్షలు డిమాండ్ చేయడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.ఇలాంటి అవినీతి పరుల్ని జగన్‌రెడ్డి వెనకేసుకురావడం పేదలకు అండగా నిలవడమా? అని నిలదీశారు.జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అంబటి రాంబాబును కేబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.మొన్నటికి మొన్న పుంగనూరులో రామచంద్రయాదవ్ ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు దాడిచేస్తే కనీసం చర్యలు లేవని,26మంది బీసీలను చంపేశారు.నడిరోడ్డుపై బీసీల పీకలు కోస్తుంటే జగన్‌రెడ్డి బీసీలను ఉద్ధరించానని చెప్పుకుంటున్నాడని ఎద్దేవ చేశారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్త నిరసనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.
కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి,బిసి నేతలు తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్,పేరేపి ఈశ్వర్,సింగం వెంకన ్న,మల్లెల ఈశ్వరరావు,మద్దిరాల గంగాధర్,ప్రసన్నాంజనేయ రాజు,వల్లూరు మధుబాబు,వేములకొండ శ్రీనివాసరావు,షేక్ బాబు,ఏడుకొండలు,గొడుగు శంకర్,తెలుగుమహిళా నేతలు మాల్పూరి సాయికళా ్యణి,వినీల,సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# అందరిదీ చదువు

≫ బాధవేస్తోందన్నారు. మనం పాఠ్య పుస్తకాలు ఇంగ్లీషులోనే ఇవ్వడం లేదు,ఇంగ్లీషు భాష అర్థం కావడానికి తెలుగు, ఇంగ్లీష్, హిందీతో పాటు దాదాపు 8 భాషల్లో పాఠ్యంశాలు ఉంటాయన్నారు. రూ,686 కోట్ల విలువైన 5,18,740 ట్యాబ్‌లు అందిస్తున్నామన్నారు.నెట్‌తో సంబంధం లేకుండా పాఠ్యంశాలు చూసే వెసులుబాటు కల్పించామన్నారు ఇందులో రూ.32వేల విలువ చేసే బైజూస్ ఆధునీక బోధన అంశాలుంటాయన్నారు. నా పుట్టిన రోజు నాడు నాకెంతో ఇష్టమైన చిన్నారుల భవిష్యత్తు కోసం మంచి కార్యక్రమంలో పాలు పంచుకోవడం దేవుడు నాకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.మన పిల్లలు అంటే మన తరువాత కుడా ఉండే మనమన్నారు. పిల్లలు బాగుండాలి తమకున్నా కుడా బాగా ఎదగాలని,తమ కన్నా మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాలని ప్రతి తల్లి,తండ్రి కోరుకుంటారన్నారు.పభుత్వ పాఠశాలల్లో 2018-19 విద్యాసంవత్సరంలో 37లక్షల మంది విద్యార్థులుంటే,ఇప్పుడు 42 లక్షల మంది ఉన్నారు,కోవిడ్ సంక్షోభపరిస్థితుల్లోను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మారిందన్నారు.విద్యాసంస్థల్లో సంస్కరణలు కచ్చితంగా అమలు చేస్తున్న అధికారులు,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.కేంద్ర విద్యాశాఖ పరిధిలో పాఠశాలల విద్య,అక్షరాశ్యతపై రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబందించి కేంద్ర ప్రభుత్వం 2020-21గాను పనితీరుపై గ్రేడింగ్ సూచీ(పీజీఐ)ని విడుదల చేసింది.రాష్ట్రా వారిగా పాఠశాల విద్యావ్యవస్థను విశ్లేషించేందుకు ఇది సాక్ష్యాధారిత ప్రత్యేక సూచికగా నిలుస్తోంది.ఈ గ్రేడింగ్‌లో ఆయా అంశాలకు సంబంధించి 70 ఇండికేటర్‌లు ప్రాతిపాధించిన 1000 పాయింటుల్లో ఏపీ 950 పాయింట్లు సాధించింది.ఇందులో ఏ రాష్ట్రానికి లెవెల్-1 దక్కలేదు,ఏపీకి లెవెల్-2 లభించింది.తదా ్వరా జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.ఈ సందర్భంగా అధికారులను,ఉపాధ్యాయులను సీఎం జగన్ అభినందించారు. గురువార తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలనలో ఉన్న ప్రభుత్వాలు పాఠశాలల్లో టీచర్లు లేని పరిస్థితులను కల్పించాయన్నారు. తమ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా ప్రాథమిక స్థాయి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.పాఠ్య ప్రణాళికల్లో మార్పులు చేసామన్నారు. పాఠశాల స్థాయిలో సెమిస్టర్‌లు వారిగా పుస్తకాలను విద్యార్థులకు అందిస్తున్నామన్నారు.పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను అమలు చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో విద్యార్థికి సులభ గ్రాహ్యంగా ఉండేందుకు పాఠ్యపుస్తకాలో ఆయా పాఠాలను తెలుగు,ఇంగ్లీషుల్లో పేజీలో ముద్రించి అందిస్తున్నామన్నారు.దీని వలన పాఠ్యపుస్తకం సైజు పెద్దది అవుతుందన్నారు. అందువలన సెమిష్టర్లు వారిగా పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు. ఈ విద్యాసంవత్సరం డిసెంబరులో రెండవ సెమిష్టర్ ప్రారంభమవుతుందన్నారు. ఐనప్పటికి విద్యార్థులకు ముందే పాఠ్యపుస్తకాలు రాలేదని విపక్షాలు,కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.వాళ్ల ఉద్దేశం పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం చదువులు అందుబాటులో ఉండకూడదు, మంచి విద్యావిధానంలో అమలు కాకూడదనేనని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు ఇచ్చే ఏకరీతి దుస్తుల సైజ్‌ను పెంచడానికి అనుమతినిస్తున్నామన్నారు.విద్యార్థులకు దుస్తులు కుట్టించుకునేందుకు ఇచ్చే కుట్టుకూలీని ప్రస్తుతం జతకు రూ.40 ఇస్తున్నామన్నారు.ఇకపై రూ.50 ఇస్తామన్నారు. బ్యాగుల విషయంలో కుడా మార్పులు తెస్తున్నామన్నారు.1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్థులకు మీడియం సైజు,ఆపై తరగతుల విద్యార్థులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా ఫ్రిజ్‌లు ఏర్పాటు చేసుకోవడం,ఇతర మంచి విధానాలను పాటించాలన్నారు.గుడ్లకు మార్కింగ్ చేసి అందించాలన్నారు.వారానికి సరిపోను గుడ్లు మాత్రమే తీసుకుంటున్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారుముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ఆయనకు వివరించారు.పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.నె.నాడు,నేడు కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రంలో నాడు,నేడు ద్వారా 15వేలకుపైగా పాఠశాలలను అభివృద్ధి చేసామన్నారు. నిజానికి మూడు, నాలుగేళ్ల పట్టేపనిని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండకూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూదన్నారు.కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే,మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు.
క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు.అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు.అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వహకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు.మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు.ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు.
ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు.ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పించామన్నారు..అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని సీఎం జగన్‌కు తెలిపారు.

# వాలీబాల్ విభాగంలో ప్రతిభకనపర్చిన విద్యార్థులు

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో ప్రతిభకనపర్చినట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎమ్ పమ్మిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన వివరిస్తూ వైఎస్ జగన్‌మోహనరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చిలకలూరిపేట నియోజక వర్గస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో పాఠశాల విద్యార్థులు వాలీబాల్ విభాగంలో ప్రతిభకనపర్చటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పిఇటి ఎమ్ మేరీశారోలు, విద్యార్థులను అభినందించటం జరిగిందన్నారు. గెలుపొందిన విద్యార్థులకు చిలకలూరిపేట మున్సిపల్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు విడదల రజని కప్పు మరియు 5వేల రూపాయల నగదు విజేతలకు అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, సర్పంచ్ షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# విజయబాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎంపీపీ మద్దూరి విజయబాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని



సొసైటీ బిల్డింగ్ ప్రాంగణంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటుచేయటం జరిగిందని, పల్నాడు బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మొత్తం 32మంది రక్తదానం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పాలూరి శ్రీనివాసరావు, నాయకులు ఎరుగూటి వేణుగోపాలరెడ్డి, మద్దూరి సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, గుల్లకుంట కోటిరెడ్డి, బ్లడ్‌బ్యాంక్ డైరెక్టర్ కుర్రా జానకీరామయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గౌస్, పార్టీ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా దృక్పదం కలిగి ఉండాలి

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మంచి మనస్సు కలిగి సేవా దృక్పదం కలిగి అందరూ పనిచేయాలని, ప్రతి తల్లి తమ బిడ్డలను చక్కగా పెంచాలని, వారికి ప్రభువు యొక్క దివ్య సందేశాన్ని అందించాలని, అందరికి ప్రభువు అశీస్సులు ఉండాలని పల్నాడు జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారిణ జి



శోభారాణి, డిప్యూటి డిఎమ్‌హెచ్ఒ టి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని ప్రాధమిక అరోగ్య కేంద్రంలో నిర్వహించిన సెమీ క్రిస మ్మస్ వేడుకలలో వారు ముఖ్య అతిధిలుగా పాల్గొన్ని కేక్‌కట్‌చేసి అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్దానిక వైద్యులు అర్ గోపీ నాయక్, డాక్టర్ ఎస్ హెచ్ శా ్యంసన్, ప్రసాద్‌నాయక్, పిహెచ్‌సి గణపవరం సఎస్ పున్నారావు, సిహెచ్ఒ, అరోగ్య పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీరు మార్చుకోని దేవాదాయశాఖ అధికారులు

**విజయపురిసౌత్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ శ్రీ దత్త జయంతి ఉత్సవాలు ఎత్తిపోతలలో మొక్క 7,8 తేదీలలో జరిగాయి. అప్పుడే అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు ప్రజల ముందు ఉంచిన 'వార్త దిన పత్రిక'లో ప్రచురించిన విషయం విదితమే. అయినా ఇప్పటికీ రూటు మార్చుకొని దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సిబ్బంది పని తీరుపై పలువురు భక్తులు, గ్రామస్తులు మండి పడుతున్నారు. దత్త జయంతి ముగిసి 15 రోజులు గడుస్తున్నా ఎక్కడి చెత్త అక్కడే ఉండి మెట్ల వెంట వచ్చే భక్తులకు దుర్వాసన వెదజల్లుతుంది. దారి పొడవునా తిని పడవేసిన విస్తరాకులు, పారేసిన అన్నం, కొబ్బరిచిప్పలు గుడిని ఆనుకొని ఉండటాన్ని చూసి కొందరు భక్తులు విస్మయానికి లోనై దేవుడా ఏమిటి ఈ ఖర్మ అని కొందరు భక్తులు ఆవేదన చెందుతున్నారు. కనీసం దేవాదాయశాఖ అధికారులు ఆ రోజు నుండి ఈ రోజు వరకు కన్నెత్తి చూడకపోవటం ఇక్కడ ఉన్న పరిస్థితికి నిలువెత్తు నిదర్శనం. 'వార్త దినపత్రిక'లో ప్రచురించి 15 రోజులు గడిచినా ఇప్పటికీ దేవాదాయశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం గమనార్హం. దేవాదాయ ఆలయ ప్రాంగనం పూర్తిగా చెత్త చెదారంతో నిండిపోయి దుర్వాసన వస్తుంది. కనీసం వాటిని తొలగించటానికి సిబ్బందిని నియమించకపోవటం విడ్డూరం. ఇప్పటికైనా దేవాదాయశాఖ ఉన్నతాధికారులు విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.



# ఏఎన్‌యులో సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబరు21, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. డైక్‌మన్ ఆడిటోరియంలో నిర్వహించిన సమావేశంలో వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ పట్టేటి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభ్యున్నతికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అందుకు పేద, బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తు వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేలా పాలన అందిస్తున్నారన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి ఆయన చేస్తున్న కృషి అనిర్వచనీయం అన్నారు. ఇంగ్లీష్ విద్య, సిబిఎస్ఇ సిలబస్, ఎన్ఇపి-2020, నాడు నేడు, అమ్మఒడి, ట్యాబ్‌ల పంపిణీ, ల్యాప్‌టాప్‌లు ఇలా విద్యా రంగానికి ఎక్కువ శాతం నిధులు కేటాయించి విద్యా రంగంలో రాష్ట్రాన్ని అత్యున్నతంగా



తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. మార్క్సిజం, జ్యోతిరావు పూలే బాట, అంబేద్కర్ ఆశయ సాధనలను పరిగణలోకి తీసుకుని రాష్ట్రానికి స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని వివరించారు. కృషి పట్టుదల, అంకితభావం, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం గొప్ప విషయమన్నారు. ఇటువంటి సుగుణాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. రెక్టార్ వరప్రసాదమూర్తి మాట్లాడుతూ సీఎం జగన్ నూరేళ్ళు ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆచార్య శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్స్ పాల్‌కుమార్, ప్రమీళారాణి, సిద్దయ్య, ఓఎస్‌డి ఆచార్య సునీత, కోఆర్డినేటర్లు ఉదయకుమార్, సోమశేఖర్, కిరణ్మయి, హరిబాబు, బ్రహ్మాజీరావు, నాగకిషోర్, రవిశంకర్ రెడ్డి, సిఇ నర్సారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, వికాస అధ్యక్షుడు టి.అనీల్‌కుమార్, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఏఇ కంకణాల సుబ్బారావు, అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థి సంఘ నాయకులు ఏర్పాటు చేసిన భారీకేక్ కట్‌చేశారు.

**ప్లానిటేషన్ కార్యక్రమం** వర్సిటీలో బుధవారం ప్లానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం కూడలిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వీసి రాజశేఖర్, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, కోఆర్డినేటర్లు, విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నాదెండ్ల యంపిడిఓ కార్యాలయంలో ఎస్‌డిజి పై సమీక్ష కార్యక్రమం

**నాదెండ్ల, డిసెంబర్21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో ఎస్‌డిజి పై సమీక్ష కార్యక్రమం యంపిడిఓ జాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుదవారం కార్యాలయంలో జరిగిన సమావేశానికి యంపిడిఓ షేక్ జాకీర్‌హుస్సేన్ అద్యక్షత వహించి ఎస్‌డిజి గురించి సమీక్ష నిర్వహించి పలు సూచనలు



చేశారు. ఎస్‌డిజి కార్యక్రమం మహిలా పోలీసులు, సంక్షేమ అసిస్టెంట్లు అందరూ కోఆర్డినేషన్‌తో చేయాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయితీవార్డు సెక్రటరీలు,మహిళా పోలీసులు, సంక్షేమఅసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్ శ్వేత, సిడిపిఓ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందివ్వాలి

### : ప్రజా సంఘాల డిమాండ్

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** యడవల్లి గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం దళిత రైతులు పొలం దున్ని విత్తనాలు నాటారు. బుధవారం దళత రైతులు, మహిళలు వారి వారి పొలాలలోకి వెళ్లి వ్యవసాయాన్ని ప్రారంభించారు. అఖిలపక్ష పార్టీలు, కెవిపిఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో యడవల్లి రైతులు ర్యాలీగా వెళ్లి భూమిసాగు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ యడవల్లి దళిత రైతుల సమస్యలు అందరికి విదితమేనని, సంబందిత పూర్వా పరాలను తెలియచెప్పారు. రైతులను రాష్ట్ర



ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యడవల్లి దళిత రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందించాలని, లేని పక్షంలో వారి భూములను వారికి అప్పగించాలని డిమండ్‌చేశారు. వైసిపి ప్రభుత్వంలో ఆర్‌టిఐ యాక్ట్‌కూడా పనిచేయటంలేదన్నారు. ఈ కార్యక్రమంలో కులవివక్ష వ్యతిరేక పోరాటసమితి మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి సుబ్బారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై రాధాకృష్ణ, సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు హనుమంతరెడ్డి, ఎస్ ఆంజనేయనాయక్, గుంటూరు జిల్లా ప్రజా నాట్యమండలి సిద్దిరాజు, కెవిసిఎస్ సహాయ కార్యదర్శి ఎంవి విల్సన్, ఏ లక్ష్మీశ్వరరెడ్డి, పల్నాడు సంఘ అధ్యక్షుడు కే రోశయ్య, కామినేని రామారావు, సిలారు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి యం రాధాకృష్ణ, జనక్రాంతి పార్టీ రాష్ట్ర అద్యక్షుడు షేక్ గౌస్, సిఐటియు పల్నాడు ఉపాధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు, సాతులూరు లూతర్, బాలకృష్ణ, మహేష్, రాజ్‌కుమార్, సాతులూరి బాబు, బి కోటానాయక్, యడవల్లి దళిత రైతులు, కట్టుబడివారిపాలెం దళిత రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# రోటరిక్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో జయహో అల్లూరి

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** రోటరిక్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో జయహో అల్లూరి కార్యక్రమం నిర్వహించారు. బుధవారం వలపర్ల గ్రామంలో ఈ కార్యక్రమం క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, చరిత్ర ఉపన్యాసకుడు తోటకూర వెంకటనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జీవితం విద్యార్థులకు ఆదర్శమని, అల్లూరి



పోరాటస్ఫూర్తిని పొంది విద్యార్థులు పోరాట పటిమను పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత క్రమశిక్షణకు అల్లూరి స్ఫూరి_ అని తెలిపారుఈ కార్యక్రమంలో జూనియర్ కాలెజి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాద్యాయులు, ఉపాద్యాయునీలు, రోటరిక్లబ్ మార్టురు సభ్యులు పాల్గొన్నారు.

# పివి రమణకుమార్‌కు తెలుగు రచయితల మహసభలకు ఆహ్వానం

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత పివి రమణకుమార్‌కు విజయవాడలో జరిగే తెలుగురచయితల మహసభలకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో జరిగే ఈ సభకు దేశ, విదేశాలనుండి ప్రముఖ రచయితలు హజరవుతున్నారన్నారు. కాగా పివి రమణకుమార్ అనేక కథలు, నవలలు రాయడంతో పాటు పలు బహుమతులు కూడా అందుకున్నారు. పివి రమణకుమార్‌కు ఆహ్వానం అందటం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు ఆయనను అభినందించారు.



# రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ విభాగం విద్యార్థులు

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగము అధ్వర్యంలో విద్యార్దులు రక్తదాన శిబిరంలో బుధవారం పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివి నాగాంజనేయులు పర్యవేక్షణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి జన్మదినం సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్ష ంలో రెడ్‌క్రాస్ సొసైటీ, జిజిహెచ్ సంయుక్తంగా



నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఎమ్‌బివి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎమ్ కిషోర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు రక్తదానం చేసిన విద్యార్దులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ విభాగ అధికారి జయరావు మిరియాల తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు ఆధ్వర్యంలో సిఎం జన్మదిన వేడుకలు

**యడ్లపాడు, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు అధ్వర్యంలో సిఎమ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరంతరం



రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీఎమ్ ఇటువంటి జన్మదిన వేడుకలు అనేకం జరుపుకోవలని అకాక్షించుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ కె సాంబశివరావు, విఆర్‌వో జయరాజ్, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** పాలనను ప్రజల చెంతకు చేర్చేందుకు వారధిలా పనిచేస్తున్న ఉద్యోగులు,టీచర్లు తదితరుల పట్ల ప్రభుత్వం బాధ్యతయుత, జవాబుదారీ,పారదర్శక,స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం విజ్ఞప్తిచేస్తుంది. సమావేశంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వం తమదన ప్రకటించుకున్న ప్రభుత్వం ఉద్యోగుల యడల నిర్లప్త,నిర్లక్ష్య దోరణి ప్రదర్శిసు _ందనడానికి ఈ మూడున్నరేళ్ళలో ఎన్నో ఉదంతాలు సాక్ష్యాలుగా నిలిచాయన్నారు.పదో తేదీలోపు జీతాలు పడితే



చాలనుకునే దుస్థితి ఉందని,నెలలో మూడవ వారానికి కూడా అందరికీ జీతాలు పించన్లు పడే పరిస్థితిలేదన్నారు.పెన్షనర్స్ సంఘం నాయకులు లూకాల మురళీకృష్ణ మాట్లాడుతూ ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై కేసులు అరెస్టులు,బారికేడ్లు,ముళ్ళకంచెలతో ప్రభుత్వం యుద్ధం ప్రకటిస్తుందన్నారు.ఉద్యోగుల కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు హామీ విషయంలో రాష్ట్రప్రభుత్వం మాట తప్పిందన్నారు.సమావేశంలో న్యాయవాది అవధానుల హరి,చంద్రశేఖర్,వెంకటరత్నం ప్రసంగించారు.

# అంగరంగ వైభవంగా సిఎం జన్మదిన వేడుకలు

### - రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేడుకలను అంగరంగ వైభంగా నిర్వహించారు. పట్టణంలో పలుచోట్ల అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, తదితర సేవా కార్యక్రమాలను వైసిపి అభిమానులు, కార్యకర్తలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని పాల్గొని అన్నదాన కేంద్రాలను, రక్తదాన శిబిరాలను మరియు భారీ కేక్ కటింగ్ తదితర కార్య క్రమాలను ఆమె ప్రారంభించి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. బుధవారం పట్టణంలో వైసిపి కార్యాలయంలో భారీ కేక్‌ను మంత్రి విడదల రజిని కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్న నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ భగవంతుని ఆశిస్సులు జగనన్నకు మెండుగా ఉండాలని కోరారు.



అనంతరం సర్వమత ప్రార్దనలు చేయించారు. పార్టీ కార్యాలయం నుండి బైక్ ర్యాలీతో శ్రీనివాస కళ్యాణ మండపంలో ఎర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. మం త్రి రజినీతోపాటు భారీగా నాయకులు, కార్యకర్తలు కూడా రక్తదానం చేశారు. అనంతరం వైసిసి పార్టీ నాయకులు, అభిమానులు ఎర్పాటు చేసిన అన్నదాన శిబిరాలలో పాల్గొని అన్నదానం నిర్వహించారు.మంత్రి విడదల రజిని చేతులమీదుగా 8వ వార్డులో వైయస్ఆర్ విగ్రహం వద్ద ఎర్పాటుచేసిన ఆన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా 10వ వార్డులో బీసి సంక్షేమసంఘం, నాయిబ్రహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని దుప్పట్లు పంపిణీచేశారు. కళామందిరె సెంటర్‌లో వైయస్ఆర్‌సిపి నాయకులు ఎర్పాటుచేసిన కేక్‌ని కట్‌చేసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విశ ్వనాథ్ సెంటర్‌లో వైయస్ఆర్‌సిసి నాయకులు ఎర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి అన్నదానం నిర్వహించారు. అనంతరం అడ్డరోడ్డు సెంటర్‌లో వైసిపి నాయకులు ఎర్పాటుచేసిన కేక్ కట్‌చేసి అన్నదాన కేంద్రాన్ని ప్రారంభించి అన్నదాన కార్య క్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని మండలాల నాయకులు, ఏరియా వైద్యశాల రక్తనిధి నరసరావుపేట అధికారులు పాల్గ్గొన్నారు.

**వైయస్ జగన్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో**

రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని జ్ఞానేశ్వర ఫౌండేషన్ అధినేత షేక్ జాన్‌సైదా ఆకాంక్షించారు. బుధవారం విశ్వనాథ్ సెంటర్‌లో వైయస్ జగన్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఎర్పాటుచేసిన వేడుకలలో జాన్‌సైదా ముఖ్యఅతిధిగా పాలొ గ్ని భారీకేక్‌ను కట్‌చేసి అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ సందర్భంగా జాన్‌సైదా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు



తెలియచేశారు. ఈ కార్యక్రమంలో15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైయస్ఆర్‌సిసి నాయకులు గొంటు శ్రీనివాసరెడ్డి, సొలస బివిరెడ్డి, షేక్ కరిముల్లా, ఎంవి రత్నారెడ్డి, షేక్ కాలేషావలి, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,షేక్ మోహిద్దిన్, బేరింగ్ కాలేషావలి, యూసుబ్‌వలి తదితరులు పాల్గొని ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

# టిడిపి ముస్లిం నేత షేక్ ఇబ్రహీం హత్య దారుణం

### : టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:**

టిడిపి ముస్లిం నేత షేక్ ఇబ్రహీం హత్య దారుణమని టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా అన్నారు. బుదవారం నరసరావుపేటప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇబ్రహీం హత్యను ఖండించారు. షేక్ ఇబ్రహీం మసీదు ఆస్తుల సంరక్షణ కోసం పొరాడుతున్నారని అటువంటి వ్యక్తిని హత్య చేయటం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వంలో మైనారిటీలపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆమె నంద్యాలలో ముస్లిం కుటుంబం ఆత్మహత్య చేసుకున్న సంఘటనుతెలియచేశారు. నడిరోడ్డుమీద అతి కిరాతకంగా మైనారిటి నాయకుడిని చంపటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు,తెలుగుదేశం పార్టీ మహిళానాయకులు, కార్యకర్తలు, నరసరావుపేట టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అన్నివిధాలుగా తెదేపా అండగా ఉంటుంది

**చిలకలూరిపేట, డిసెంబర్21, ప్రభాతవార్త:** ప్రజలకు అండగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి అండగా ఉంటారని 19వ వార్డు టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం రాత్రి 19వ వార్డులో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో "ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి " కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ క్యాలెండర్‌ని పంపిణీచేశారు. వార్డు ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పనితీరు, సమస్యలపై 9261292612కు మిస్‌డ్‌కాల్




ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ప్రజల పక్షాన పోరాడేందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి ఆధ ్వర్యంలో పోరాటానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి పఠాన్ సమద్‌ఖాన్, నియోజకవర్గ మైనారిటి సెల్ అధ్యక్షుడు షేక్ జానిభాష, 19వ వార్డు అధ్యక్షు, కార్యదర్శులు అబ్దుల్లాభాష, ఎసుబాబు, అబ్దుల్ రజాక్, ఆర్ రమేష్, ఎ సాంబశివరావు, మహిళా నాయకులు సయ్యద్ ఆయేషాబేగం, ఐటిడిపి నాయకులు మారెళ్ల అప్పారావు, మండవ వెంకటరావు, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలొ గ్న్నారు

# ప్రజల భాదలు వైసిపి ప్రభుత్వానికి పట్టవా?

### : నాదెండ్ల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ

**నాదెండ్ల, డిసెంబర్21, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు వైసిసి ప్రభుత్వానికి పట్టవా అని తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు బుధవారం మండల కేంద్రమైన నాదెండ్లలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎవి రమణను కలిసి పలు సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా బండారపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రెండు సంవత ్సరాల క్రితం మంత్రి విడదల రజిని అట్టహసంగా జగనన్న కాలనీ ప్రారంభించారని, లబ్దిదారులకు సగంమందికి పట్టాలిచ్చి మిగితా వారికి ఇంతవరకూ పట్టాలు ఇవ్వలేదన్నారు.



ఇచ్చిన పట్టాల తాలూకు స్దలాలు ఎక్కడున్నాయోకూడా తెలియన అయోమయంలో లబ్దిదారులు ఉన్నారన్నారు. అయినప్పటికి ప్రభ్వుత్వం పట్టించుకోలేదన్నారు. అదేవిదంగా రేషన్ కార్డుల కోరకు అనేకమంది ధరఖాస్తు చేసుకుంటే రేషన్ కార్డులు ఎప్పుడు ఇస్తారు అని వాలంటీర్లను అర్జిదారులు అడిగితే ఇప్పుడురావు అని తెగేసి చెప్తున్నారన్నారు. అర్హత ఉండి ఓటు కార్డుకు ధరఖాస్తు చేసుకుంటే తిరస్కరించారని కారణాలు కూడు తెలుపలేదన్నారు ఈ సందర భ్ంగా పలు సమస్యలను ఆయన తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన తహసిల్దార్ మాటా ్లడుతూ అన్ని సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ జిడిసిసి బ్యాంక్ ప్రెసిడెంట్ నల్లబోతు హరిబాబు, అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని సాతులూరు గ్రామ ప్రజలు పాలొ గ్న్నారు.

## విస్తృత పరిధిలో జీవిత బీమా

**గుంటూరు విద్య, డిసెంబర్ 21, ప్రభాతవార్త :** జీవిత బీమా సంస్థల్లో ఒకటైన ఏఐఏ లైఫ్ ఇన్సురెన్స్ తమ విస్తృతశ్రేణి జీవిత బీమా పరిష్కారాలను మరింతగా విస్తరిస్తూ వినూత ్నమైన వెల్‌నెస్ ప్రోగ్రామ్ టాటా ఏఐఏ వైటాలిటి ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఇది తమ రైడర్ ప్యాకేజీలు,వైటాలిటి ప్రొటెక్ట్,వైటాలిటీ హెల_్త్ ద్వారా లభ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణతో ఏఐఏ భారతదేశంలోని వినియోగదారులకు ప్రసిద్ధి చెందిన వైటాలిటి ప్లాట్‌ఫామ్‌ను పరిచయం చేసిందని తెలిపారు.




# రెండోటెస్ట్‌కు తాత్కాలిక కెప్టెన్ దూరం

## ప్రాక్టీస్‌లో రాహుల్ మోచేతికి గాయం

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో రెండోటెస్ట్‌కుముందు టీమిండియాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయాలతోయువపేసర్ నవ్‌దీప్‌సైని, కెప్టెన్ రోహిత్‌శర్మలు మ్యాచ్‌కు దూరం కాగా కొత్తగా తాత్కాలిక కెప్టెన్ కెఎల్‌రాహుల్ కూడా దూరం అవుతున్నాడు. బుధవారం ప్రాక్టీస్‌లో రాహుల్‌చేతికి తీవ్ర గాయం అయినట్లు తెలిసింది. గురువారం ప్రారంబించే రెండోటెస్ట్ ఆడటంపై సందేహాలున్నాయి. ఒకవేళ రాహుల్‌దూరం అయితే వైస్‌కెప్టెన్ ఛతేశ్వర్‌పుజారా కెప్టెన్‌గా జట్టును నడిపిస్తాడు. రాహుల్‌స్థానంలో యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వస్తున్నాడు. టీమిండియా బ్యాటింగ్‌కోచ్ విక్రమ్‌రాథోడ్‌మాత్రం రాహుల్ రెండోటెస్ట్ ఆడతాడని చెపుతున్నాడు. రెండోటెస్ట్ నేపథ్యంలో మాట్లాడిన రాథోడ్ కెఎల్‌రాహుల్ గాయంపై కీలక వ్యాఖ్యలుచేసాడు. గాయం పెద్దదేమీ కాదని, ఫిట్‌గానే ఉన్నాడని, డాక్టర్లుపరిశీలిస్తున్నారని, మ్యాచ్‌లోపులోపు పూర్తిగా కోలుకుని జట్టులోకి రాగలడని ధీమా వ్యక్తంచేసాడు. రాథోడ్ కారణంగానే రాహుల్ గాయపడినట్లు తెలుస్తోంది. ప్రాక్టీస్ సెషన్‌లో విక్రమ్ త్రోడౌన్స్‌ను రాహుల్ ఎదుర్కొన్నాడు. ఈక్రమంలోనే బంతి రాహుల్ మోచేతికి బలంగా తాకింది.

దాంతో నొప్పితో విలవిలాడిన రాహుల్ వెంటనే ఫిజియోలవద్దకు వెళ్లాడు. ఈపర్యటన ప్రారంబానికి ముందే మహ్మద్‌షమీ, రిషబ్ పంత్, రవీంద్రజడేజాలు గాయాలతో జట్టుకు దూరంకాగా దీపక్‌చాహర్, రోహిత్‌శర్మ, రెండోవన్డేలో గాయపడ్డారు. రెండోటెస్ట్‌కుముందు నవ్‌దీప్‌సైనీ, కెఎల్‌రాహుల్‌లు గాయాలపాలయ్యారు.

# ఆ ఇద్దరిపైనే సీఎస్కే ఫోకస్



**కోచ్చి:** ఐపిఎల్ 2022 సీజన్‌లో టోర్నీలో 9వ స్థానిలో నిలిచిన చెన్నై సూపర్‌కింగ్స్ వచ్చే ఎడిషన్‌లో టైటిల్ నెగ్గాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. బెస్ట్ టీమ్ కాంబినేషన్‌ను సెట్‌చేసుకోడానికి ఈనెల 23న నిర్వహించనున్న మినీ వేలం సీఎస్కేకు కీలకం కానుంది. గతనెలలో కఠిననిర్ణయాలు తీసుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ జట్టును బలోపేతంచేసుకోవడంకోసం వేలంలో నాణ్యమైన ఆటగాళ్లను ఎంపికచేసుకోవాల్సిన అవసరం ఉంది. నిలకడగా ఆడుతున్న ప్లేయర్లను సూపర్‌కింగ్స్‌వేలంలో టార్గెట్‌చేయనున్నది. విజయ్ హజారే ట్రోఫీలో నారాయణ్ జగదీశన్ మంచి ఫామ్లఓ ఉన్నాడు. 8 మ్యాచ్‌ల్లో 125కిపైగాస్ట్రైక్‌రేట్‌తో 830 రన్స్‌చేసిన జగదీశన్ ఐదు సెంచరీలు నమోదుచేసాడు. తమిలనాడుక్రికెటర్ లిస్ట్‌ఎక్రికెట్‌లో వ్యక్తిగతంగా అత్యధిక స్కోరునమోదుచేసాడు. ఇక ఇంగ్లండ్‌క్రికెటర్ హ్యారీ బ్రూక్ పాకిస్థాన్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో మూడు సెంచరీలు, ఓ అర్ధశతకం సాధించాడు. అంతకుముందు పాక్‌తోజరిగిన టి20 సిరీస్‌లో 163.01 స్ట్రైక్‌రేట్‌తో 238 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ మిడిలార్డర్‌లో ఆతడు కీలక బ్యాటర్‌గా మారాడు. నిలకడగా ఆడుతున్న హ్యారీబ్రూక్స్‌కోసం ఐపిఎల్‌ఫ్రాంచైజీలు పోటీపడనున్నాయి. బ్యాటింగ్‌ఋ బలోపేతంచేసుకోడానికి హ్యారీని చెన్నై టార్గెట్‌చేయవచ్చు. వీరితోపాటే శామ్‌కర్రన్,దక్షిణాఫ్రికా క్రికెటర్ గెరాల్డ్ కోయెట్జి, జేసన్ హోల్డర్ వంటి వారిపైనా సిఎస్కే ఫోకస్ పెట్టింది.

# 91 వేలకోట్లకు పెరిగిన ఐపిఎల్ బ్రాండ్‌వాల్యూ!

## 23 నుంచి కొచ్చిలో ఐపిఎల్ వేలం




**ముంబై:** ఐపిఎల్‌ప్రపంచంలోనే అత్యం త గొప్ప టి20 లీగ్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఒక్కసారి ఐనా ఐపిఎల్ ఆడాలని కలలు కంటుంటారు. 2008లో ప్రారంభం అయిన ఈ ధనాధన్ లీగ్‌ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్‌ను సంపాదించుకుంది. ఈ లీగ్ వాల్యూకూడా పెరుగుతూనే ఉంది. ఓవైపు ఐపిఎల్ 2023 మెగా వేలానికి ఏర్పాట్లుజరుగుతున్నాయి. ఈనెల 23న కోచ్చి వేదికగా మినీవేలం సిద్ధం అయింది. మొత్తం 991 మంది ఆటగాళ్ల రిజిష్టరుచేసుకోగా ఫ్రాంచైజీలు 405 మంది ఆటగాళ్లపేర్లను జాబితాచేసాయి.వీటిలో 87 మంది ఆటగాళ్లకే ఛాన్స్‌వస్తుంది. వీరిలో 30 స్లాట్స్ ఓవర్సీస్ అంటే విదేశీ ఆటగాళ్లకు ఉంది. మరో 57 మందిని భారతీయ ఆటగాళ్లకు చాన్స్ ఉంటుంది. మొత్తం 405 మంది ఆటగాళ్లను ఐదు సెట్లుగా విభజించారు. వచ్చేసీజన్‌ప్రారంభానికి ముందే ఐపిఎల్ విలువ 91 వేల కోట్లకు పెరిగింది. అంటే 11 బిలియన్ అమెరికా డాలర్లని లెక్క. రెండేళ్లవరకూ ఐపిఎల్ విలువ 6.2 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం రెట్టింపు అయింది. కరోనాతోలీగ్‌కు మూడేళ్లపాటు ఆటంకం కలిగినా బ్రాండ్ వాల్యూ మాత్రం తగ్గలేదు. కొత్తగా రెండు జట్లను జతచేయడంతో పాటుఐపిఎల్‌మీడియా రైట్స్ భారీ ధరకు అమ్ముడు పోయాయి. 2023నుంచి 2027 వరకూ ఐపిఎల్ మీడియారైట్స్‌ను భారీ ధరకు అమ్మఇంది. తొలిసారి టివి, ఒటిటి రైట్స్‌ను వేరుచేసింది. టివిరైట్స్‌ను స్టార్‌స్పోర్ట్స్ 23,575 కోట్లకు కొనుగోలుచేయగా వయాకామ్ 18డిజిటల్‌రైట్స్‌ను 23578 కోట్లకు తీసుకుంది. కొత్తగా వచ్చిన ఫ్రాంచైజీలు గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌ద్వారా 1.6 బిలియన్‌డాలర్ల ఆదాయం బిసిసిఐకి వచ్చింది. మ్యాచ్‌ల సంఖ్యను రెట్టింపుచేయడానికి బ్రాండ్‌వాల్యూను పెంచింది. పాతపద్దతిలో సొంతమైదానాల్లోఫ్రాంచైజీలు ఆడనుండటం టికెట్ రెవన్యూకూడా ఎక్కువ వచ్చే అవకాశంతో ఐపిఎల్ విలువలు అమాంతం పెరిగిపోయాయి.

# అభిమానుల రద్దీతో హెలికాప్టర్‌లో అర్జెంటీనా ఆటగాళ్ల తరలింపు



**బ్యూనస్‌ఏరీస్:** మూడున్నరదశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఫిఫా ప్రపంచకప్ గెలిచి సొంతగడ్డపై అడుగుపెట్టిన అర్జెంటీనా జట్టుకు అభిమానులు ఘనస్వాగతం సలికారు. ఎజీజా ఎయిర్‌పోర్టులో దిగిన ఆటగాళ్లకు రెడ్‌కార్పెట్‌మీద ముందుకు తీసుకువెళ్లారు. రోడ్లమీదకు భారీగా తరలివచ్చిన ఫ్యాన్స్ వారి రాకకోసం గంటలతరబడి నిరీక్షించారు. ఒక్కసారైనా తమ హీరోలను చూడాలని తపించారు. బ్యూనస్ ఏరీస్‌కు సమీపంలో ఉన్న ఇజీజా విమానాశ్రయంలో కెప్టెన్‌మెస్సీ ఆతడి సహచరులు విమానం దిగగానే ఎర్రతివాచితో స్వాగతం చెప్పారు. మొదట మెస్సి తర్వాత కోచ్ స్కాలోని ఆటగాళ్లు బయటకు వచ్చారు. అభిమానుల నినాదాలతో ఆప్రాంతం హోరెత్తింది. రాక్‌బాండ్‌పాటలు, థాంక్యూచాంపియన్స్ అనే ప్లకార్డులతో విమానాశ్రయంలో ఎటుచూసినా అర్జంటీనా జపమే. పరిస్థితి ఆదుపుతప్పడంతో ఆటగాళ్లందరినీ హెలికాప్టర్‌లో తరలించారు. అర్జంటీనా అధ్యక్షుడు అల్బెర్టో ఫెర్నాండెజ్ మంగళ వారం జాతీయ సెలవు ప్రకటించడంతో అభిమానుల తాకిడిమరింతపెరిగింది.

# పాక్‌బోర్డు చీఫ్‌కు ఉద్వాసన

## రమీజ్ స్థానంలో నజమ్‌సేథీ నియామకం



**కరాచి:** స్వదేశంలో ఇంగ్లండ్‌చేతిలో క్లీన్‌స్వీప్ అయిన పాకిస్థాన్ జట్టు ఎఫెక్ట్ పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌పై పడింది. ఛైర్మన్ రమీజ్‌రజాకు ఉద్వాసన పలికినట్లు బోర్డు బుధవారం ప్రకటించింది. ఇంగ్లండ్‌చేతిలోమూడు టెస్టుల్లోను పాకిస్థాన్ ఘోర పరాభవం ఎదుర్కొంది. రమీజ్‌పై వేటును పాకిస్థాన్‌ప్రధాన మంత్రి షెహబాజ్‌షరీఫ్‌కూడా సమర్ధించారని, ఇందుకు ఆయన కూడా ఆమోదం తెలిపినట్లు పిసిబి వెల్లడించింది. రమీజ్‌స్థానంలో పిసిబి నూతన ఛైర్మన్‌గా నజమ్‌సేథీ(78) బాద్యతలుచేపడతారని, సేథీని స్వయంగా పాక్‌ప్రధానమంత్రే నామినేట్‌చేసినట్లు పిసిబి వెల్లడించింది. ఇమ్రాన్‌పాకిస్థాన్‌ప్రధానిగా ఉన్న కాలంలో 2021 సెప్టెంబరులో రమీజ్‌రజా పిసిబి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు. రమీజ్ హయాంలో పాక్ రెండు టి20 ప్రపంచకప్‌లు, 50 ఓవర్ల మహిళా వన్డే కప్‌లో పాల్గొంది. రమీజ్ తన హయాంలో వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నా ప్రధాని ఇమ్రాన్ అండదండలుండటంతో హవా కొనసాగించాడు. ప్రస్తుతం ఇమ్రాన్ మాజీ కావడంతో రమీజ్‌పైనా వేటు తప్పలేదు. పిసిబి నిబంధనలప్రకారం బోర్డు అద్యక్షుడిని ప్రధాని నామినేట్‌చేస్తే బోర్డు ఆఫ్ గవర్నర్లు ఆతడిని అధికారికంగా ఎన్నుకుంటారు. కాగా కొత్తఛైర్మన్ నజమ్‌సేథీ పదవికి కొత్తకాదు. 2018లో ఇమ్రాన్‌ఖాన్ పాక్‌ప్రధాని బాద్యతలుచేపట్టేవరకూ సేథీ పిసిబి అత్యున్నత పదవిలోకొనసాగారు. ఇమ్రాన్‌తో విభేదాల కారణంగా నజమ్‌బోర్డు ఛైర్మన్‌గిరీనుంచి వైదొలిగారు.

# డైరీ బిజినెస్‌లోకి సారా టెండూల్కర్ ఎంట్రీ



**ముంబయి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ ప్రస్తుతం కాలిఫోర్నియాలో మాస్టర్స్‌చేస్తోంది. హీరోయిన్లకు మించిన ఫిజిక్‌తో వరుస ఫోటోలతో ఇంటర్నెట్‌ను కూడా షేక్‌చేస్తోంది. లండన్ కాలేజ్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ చదివిన సారా సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా ఉంటుంది. ఇటీవలే ఒక పాపులర్ క్లాత్‌బ్రాండ్‌కోసం మోడలింగ్‌లోకి ఎంట్రీకూడా ఇచ్చింది. తాజాగా కొత్త బిజినెస్‌లోకి ఎంటర్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా ఒక కొత్త ఐడియాతో ముందుకువచ్చింది. కస్టమైజ్డ్ డైరీ ప్లానర్ పేరిట కొత్త ఏడాది అంటే 2023కోసం ఒక ప్రత్యేకమౌఐన డైరీని రూపొందించింది. ఈడైరీలో తాము రోజూ చేయాలనుకునే పనులను ఎంటర్‌చేయడంతోపాటు వాటిని సమర్థవంతంగాపూర్తిచేసేవిధంగాను ప్రోత్సహిస్తోంది. డైరీలో ఫీచర్లు చాలానే ఉన్నా ధర ఎక్కువేనని అంటున్నారు. సారా టెండూల్కర్ కస్టమైజ్డ్ డైరీ రూ.2500గా ఉంది. సోషల్‌మీడియాలో సారాని సుమారు 25 లక్షలమంది ఫాలో అవుతున్నారు. సారా బిజినెస్‌పోస్టుచూసాకా అందరూ ఆమెను అభినందిస్తు శుభాకాంక్షలు చెపుతున్నారు.


# 16 ఫార్మా కంపెనీలపై నేపాల్ బ్యాన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** భారత్ ఫార్మా కంపెనీలకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో పొరుగు దేశం నేపాల్ దేశీయ ఫార్మా కంపెనీలపై నిషేధం విధించడం పెద్ద చర్చకు దారితీసింది. ఈ నిషేధం వల్ల సదరు కంపెనీల పేరు ప్రతిష్టలు కూడా మసకబారే అవకాశం ఉంది. దేశంలో ఎంతగానో ప్రజలకు చేరువైన యోగా గురు బాబా రామ్‌దేవ్ కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్యఫార్మసీ కూడా నిషేధిత జాబితాలో ఉంది. ఈ మేరకు నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ నిషేధించింది. భారతదేశ ప్రసిద్ధ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి ఫార్మాస్యూటికల్స్‌ను తయారు చేసి విక్రయిస్తున్న దివ్య ఫార్మసీతో పాటు 16 భారతీయ ఫార్మా స్యూటి కల్ కంపెనీలను నేపాల్ డ్రగ్ రెగ్యులేటరీ అథా రిటీ నిషేధించింది. నేపాల్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, నిషేధిత జాబితా లో చేరిన 16భారతీయ కంపెనీ లు తయారుచేసిన మందు లను నేపాల్‌లో దిగు మతి చేసుకోవ డం లేదా పంపిణీ చేయడం కుదరదు. ఇండియాస్ రేడియంట్ పేరెంట రల్స్ లిమిటెడ్, మెర్క్యురీ లాబొరేటరీస్ లిమిటెడ్, అలయన్స్ బయోటెక్, క్యాప్‌టాప్ బయోటెక్, అగ్లోమెడ్ లిమిటెడ్, జీ లేబొరేటరీస్, డాఫోడిల్స్ ఫార్మాస్యూటికల్స్, జిఎల్ఎస్ ఫార్మా, యూనిజుల్స్ లైఫ్ సైన్సెస్, కాన్సెప్టువల్ లేబర్ సైన్సెస్, కాల్కేర్ ఫార్మా స్యూటికల్స్ మకూర్ లాబొరేటరీస్ కంపెనీలు నిషేధిత జాబితాలో నిలిచాయి. డబ్ల్యూహెచ్ఒ ప్రమాణాలను పాటించడంలో విఫలమై నందున ఈ చర్యలు తీసు కున్నట్లు నోటిఫి కేషన్‌లో పేర్కొంది. తయారీ కంపెనీల సౌకర్యాలను పరిశీలించేం దుకు నేపాల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను భారత్‌కు పంపడం విశేషం.

# ఆఫీస్ స్పేస్‌లో బెంగళూరు టాప్

**బెంగళూరు, డిసెంబరు 21:** ప్రీమియం ఫ్లెక్సిబుల్ స్పేస్ విభాగంలో బెంగళూరు కొత్త రికార్డు నమోదు చేసింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో 2022 సెప్టెంబర్ నాటికి 1.06 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంతో తొలి స్థానాన్ని సొంతం చేసుకుంది. కమర్షియల్ రియల్ ఎస్టేట్ సర్వీసుల్లో ఉన్న సిబిఆర్ఇ ఇండియా ప్రకారం, షాంఘై, బీజింగ్, సియోల్, టోక్యో, సింగపూర్ వంటి 11 ప్రధాన నగరాలను తలదన్ని బెంగళూరు ముందు వరుసలో నిలిచింది. షాంఘై ఒక కోటి, బీజింగ్ 76 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆ తర్వాతి స్థానాలను అందుకున్నాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఫ్లెక్సిబుల్ ఏ-గ్రేడ్ ఆఫీస్ స్థలంలో భారతదేశం ముందుంది. 12 నగరాలతో కూడిన జాబితాలో



66 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఢిల్లీ-ఎన్‌సిఆర్ అయిదవ స్థానంలోఉంది. 57 లక్షల చ.అడుగులతో హైదరాబాద్ ఏడవ స్థానం ఆక్రమించింది. ఆసియా పసిఫిక్ ప్రీమియం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ రంగంలో ఈ మూడు నగరాల వాటా ఏకంగా 35 శాతానికి చేరింది. ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే గ్రేడ్-ఎ కార్యాలయ భవనాలతో భారత్, సింగపూర్ అత్యధిక ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్థలం కలిగి ఉన్నాయి. మొత్తం ప్రీమియం ఆఫీస్ స్పేస్‌లో 5.5శాతం ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్ వాటాతో హైదరాబాద్ తొలి స్థానంలో ఉంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మహమ్మారి తర్వాత ఫ్లెక్సీ -ఆఫీస్ మార్కెట్‌లో భారత్ అత్యధిక వృద్ధిని సాధిస్తోంది. ఆసియా పసిఫిక్ ఫ్లెక్సిబుల్ స్థలం 6శాతం వార్షిక వృద్ధితో 7.6కోట్ల చ.అడుగులు ఉంది. మహమ్మారి ముందు కాలంతో పోలిస్తే 2022 జనవరి-సెప్టెంబర్‌లో 15శాతం వృద్ధి చెందింది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మొత్తం ఫ్లెక్సిబుల్ కేంద్రాల సంఖ్య సుమారు 3వేలు ఉంది. ఫ్లెక్సిబుల్ స్థల వినియోగంలో సాంకేతిక కంపెనీలు 36 శాతం, బిజినెస్ సర్వీసులు 28శాతం కైవసం చేసుకున్నాయి.

# ఈక్విటీ సూచీలపై కరోనా పంజా

**ముంబై, డిసెంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీనష్టాలను చవిచూశాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. అక్కడి నుంచి సూచీలు అంతకంతకూ దిగజారుతూ ఇంట్రా డే కనిష్టాలను నమోదు చేశాయి. చైనా, జపాన్, అమెరికాలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యం లో మన కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఈ పరిణామాల నేపథ్యంలోనే సూచీల్లో కలవరం మొద లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలూ సూచీల సెంటిమెంటును దెబ్బతీశాయి. చివ రికి సెన్సెక్స్ 635.50పాయింట్లు క్షీణించి 61,067.24 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 186.20 పాయింట్లు నష్టపోయి 18,199.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా మోటా ర్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, కోటక్ మహీం ద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టపోయాయి.



# ఆర్థిక సంక్షోభం క్రిప్టో వల్లే: ఆర్‌బిఐ గవర్నర్



**ముంబై, డిసెంబరు 21:** తదుపరి ఆర్థిక సంక్షోభం ప్రైవేట్ క్రిప్టోకరెన్సీల వల్ల ఏర్పడే అవకాశాలు ఉన్నాయని భార తీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. తాను ఇప్పటికీ క్రిప్టోకరెన్సీలను నిషేధించాలనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నట్లు బుధ వారం ఓ కార్యక్రమంలో తెలిపారు. క్రిప్టోకరెన్సీలకు అంతర్లీనంగా విలువ లేదని, ఇవి స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలు స్థిరత్వానికి ముప్పు అని ఆర్‌బిఐ చాలాకాలంగా అభిప్రాయపడుతోంది. వాటి వినియోగాన్ని చట్టబద్ధం చేయడాన్ని వ్యతిరేకిస్తుంది. దీన్ని అధిగమించేందుకు ఆర్‌బిఐ ఇటీవల స్వంత క్రిప్టో కరెన్సీని ప్రారంభించిందన్నారు. ఆర్‌బిఐ తన సొంత డిజిటల్ కరెన్సీ (సిబిడిసి), ఇ-రూపీని గత నెల పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన విష యంవిదితమే. ఇటీవల ఆర్‌బిఐ డిప్యూటీ గవర్నర్ టి.రవిశంకర్ కూడా ఐఎంఎఫ్ నిర్వహించిన సదస్సులోమాట్లాడుతూ, ప్రస్తు తం క్రిప్టో కరెన్సీల గురించి అందుబాటులో ఉన్న డేటా తప్పుదారి పట్టించేదిగా ఉంద న్నారు. డిజిటల్ కరెన్సీలు ఏంటి, అవేం చేయాలో స్పష్టత అవసరమని, వాటికి సంబంధిత నిబంధనలు రూపొందించాలన్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14